

# త్రైత సిద్ధాంతం

# సూపర్ సైన్స్


<u>రచయిత</u>

**దన్వంతరి** (M.Sc)

రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం సభ్యుడు

శ్రీకాకుళం జిల్లా






<u>ప్రచురించిన వారు</u>

**రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం**

(Regd.No.: 309/2015)

త్రైత శకము–37 ప్రథమ ముద్రణ : ఫిబ్రవరి–2016

ప్రతులు : 1000 **వెల : 75/-**

## ఇందూ జ్ఞానవేదిక ప్రచురణలు

01) త్రైత సిద్ధాంత భగవద్గీత.
02) ఆధ్యాత్మిక ప్రశ్నలు-జవాబులు.
03) ధర్మము-అధర్మము.
04) ఇందుత్వమును కాపాడుదాం.
05) యజ్ఞములు (నిజమా-అబద్ధమా?).
06) దయ్యాల-భూతాల యదార్థసంఘటనలు.
07) సత్యాన్వేషి కథ.
08) మంత్రము-మహిమ (నిజమా-అబద్ధమా?).
09) శ్రీకృష్ణుడు దేవుడా, భగవంతుడా.
10) గీతా పరిచయము (తె/ఇ).
11) కలియుగము (ఎప్పటికీ యుగాంతము కాదు).
12) జనన మరణ సిద్ధాంతము.
13) మరణ రహస్యము.
14) పునర్జన్మ రహస్యము.
15) త్రైతాకార రహస్యము (త్రైతాకార బెర్ముడా).
16) కథల జ్ఞానము.
17) సామెతల జ్ఞానము.
18) పొడుపు కథల జ్ఞానము.
19) తత్త్వముల జ్ఞానము.
20) తిట్ల జ్ఞానము-దీవెనల అజ్ఞానము.
21) గీతం-గీత (పాటల జ్ఞానము).
22) తత్త్వార్థ బొమ్మల జ్ఞానము.
23) దేవాలయ రహస్యములు (తె/ఇ/క).
24) ఇందూ సాంప్రదాయములు.
25) మన పండుగలు (ఎలా చేయాలో తెలుసా?).
26) జ్యోతిష్యశాస్త్రము (శాస్త్రమా-అశాస్త్రమా?).
27) తల్లి తండ్రి.
28) గురు ప్రార్థనామంజరి.
29) త్రైతారాధన.
30) సమాధి.
31) ప్రబోధ.
32) సుబోధ.
33) ప్రసిద్ధి బోధ.
34) సుప్రసిద్ధి బోధ.
35) సిలువ దేవుడా?
36) దేవుని గుర్తు-963.
37) మతము-పథము.
38) ఇందువు క్రైస్తవుడా?
39) ఆత్మలింగార్థము.
40) నాస్తికులు-ఆస్తికులు.
41) గుత్తా.
42) ప్రబోధ తరంగాలు.
43) త్రైత సిద్ధాంతము.
44) రూపము మారిన గీత.
45) ద్రావిడ బ్రాహ్మణ.
46) తీర్పు.
47) కర్మ పత్రము.
48) ప్రవక్తలు ఎవరు?
49) ధర్మశాస్త్రము ఏది?
50) వార్తకుడు-వర్తకుడు.
51) దేవుని చిహ్నము.
52) ఏది నిజమైన జ్ఞానము?
53) నిగూఢ తత్త్వార్థ బోధిని.
54) ప్రబోధానందం నాటికలు.
55) మత మార్పిడి దైవద్రోహము.
56) మతాతీత దేవుని మార్గము.
57) హేతువాదము-ప్రతివాదము.
58) నీకు నా లేఖ.
59) జీహాద్ అంటే యుద్ధమా?
60) త్రైతశక పంచాంగము.

## ఇందూ జ్ఞానవేదిక మరియు ఇతర సంఘముల ప్రచురణలు

61) త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక ఘంటు.
62) దేవుని జ్ఞానము కబ్జా అయ్యింది.
63) అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు.
64) మరణము తర్వాత జీవితము.
65) ఏ మతములో ఎంత మతద్వేషము?
66) హిందూ మతములో సిద్ధాంతకర్తలు.
67) మూడు గ్రంథములు, ఇద్దరు గురువులు.
68) ప్రతిమ × విగ్రహ-దైవము × దైయ్యము.
69) స్వర్గము ఇంద్రలోకమా!-నరకము యమరాజ్యమా!!
70) ఒక నాడీ మూడు గ్రంథులు-ఒక మాట మూడు గ్రంథములు
**71) ప్రథమ దైవగ్రంథము భగవద్గీత.**
**72) మధ్యమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**73) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**74) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు (రెండవ భాగము)**

### ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్చువల్ సొసైటీ

1. అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు. 2. ఖుర్ఆన్‌లో ఆణిముత్యాలు.
3. అంతిమ దైవగ్రంథములో అర్థాలు-అపార్థాలు. 4. జకాత్ (ఆర్థిక సేవ).
5. అంతిమ దైవగ్రంథములో జ్ఞాన రత్నాలు. 6. షరియతా-జ్ఞానమా.
7. అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు. 8. ఖుదా-అల్లాహ్. 9. రెక్కల గుఱ్ఱము.
10. చంద్రుడు-నక్షత్రము.

### సువార్త క్రైస్తవ సంఘం

1. సువార్త బైబిలు. 2. దేవుని మార్గము-మన ప్రయాణము.
3. మత్తయి సువార్త మర్మాలు. 4. మతాలన్నిటికి ప్రాథమిక జ్ఞానము.
5. మత ధిక్కారము కాదు-సత్యగ్రాహితము. 6. పాప క్షమాపణ ఎలా కలదు?

### ద్రావిడ శ్రేష్ఠి సంఘం

1. సంఖ్య లో అంఖ్య

### రావణ బ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం

1. త్రైత సిద్ధాంత పరిశీలన
2. త్రైత సిద్ధాంత సూపర్ సైన్స్

*DVD'S*

01. సంతకము.
02. సాంప్రదాయము.
03. త్రైతశకము.
04. కోడిపుంజు-పాదరసము.
05. యుగము-యోగము.
06. నైజం-సహజం.
07. ఆత్మకు వెంట్రుక గుర్తు.
08. పైత్యం-సైత్యం.
09. శైవము-వైష్ణవము.
10. ఇందూమహాసముద్రము.
11. సృష్టి-సృష్టికర్త.
12. కాయ-పండు-కాయ.
13. జ్ఞానము-విజ్ఞానము.
14. వార-మాస-వత్సర.
15. సేకూవలి-కూలిసేవా.
16. ధర్మము-అధర్మము.
17. ఏక్‌నిరంజన్-అలక్‌నిరంజన్.
18. గురువులేని విద్య గ్రుడ్డివిద్య.
19. బట్టతల.
20. భగవంతుడు.
21. ద్రావిడులు-ఆర్యులు.
22. ప్రభువు-ప్రభుత్వం.
23. భూతం-మహాభూతం.
24. ప్రభు-ప్రజ.
25. యాదవ్.
26. పుస్తకము-గ్రంథము.
27. వెలుగుబంటు.
28. ప్రకృతి-వికృతి.
29. మాట-మందు.
30. ఏకత-ఏకాగ్రత.
31. హరికాలు-హరచేయి.
32. పుట్టగోసి-మొలత్రాడు.
33. 1 2 3 గురుపౌర్ణమి.
34. చమత్కార ఆత్మ.
35. క్షమించరాని పాపము.
36. మాయకుడు-అమాయకుడు.
37. మరణము-శరీరము.
38. ఎదమీదముద్ర-తల్లి తండ్రి గుర్తు.
39. ద్వితీయుడు-అద్వితీయుడు.
40. బయటి సమాజం-
లోపలి సమాజం.
41. సేవా శాతము.
42. ప్రపంచ శ్రద్ధ-పరమాత్మ శ్రద్ధ.
43. శ్రీకృష్ణాష్టమి.
44. దేవునిజ్ఞానము-
మాయమహత్యము
45. తల్లి తండ్రి.
46. తల్లి తండ్రి-గురువు దైవము.
47. సమాధి.
48. మతము-పథము.
49. కలియుగము.
50. దివ్యఖురాన్-హదీసు.
51. పుట్టుట-గిట్టుట.
52. తల్లి.
53. గోరు-గురు.
54. కర్మ మర్మము.
55. ఆత్మ.

# యోగీశ్వరుల వారి సంచలనాత్మక, ఆధ్యాత్మిక ప్రసంగములు

*DVD'S*

56. తాత.
57. గురుపౌర్ణమి.
58. ఇందువు-హిందువు.
59. శ్రీకృష్ణజన్మ మధుర.
60. ఆత్మపని.
61. కర్మ లేని కృష్ణుడు-
    కర్మ ఉన్న కృష్ణుడు.
62. త్రైత సిద్ధాంతము.
63. సహజ మరణం-
    తాత్కాలిక మరణం.
64. స్త్రీ-పు / లింగము.
65. దేశం మోసం-దేహం మోహం.
66. యోగీశ్వరుల జన్మదిన సందేశము.
67. జీర్ణ+ఆశయము.
68. మేఘం ఒకభూతం-
    రోగం ఒకభూతం.
69. దేవునికి మతమున్నదా?
70. ఇచ్ఛాధీన కార్యములు-
    అనిచ్ఛాధీన కార్యములు.
71. ఏది ధర్మము.
72. అధర్మ ఆరాధనలు.
73. మూడు పుట్టుకలు-రెండు జాగాలు.
74. పుట్టినరోజు ఎవ్వరికీ రాదు.
75. నిదర్శ - నిరూప.
76. నటించే ఆత్మ.
77. సంచిత కర్మ.
78. గురువు ఎవరు?
79. శ్రీకృష్ణుడు ఎవరు?
80. సుఖము-ఆనందము.
81. టక్కుటమారా, ఇంద్రజాల
    మహేంద్రజాల, గజకర్ణ, గోకర్ణ.
82. భయం.
83. దశ-దిశలు.
84. ఆడించే ఆత్మ.
85. స్వార్థ రాజకీయం (స్వ+అర్థ రాజకీయం)
86. మూడు నిర్మాణాలు-ఒక పరిశుభ్రత.
87. ఏది శాస్త్రము?
88. తెలుగులో మూడు-ఆరు-తొమ్మిది.
89. 6-3=6.
90. గుర్తింపబడనివాడు గురువు.
91. జ్ఞానము దగ్గర జాగ్రత్త!
92. చంద్రాకారము (బట్టతల).
93. మతములలో పవిత్రయుద్ధము.
94. మూడు గ్రంథములు.
95. ఏడు ఆకాశములు.
96. దైవగ్రంథము
97. జ్ఞానము కబ్జా అయ్యింది.
98. భక్తి-భయము.
99. జ్ఞానశక్తి.
100. కాలజ్ఞాన వాక్యములు.
101. అర్థము-అపార్థము.
102. తోలేవాడు.
103. గురు చిహ్నం.
104. భక్తి-శ్రద్ధలు.
105. దేవుడు ఇద్దరా! ఒక్కరా!!
106. పురుషోత్తమ.
107. మతద్వేషము.
108. నీ వెనుక వాడు.
109. గ్రంథము - బోధ.
110. ఆట - దోబూచులాట.
111. ఆధ్యాత్మిక ప్రశ్నలు-జవాబులు.

# ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

## ప్రబోధాశ్రమము (శ్రీకృష్ణమందిరము)

చిన్నపొడమల (గ్రా), తాడిపత్రి (మం), అనంతపురం (జిల్లా) A.P.
Cell : 98665 12667, 99516 75081, 94903 63038.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
అనంతపురము టౌన్, A.P.
Cell : 97059 59390, 99855 80099

**కె.లక్ష్మీనారాయణాచారి** (ప్రెసిడెంట్)
మార్కెట్‌స్ట్రీట్, ధర్మవరం,
అనంతపురం (జిల్లా),
Cell : 94405 56968,
92900 12413, 94406 01136.

**బి. ఆదిశేషయ్య** (టీచర్) (ప్రెసిడెంట్)
గుత్తి, అనంతపురం జిల్లా
Cell : 9491362448, 7382986963.

**పి. ఆదినారాయణ** (ప్ర.సభ్యుడు)
ముద్దిరెడ్డి పల్లి (గ్రా॥), అనంతపురం (జిల్లా).
Cell : 9440745800, 7259851861.

**ఎ. నాగేంద్ర** (ప్రెసిడెంట్)
క్రొత్త చెరువు (గ్రా,మం)
అనంతపురం జిల్లా. Cell:9493622669
9959316410, 9949995090.

**టి.వి. రమణ** (ప్రెసిడెంట్)
ముదిగుబ్బ (గ్రా) అనంతపురం జిల్లా
Cell : 9440980036, 8185020272.

**పి. నాగయ్య** (ప్ర.సభ్యుడు)
వీకర్ సెక్షన్ కాలనీ, కర్నూలు టౌన్
Cell : 9440244598, 9849303902

**ఇందూ జ్ఞానవేదిక** (Head Office)
చైతన్యపురి,దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రం, Cell:94910 40963,
90329 63963, 98485 90172.

**కె.వెంకటేశ్వర్లు** (ప్ర.సభ్యుడు)
నందికొట్కూరు, కర్నూలు జిల్లా
Cell : 9440047256, 9701956599

**కె.అశోక్‌బాబు** (టీచర్) (ప్రెసిడెంట్)
రామాపురం (గ్రా), వి.కోట (మం).
చిత్తూరు జిల్లా. Cell : 9440305700

**వి. రామక్రిష్ణన్** (వైస్ ప్రెసిడెంట్)
కుప్పం, చిత్తూరు జిల్లా.
Cell : 96527 55110

**డి. బాలాజీ** (వైస్ ప్రెసిడెంట్)
బంగారు పాళ్యం (గ్రా), చిత్తూరు జిల్లా.
Cell : 9985483241, 7396077408.

**బాలం లక్ష్మీనరసింహులు** (ప్రెసిడెంట్)
మదనపల్లి, చిత్తూరు జిల్లా.
Cell : 9440825533, 8519938999.

**వై. రేణుక దేవి** (ఇ.సభ్యులు)
పద్మావతినగర్, తిరుపతి టౌన్,
చిత్తూరు జిల్లా.
Cell : 9491773455, 9032903955.

# ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

**డా॥యం. వెంకటేశ్వర రావు** (ప్రెసిడెంట్) MD (acu)
శాంతినగర్, నెల్లూరు జిల్లా.
Cell : 9440615064, 9246770277.

**టి. వీరనారాయణ రెడ్డి** (ప్ర.సభ్యుడు)
బట్టేపాడు గ్రా॥ ఆత్మకూరు మం॥,
నెల్లూరు జిల్లా.
Cell : 9494618322, 8374923363

**అనమల మహేశ్వర్** (ప్రెసిడెంట్)
చవటపాల్యం (గ్రా), నెల్లూరు జిల్లా.
Cell : 9494631664, 9490809181, 8106065300.

**రౌతు శ్రీనివాసరావు** (ప్రెసిడెంట్)
ఏటుకూరు రోడ్, దర్గామాన్యం,
గుంటూరు జిల్లా.
Cell : 9948014366, 9052870853

**ఘడియం. పెద్దరెడ్డి** (ప్ర.సభ్యుడు)
నరసరావుపేట, గుంటూరు జిల్లా
Cell : 9989204097, 9849555738

**నర్రా శ్రీనివాస్ రెడ్డి**
కంభం (మం), ప్రకాశం జిల్లా.
Cell : 9849883261, 8142853311,
8187084516.

**చెన్న ఆంజనేయులు** (కరెస్పాండెంట్)
జ్ఞానోదయ హైస్కూల్, ఇటిక్యాల,
రాయికల్ మం॥, కరీంనగర్ (జిల్లా)
Cell : 95507 97782, 95538 30871

**టి. ఉదయకుమార్** (ప్రెసిడెంట్)
భీమవరం వన్‌టౌన్, పశ్చిమ.గో.జిల్లా
Cell : 99482 75984, 73864 33834.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
విశాఖపట్టణము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
Cell : 76749 79663, 94400 42763,
89777 13666, 92478 26253.

**ఎన్.బి. నాయక్** (ప్ర.సభ్యుడు)
పెదమడక, అగనంపూడి,
విశాఖపట్నం (జిల్లా), Cell : 73964 92239,
92483 15309, 73862 12589.

**వి.సి.వర్మ (గురూజీ) ఆనందాశ్రమము**
మజ్జివలస (గ్రా, పోస్టు), భీమిలి
(మం), విశాఖపట్నం (జిల్లా).
Cell : 94415 67394, 9502 172711.

**వి. శంకర రావు** (టీచర్) (ప్రెసిడెంట్)
అశోక్‌నగర్, విజయనగరము (జిల్లా).
Cell : 9703534224, 9491785963.

**డా॥బి. ధర్మలింగాచారి** (ప్ర.సభ్యుడు)
శ్రీ కనక మహాలక్ష్మి క్లినిక్,
(S కోట), విజయనగరము (జిల్లా).
Cell: 08966-275208, 9704911737

**తులసీ రావు**
Opp. T.T.D కళ్యాణమండపం,
విజయనగరము (జిల్లా).
Cell : 9441878096, 9030089206.

## ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

**యస్. అనిల్‌కుమార్**
కాకినాడ టౌన్, తూర్పు గోదావరి జిల్లా
Cell:9866195252,
9640526520, 7396038888

**బండారు సత్యనారాయణ**
మామిడి కుదురు (మం),
తూ.గోదావరి జిల్లా, Cell:95535 07141,
84669 20419, 94902 95577

**ఎన్.వి. రామకృష్ణ** (ప్ర.సభ్యుడు)
బొద్దాం (గ్రా), రాజాం (మం),
శ్రీకాకుళం (జిల్లా).
Cell : 9494248963, 9959779187.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
మల్లిగాం (గ్రా), కొత్తపేట్ (పో),
రాయగడ (జి), ఒడిశా (రాష్ట్రం)
09437527499, 09437527470, 09437975781

**షఫీ షేక్** (Vice President, K.I.S.S)
చెన్నై, తమిళనాడు రాష్ట్రం.
Ph:09445554354.

**షేక్ ఇబ్రహీం** (K.I.S.S Member)
కర్నూల్ టౌన్, ఆం.ప్ర. Ph:70950 08369

**యం. అల్లీపీర్** (K.I.S.S Member)
మడకశిరా, అనంతపురం జిల్లా, ఆం.ప్ర.
Cell : 89780 58081

**షేక్ అమీర్ అలీ** (President, K.I.S.S)
నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
Cell : 9505768181

**యం. జైరాంనాయక్**
పద్మావతి కాలనీ,
మహబూబ్‌నగర్ టౌన్.
Cell :70321 74830, 90009 16419

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
కొత్తకోట (మం), మహబూబ్‌నగర్ (జిల్లా).
Cell : 87905 58815,
9440655409, 9701261165.

**యం. మురళి**
క్రొత్త బస్టాండు ప్రక్కన, జడ్చర్ల,
మహబూబ్‌నగర్ జిల్లా.
Cell : 97057 16459

**పోటు వెంకటేశ్వర్లు (గురూజీ)**
(ప్రెసిడెంట్)
హుజూర్‌నగర్, నల్గొండ జిల్లా.
Cell : 9848574803, 9866423853.

**బి. దేవేందర్**
సీతానగర్, భువనగిరి టౌన్,
నల్గొండ జిల్లా. Cell : 9948060838
9704885964, 9848141703.

**వి. దుర్గావరప్రసాద్**
భవానీ నగర్, కోదాడ టౌన్, నల్గొండ జిల్లా.
Cell:9963287001, 9866357001.

**ఇ. శ్రీనాథ్ శ్రేష్ఠి**
గణేష్ స్ట్రీట్, జనగాం, వరంగల్ జిల్లా.
Cell : 9573552963, 8096958359.

**ఎ. రాఘవేంద్ర శ్రేష్ఠి**
శ్రీకృష్ణా ఫార్మా, కాలేజీ రోడ్,
హొస్పేట, బళ్ళారి జిల్లా,
కర్ణాటక రాష్ట్రం.
Cell : 097318 16452, 096111 33635.

# ముందు మాట

**త్రిమత ఏకైక గురువు, త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ.శ్రీ.శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల** వారికి సాష్టాంగ ప్రణామములు చేస్తూ... నేను మీతో పంచుకో బోయే జ్ఞాన విషయములు ఏమనగా! జ్ఞాన అన్వేషకులారా! త్రైత సిద్ధాంత గ్రంథములు చదివిన తరువాత ఒక సైన్స్ లెక్చరర్‌గా, వాటిలో ఉన్న సైన్స్ కోణం సామాన్యమైనది కాదు అని అనిపించింది. నాకే కాదు యోగీశ్వరుల వారి సంచలనాత్మక రచనలతో ఎవ్వరికైనా అటువంటి స్పందనలే కలుగుతాయి అని అనటంలో అతిశయోక్తి లేదు. కానీ నాకు తెలిసిందే ఎక్కువ, అదే నా పరిధి అని అనుకుని మండూక సిద్ధాంతమును (కప్పకు నుయ్యే సముద్రం) పాటించేవారు ఆ కోణం నుండి బయటకు వచ్చి స్వామివారి గ్రంథములు చదవటం ఎవరు ప్రారంభించినా జ్ఞాన స్పందనలు మొదలవుతాయి.

నేను స్వామివారి గ్రంథములు చదివిన తరువాత ఆ విషయాలను చర్చారూపకములలో వ్రాయాలనుకున్నాను, వ్రాస్తున్నాను. కానీ వ్రాయుటకు నా చేతిలో సంచలనాన్ని కలిగించింది మాత్రము గురుదేవులే. మీరు చర్చా రూపకంలో చదువబోయే పాత్రలు అన్నీ కల్పితములు. ఎవరినీ కించపరచా లని మా ఉద్దేశ్యం కాదు. కానీ అందులో ఉండే జ్ఞానము మాత్రము (త్రైత సిద్ధాంత జ్ఞానము) వాస్తవము. ఆధ్యాత్మికతను సైన్స్ కోణంలో చూపే ప్రయత్నం జరిగింది. కనుక ఇదేదో క్లిష్టమైనది అనిగానీ, ఇందులో ఏముంటుందిలే దేవుడు అదీ, ఇదీ, అంతే కదా! ఉండేది అని అనుకోకుండా చదివే ప్రయత్నం చేయండి. దేవుడు అంతటా ఉన్నాడని తెలుసుకుంటారు.

**శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల** వారు తెలియజేసిన జ్ఞాన విషయాలకు వివరణ మాత్రమే ఈ చర్చారూపకములు. అంతేగానీ ప్రతిభ నాదికాదు, స్వామివారిది. విశ్లేషణ ఎవరైనా చేయగలరు. ఒక విధముగా విశ్లేషణ చేయించింది ఆయనే అనుకోండి. ఆ కోణంలో జీవుడిగా ధన్యత చెందేందుకు శ్రీ గురుదేవులు శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు మనందరికీ ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాను.

ఇక ఈ చర్చారూపకములను చదివి మనందరి బుద్ధికి పని కల్పిద్దాం రండి...

ఇట్లు

ఓ భక్త పరమాణువు

**ధన్వంతరి**

# త్రైత సిద్ధాంత పరిశీలన

రచయిత

**దన్వంతరి** (M.Sc)

# 1. సృష్టి రహస్యం

సృష్టిరహస్యం గురించి చాలామంది చాలా విధములుగా చెప్పటం అటు సైన్స్ విధానములోనూ, ఇటు ఆధ్యాత్మికముగానూ ఈ సృష్టి ఎట్లా జరిగింది అనే విషయములో ఎన్నో చర్చలు, వాదోపవాదాలు జరుగుచున్న నేపథ్యంలో **"త్రైత సిద్ధాంత జ్ఞానము"** బయట పడటం, సృష్టి విధానముకు ఒక సంపూర్ణమైన సమాధానం దొరికిందనే నేను భావిస్తున్నాను. దానికి క్రింద మీరు చదువబోయే చర్చారూపకంలో మనమంతా గ్రహించగలమని ఆశిస్తూ...

ముందుగా చర్చలో శాస్త్రజ్ఞులు, హేతువాది, నాస్తికవాది మరియు జ్ఞానాన్ని అర్థము చేసుకొన్న వ్యక్తి, ఈ సృష్టి రహస్యం గురించి చర్చించి నట్లు వ్రాశాను. ఈ చర్చకు వేదికగా ఒక టీవీ ఛానల్ స్టూడియోలో లైవ్ కార్యక్రమంగా మీ ముందుకు తెచ్చాను. ఇక చదవండి...

ముందుగా 'స్పెక్ట్రమ్' టీవీ ఛానల్ అధినేత చర్చా కార్యక్రమాన్ని స్టూడియోకి విచ్చేసిన ప్రముఖులను ఆహ్వానిస్తూ, చర్చను ప్రారంభిస్తారు.

**టీవీ ఛానల్ అధినేత :-** ప్రతీవారం ఒక అంశంపైన విశ్లేషిస్తూ జరిగే ఈ 'సత్యదర్శనం' కార్యక్రమములో, ఈ వారం 'సృష్టి రహస్యం' అనే అంశం పైన చర్చ కొనసాగుతుంది. ఈ కార్యక్రమములో పాల్గొనుటకు వచ్చిన ప్రముఖులు శ్రీ వెంగళంగారు, శ్రీ నరేంద్రదేవ్‌గారు, శ్రీ జి. మూర్తిగారు, శ్రీ త్రైత ప్రకాశ్‌గారు మరియు శ్రీ కిరణ్‌గారు. మీ అందరినీ మా స్టూడియోకు ఆహ్వానం పలుకుచున్నాను. ముందుగా శ్రీ వెంగళం గారితో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాము. నమస్కారం వెంగళంగారు! చెప్పండి, ఈ సృష్టిని అంతటినీ మనము చుట్టూ చూస్తున్నాము కదా! అంటే ఈ భూమి, అంతరిక్షం, నదులు, సముద్రాలు, పక్షులు, జంతువులు మనము, ఈ వైవిధ్యమంతా ఎలా జరిగి ఉంటుందని మీ అభిప్రాయం?

**శ్రీ వెంగళం గారు (నాస్తిక వాది) :-** "సృష్టి రహస్యం" అని మీ కార్యక్రమానికి పెట్టిన పేరులో చెప్పినట్లు ఏ రహస్యమూ లేదు. అంతా యాదృచ్ఛికంగా అంటే యాక్సిడెంటల్‌గా జరిగింది. అంతేగానీ దీనికో ప్రణాళికలు, పట్టికలు ఏమీ లేవు. కారణం అసలు లేదు.

**శ్రీ కిరణ్‌గారు (హేతువాది) :-** మీరు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తాను. కానీ ఇంత వైవిధ్యత ఏర్పడక ముందు ఏమి ఉండేది? ఏమీ లేదా? 'ఏమీ లేదు' అనేదానికి కూడా శాస్త్రబద్ధత అవసరమే కదా! సైంటిస్ట్‌లు 'బిగ్‌బ్యాంగ్ థియరీ' గురించి చెప్తూ 'సృష్టి ఈ విధంగా ఏర్పడింది అని వారి ప్రయోగంలో కొంత వివరం చెప్పారు. ఆ విషయం ఎంత వరకు నిజమో వారే చెప్పాలి.

**శ్రీ నరేంద్రదేవ్‌గారు (సైంటిస్ట్) :-** అదేదో బిగ్‌బ్యాంగ్ థియరీ అని తేలికగా తీసేస్తారు ఎందుకు? ఈ భూమి పుట్టుక 1300 కోట్ల సంవత్సరాలకు పూర్వం జరిగిందని ఋజువు చేసేందుకు, ఆ పూర్వ స్థితిని ఊహించి ఈ మధ్య (CERN) European Council for Nuclear Research వారు స్విట్జర్లాండ్‌లో ప్రయోగం చేశారు. అందులో మన భారతీయ శాస్త్రవేత్తలు కూడా పాల్గొన్నారు.

**టీవీ ఛానల్ అధినేత :-** మూర్తిగారూ మీరు చెప్పండి ఈ ప్రయోగం ద్వారా మనకు ఏమి తెలిసింది?

**శ్రీ మూర్తిగారు (మితవాది) :-** అవును చేశారు. ఆ ప్రయోగాన్ని 273 డిగ్రీల సెంటీగ్రేడ్‌ల అతిశీతల ఉష్ణోగ్రతలో 8000 టన్నుల ఆయస్కాంత క్షేత్రంలో 27 కిలో మీటర్ల సొరంగ మార్గంలో, 300 కోట్ల యూరోల ఖర్చుతో రెండు ప్రోటాన్లను ఢీకొట్టించారు. తద్వారా ఒక రేఖలాంటి కణం ఉత్పత్తి అయింది. ఆ కణమే ఈ సృష్టికి కారణం అనీ, దానికే ఆ కార్యక్రమ

ప్రయోగానికి మూలకారకులైన హిగ్స్‌బోసాన్ అనే శాస్త్రవేత్తల పేర్లనే చెప్తూ 'హిగ్స్ బోసాన్' కణము అనీ, దైవకణం అని కూడా అంటున్నారు.

**టీవీ అధినేత గారు :-** నరేంద్రగారూ... మూర్తిగారు చెప్పిన ఆ ప్రయోగ విధానంలో వెలువడిన ఆ మూలకణం ఏదైతే ఉందో 'హిగ్స్ బోసాన్' అని దానిని అన్నాము కదా! ఆ కణంతో సైంటిస్ట్‌లు ఏమి చేయదల్చుకున్నారు.

**శ్రీ నరేంద్రదేవ్ గారు (సైంటిస్ట్) :-** హిగ్స్‌బోసాన్ కణంతో ఏమీ చేయలేము ఎందుకంటే దానిని పట్టుకుని ప్రయోగం చేయటానికి అదేమైనా కూరలో కరివేపాకు అనుకున్నారా ఏంటి? బిగ్‌బ్యాంగ్ థియరీలో ఉండే విషయాన్ని ఛేదించడానికి ఇది మొదటి విజయం. దీనిని ప్రాతిపదికగా సృష్ఠి రహస్యాన్ని ఛేదిస్తాము.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** మీరు తప్పకుండా ఆ రహస్యాలను ఛేదించాలనే కోరుకుంటున్నాము గానీ, ఒకే ఉంటలాగా ఉన్నదేదో ఊరకే అలా ఉండకుండా ఎందుకు విస్ఫోటనం చెందింది? ఆ విధముగా విస్ఫోటనం చెందియుంటే ఆ విస్ఫోటనానికి గల శక్తి ఎట్లు వచ్చింది? బాణాసంచాలో ఉండే ప్రేలుడు వస్తువును పేల్చాలంటేనే అగ్ని అనే శక్తి, ఆ అగ్నిని దగ్గరకు పెట్టే వ్యక్తి, లేదా ఏదైనా సాధనం ఉండాలి కదా! అప్పుడే ఆ ప్రేలుడు వస్తువు ప్రేలిపోతుంది. మరి సృష్ఠి ఏదీ జరగని వాతావరణంలో అంత పెద్ద ప్రేలుడు జరిగిందంటే, దానికి కూడా శాస్త్రబద్ధత ఉండాలి కదా! ఎవరూ సాధకుడు, సాధన లేకుండానే ప్రేలింది అంటారా మీరు?

**శ్రీ వెంగళం గారు (నాస్తిక వాది) :-** అంటే మీరు అంటున్న సాధకుడు అనేవాడు దేవుడనీ, అతనే ఇదంతా చేశాడని చెప్పటానికి ప్రయత్నిస్తున్నారు మేము దానిని ఒప్పుకోము. జరిగిన సృష్ఠి అంతా రసాయన సమ్మేళనం వలననే జరిగింది. అంతేగానీ దీనికో 'కర్త' అనేవాడు లేడు.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** "దేవుడు అనేవాడు లేకపోతే అసలు దేవుడు అనే భావమే ఎవ్వరికీ వచ్చేది కాదు" అని నేనంటాను. అయినా దేవుడు ఉన్నాడు అని చెప్పేందుకు ఎన్నో సాక్ష్యాలున్నాయి. దేవుడు లేడు అనే మీరు శాస్త్రబద్ధముగా ఏమైనా నిరూపించగలరా? ఎందుకంటే లేదు అని చెప్పేందుకు కూడా శాస్త్రబద్ధత అవసరము.

**శ్రీ నరేంద్రదేవ్‌గారు (సైంటిస్ట్) :-** మీరిద్దరూ కలిసి కార్యక్రమాన్ని ప్రక్కదోవ పట్టిస్తున్నారు. త్రైత ప్రకాశ్‌గారు... దేవుడున్నాడు అని అనేందుకు ఏవో సాక్ష్యాలున్నాయి అంటున్నారు అవేవో వివరిస్తారా?

**శ్రీ మూర్తిగారు (మితవాది) :-** అవును. త్వరగా చెప్పండి వాటిని వినగోరుచున్నాము.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** "ఫాంక్‌జపా" అనే ప్రముఖుడు అన్నట్లు ఈ విశ్వంలో హైడ్రోజన్‌కంటే మూర్ఖత్వమే ఎక్కువ పాళ్ళలో ఉంది. పైగా దాని ఆయుష్షు కూడా ఎక్కువే.

**శ్రీ కిరణ్‌గారు (హేతువాది) :-** అంటే మూర్ఖులని మీరు ఎవరిని అంటున్నట్లు?

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** నేను ఇక్కడున్న ఎవరినీ ఈ మాట అనటం లేదు. ఈ ప్రపంచములో ఉన్న కొందరు మాత్రము ఆ పదానికి అర్హులే. ఒకప్పుడు నేను కూడా! సరే, అసలు విషయానికి వస్తే, బిగ్‌బ్యాంగ్ పరిశోధన జరగటం ఒక విధంగా మంచికే జరిగింది. ఎందుకంటే ఈ సృష్ఠి అంతా పరమాణువులు, అణువులతోనే తయారయ్యిందని గిరి గీసుకొని ఉన్న వారందరికీ, అణువులు పరమాణువులకు సైతం ఆధారం ఒకటి ఉందని, అదే అణువులకు ద్రవ్యరాశిని (మాస్) ఇస్తున్నదని, దానినే 'హిగ్స్‌బోసాన్'

అనీ, దైవకణం అనీ పేరు పెట్టారు. కానీ దానిని మీరు బంధించలేరు ఎందుకంటే బహుశా అది పరమాణు రహితమైనది. అదే శక్తి, అదే దేవునిశక్తి, 'డివైన్ ఫోర్స్' అనుకోవచ్చు అని నా భావన.

**టీవీ ఛానల్ అధినేత :-** మీ ఉద్దేశ్యములో దేవుడు అనే శక్తి లేకపోతే జఢమైన పరమాణువులు, అణువులతో తయారుకాబడినవి కనుక, స్పందనలు, భావవ్యక్తీకరణ మన జఢ శరీరాలు చేయలేవు. ఆ శక్తి ఉండబట్టే ప్రతీ పని, మన జఢ శరీరాలు చేయగలుగుచున్నాయి అని అంటారు మీరు, సరే... మీ పేరులో త్రైత ప్రకాశ్ అని ఉంది కదా, అక్కడక్కడ వాల్ రైటింగ్స్‌లో కనిపిస్తున్న **"త్రైత సిద్ధాంత భగవద్గీతను"** ను చదవండి అని వ్రాసిన వాటితో మీకు సంబంధం ఉందా. అందుకే ఆ పేరు మీరు పెట్టుకున్నారా?

**త్రైత ప్రకాశ్ గారు :-** అవునండీ ఉంది. చాలా పెద్ద సంబంధమే ఉంది. ఈ రోజు ఏ శాస్త్రంలోనైనా, ప్రశ్న ఉండి జవాబు లేదో, అటువంటి ప్రశ్నలకు కూడా సమాధానం త్రైత సిద్ధాంత గ్రంథములలో గలవు. అదే విధముగా హేతుబద్ధంగా దేవుడు ఏ విధముగా ఉన్నాడు, దేవుడు లేకపోతే ఏదీ జరుగదు అని చెప్పే ఎన్నో జ్ఞాన విషయాలు తెలుపుచూ, శ్రీ కృష్ణుని యదార్థ భావాన్ని ప్రచారం చేస్తూ, జ్ఞానమును ముందుకు తీసుకువెళ్తున్నారు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు.

**శ్రీ వెంగళం గారు (నాస్తికవాది) :-** సృష్టి అంతా 'పరిణామం' అనే సిద్ధాంతము ఆధారంగా యాధృచ్ఛికంగా, రసాయన సమ్మేళన, వియోగాల వలన జరిగే కార్యాన్ని, ఎందుకు మీరు 'దేవుడు' అనే రంగును పులుముకుంటున్నారు?

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** పరిణామం ప్రకారం ఈ సృష్టి అంతా జరిగితే

ప్రాణం ఆచూకీయే లేని కొన్ని జఢమైన రసాయనాలు కలిస్తే, జీవులు ఉద్భవించాయి, అంటున్న మీ సిద్ధాంతానికి ఆధారం మీరు చూపించగలరా?

**శ్రీ నరేంద్రదేవ్‌గారు (సైంటిస్ట్) :-** ఎందుకు చూపించలేమండీ! ఈ రోజు ఉన్న మీరు, నేను, పిల్లి, నల్లి, కొంగ, కోడి, చెట్టులో ఉండేవి ఆ రసాయనాలే కదా! వాటి సంయోగ వియోగాల వలననే కదా తయారయ్యాయి.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** సరే! ఆ రసాయనాల అమరిక వల్లనే ఈ జీవులన్నీ ఉద్భవిస్తే, ఆ జీవులన్నీ కణాలతో తయారయితే ఆ కణాలు, కార్బోహైడ్రేట్‌లు, ప్రొటీన్లు, లిపిడ్స్‌లాంటి పదార్థాలతో తయారయితే, తిరిగి మరలా అవియు కార్బన్, హైడ్రోజన్, నైట్రోజన్, ఫాస్పరస్‌లాంటి రసాయనాలతో తయారయితే, అందులో ఇప్పుడు మనందరి చర్చా కార్యక్రమంలో మాట్లాడుచున్నవి. మీరు మాట్లాడుచున్న మాటలు, నేను మాట్లాడుచున్న మాటలు ఆ రసాయనాలే మాట్లాడుచున్నాయా? జీవంలేని ఆ రసాయనాలే ఈ పనులన్నీ చేస్తున్నాయా?

**టీవీఛానల్ అధినేత :-** మంచి ప్రశ్న. ఎందుకంటే జీవశాస్త్రంలో ఈ ప్రపంచమంతా అణువులతోనే తయారు చేయబడింది అని చెప్తారు. మరి వివేచనతో చేసే పనులు ఆ అణువులే ఎలా జరిపిస్తాయి? ఆ పనులన్నిటిని ఏదో శక్తి కదిలించాలి కదా! అనేది మీ అభిప్రాయం.. అంతేనా త్రైత ప్రకాశ్ గారు.

**శ్రీ నరేంద్రదేవ్‌గారు (సైంటిస్ట్) :-** ప్రతీ జీవిలో అనగా అమీబా అనే జీవినుండి చెట్టువరకు, చెట్టునుండి మనుషుల వరకు ఒక్కొక్కరిలో ఒక్కొక్క రసాయన నిష్పత్తి మరియు ఆ క్రమములో అమర్చబడిన రసాయనాల సమ్మేళనం వలననే ఈ విభిన్నత వచ్చింది.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** ఇక్కడ జీవులలో విభిన్నత ఎలా వచ్చింది? అనేది ప్రశ్న కాదు. అది తరువాత ప్రశ్న. ఎన్ని విభిన్నతలున్నా వాటిలో ఉండేవి డి.యన్.ఎ (D.N.A), ఆర్.యన్.ఎ (R.N.A) గా ఉన్నా, అన్నీ అణువుల సమ్మేళనమే కదా! ఆ అణువుల నిష్పత్తి క్రమం మీకు తెలుసుకదా! అయితే ఆ అమరికను తెలిసిన మీరు ఆ విధంగానే అణువులను అమర్చి చిన్న జీవినైనా లేదా ఒక్క అమీబానైనా మీ ల్యాబ్‌లో సృష్ఠించగలరా?

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** సృష్ఠి మొదట్లో అలా జరిగింది. ఇప్పుడు అమీబా నుండే అమీబా వస్తుంది.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** అమీబానుండే అమీబా వస్తుందని చెప్తున్న మాటే నిజమే అయితే, జఢవస్తువుల సమ్మేళనంతో జరిగే మొట్టమొదటి అమీబాలో స్పందనలు ఎలా మొదలయ్యాయో మీరు చెప్పగలరా? ఆ స్పందనలు ఆ జఢవస్తువులకు మనం తెప్పించలేము అని ఒప్పుకున్నట్లే కదా! జీవి అనేది రావాలంటే జీవం ఉన్నదే ముందు ఉండాలి, అంటే ముందున్న జఢవస్తువుకు ఆ జీవమును కల్గించింది ఏది?

**శ్రీ వేంగళం గారు :-** మీరు మాటమాటకీ అణువులు జఢమైనవి అని నొక్కి నొక్కి చెప్పి రసాయన శాస్త్రాన్ని అవమానిస్తున్నారు. మీరు శాస్త్రబద్ధంగా ఏదో శక్తి ఉంది అని పట్టుబడుచున్నారు. అది ఉంది అనేదానికి సాక్ష్యం మీరు ముందు చూపాల్సి ఉంటుంది.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** చూపుతాం సార్! వినేవారు ముందు మండూక సిద్ధాంతం (కప్పకు నుయ్యే సముద్రం) నుండి బయటకు రావాలి, అప్పుడే మేము చెప్పేవి అర్థము కాగలవు. ఆ ప్రయత్నంలోనే త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారు ఉన్నారు. వారు చెప్పిన విషయాలు అర్థము కావాలంటే ప్రాథమికంగా కొన్ని తెలియాలి.

**శ్రీ వెంగళం గారు :-** ఏంటి మీరేదో లెక్చర్ ఇస్తే మేము ఇప్పుడు వినాలా?

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** మేము అడిగే ప్రశ్నలకు జవాబులు మీరు అందిస్తే ఎవరు లెక్చర్ ఇస్తున్నారో మీకే తెలుస్తుంది.

**టీవీ ఛానల్ అధినేత :-** అడగండి ప్లీజ్! ప్రకాశ్‌గారూ....

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** మీరు ఆంగ్లంలో 'ఆటమ్' అని వాడే పదం గ్రీకు పదము కదా! దాని అర్థము చెప్పగలరా?

**నరేంద్రదేవ్ (సైంటిస్ట్) :-** 'ఆటం' అనే పదానికి అర్థము చెప్పడానికి మేము అక్కరలేదు. రెండవ తరగతి పిల్లాడు చెప్పగలడు 'విడదీయ లేనిది విడదీయుటకు సఖ్యం కానిది' అని ఆటం అనే దానికి అర్థము.

**శ్రీ వెంగళంగారు (నాస్తికవాది) :-** మీరు అడుగబోయే ప్రశ్న మాకు అర్థమయింది ప్రకాశ్‌గారూ! విడదీయలేనిది అని చెప్పితే, మీరు ఆ ఆటంను మరలా విడదీయవచ్చు అని చెప్తూ, ఒక ఆటం మరలా ప్రోటాన్లు, ఎలక్ట్రాన్లు, న్యూట్రాన్లు కలిస్తేనే ఒక పరమాణువు (ఆటమ్) అవుతున్నట్లు మీరు తెలుసు కున్నారు కదా! అందుకే దీనిని సామాన్య శాస్త్రం అంటారు. దీనికంటే ఇంకొకటి ఉంది అదే అసామాన్య శాస్త్రం (సూపర్ సైన్స్). కనుక జనరల్ సైన్స్‌లో పూర్తి జవాబులు లేని ప్రశ్నలు ఎన్నో కలవు అని చెప్పబోయే ప్రయత్నం చేస్తారు. అని నేను ఊహించగలను.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** అంతేకాదు మరలా ఆ ఎలక్ట్రాన్లు, ప్రోటాన్లు, న్యూట్రాన్లు కూడా వాటి మూల పదార్థములైన క్వార్క్‌లు, లెప్టాన్‌లు, గ్లూయాన్స్‌తో తయారు చేయబడ్డాయి అన్నారు. ఇంకా ఇవి దేనితో తయారు చేయబడ్డాయి? అనే ప్రయత్నంలోనే మీరు చేసిన బిగ్‌బ్యాంగ్ ప్రయోగంలో 'హిగ్స్‌బోసాన్' కణమే పైన ఉన్న అన్నీ ఏర్పడుటకు కారణం అని ఈ మధ్య

2012 - 2013 లో చెప్పగలిగారు. ఇక 'హిగ్స్‌బోసాన్' కణం దేనితో చేయబడింది? అనే ప్రశ్న తప్పక మీరు వేసుకోవాలి. ఎంత మీరు ప్రయత్నించినా... చివరికి ఆ ప్రాథమిక కారణం ఏది? అనే ప్రశ్న మాత్రం మిగిలి ఉంటుంది. అందుకే "జనరల్ సైన్స్ జవాబు చెప్పలేని చోటనే ఆధ్యాత్మికత మొదలవుతుంది" అనేది నా అభిప్రాయం... సరే Does atoms feels? అంటే అణువులు అనుభవాన్ని పొందగలవా? అంటే భావాన్ని వ్యక్తం చేయగలవా? ఎందుకంటే జీవులు అణువులతోనే తయారు చేయబడ్డాయి కదా!

**శ్రీ మూర్తిగారు (మితవాది) :-** అందుకే ప్రముఖ రచయిత 'గుంటూరు శేషేంద్రశర్మగారు అంటారు. "మనిషి, సృష్టి ఏమిటి అని విచారించటం తన భుజం మీదకు తానే ఎక్కడానికి ప్రయత్నంలాంటిది?" అని అన్నారు.

**శ్రీ వెంగళంగారు (నాస్తికవాది) :-** వివేచన లేదా (కాన్షియస్‌నెస్) ఇంగితము అనేది మెదడులో జరిగే ప్రక్రియ. భావాలు అక్కడే మొదలవుతాయి.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** అంటే మెదడు మాత్రము కణాలు, ఆ కణాలు అణువులు, పరమాణువులతో తయారు అవలేదంటారా?

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** మీరు మరలా మెదడులో ఏదో శక్తి దానిని (మెదడుని) నడిపిస్తున్నదని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్లున్నారు.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** నేనేమీ ఇంకా ఏదీ చెప్పనే లేదు. మీరు నాతో ఆ విషయం చెప్పేటట్లు సందర్భమును కల్పిస్తున్నారు.

**టీవీ ఛానల్ అధినేత :-** అంటే మెదడు కలిగిన మనిషిలో ఏదో శక్తి ఉంది దానినే ఆత్మ అనో, దేవుడనో అనుకోవాలా ఇప్పుడు.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** ఈ విషయానికి సమాధానం వారే చెప్పాలి. మెదడే అన్ని పనులు చేస్తున్నదని జంతువులకు, మనుష్యులకు మాత్రమే పరిమితమై చెప్తే, మెదడు అనే భాగమే లేని అమీబా, బ్యాక్టీరియాలాంటి జీవులు, నరాల వ్యవస్థలేని చెట్లలో స్పందనలు ఎవరు కలుగజేస్తున్నారో వారే చెప్పాలి.

**శ్రీ వెంగళంగారు :-** అవన్నీ పరిణామ దశలలో వస్తున్న మార్పులు అమీబా లాంటి జీవులు చాలా పురాతన జీవులు దానిలో ఏ భాగము అంతగా అభివృద్ధి చెందలేదు పరిణామంలో అభివృద్ధి చెందుతూ వస్తున్నవి.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** పరిణామం జరుగుతూ ఇంకా ఉంది అనే మీరు ముందుగా ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. అదేమంటే మనం సాధారణంగా ఉపయోగించే బ్రెయిన్, మైండ్ అని అంటూ ఉంటాము. వాటిలో తేడా ఏమైనా ఉందా రెండూ ఒకటేనా?

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** రెండూ ఒక్కటే.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** అయితే స్పైనోజా (Spinoza) అనే శాస్త్రవేత్త, తత్త్వ వేత్త కూడా ఆయన ఆ విధంగా చెప్పకుండా "మైండ్ నుండే బ్రెయిన్ ఘనీభవించింది. మైండ్, బ్రెయిన్ అనేవి పక్షికుండే రెండు రెక్కలలాంటివి. కనుక మైండ్ అనేదాన్ని మెదడు (బ్రెయిన్) లేదా మ్యాటర్ నుండి వేరు పరచలేము అన్నారు" అంటే రెండూ వేరు అనేకదా! అర్థము. నా ఉద్దేశ్యములో మైండ్ అనేది బ్రెయిన్ అనే భాగము లేని జీవులలోను, బ్రెయిన్ ఉన్న జీవులలోనూ ఉంటుంది. అయితే బ్రెయిన్‌ను మనము చూడగలం గానీ మైండ్‌ను చూడలేము. అదే ప్రతీ జీవికి కాన్షియస్ నెస్ (Consciousness) వివేచన కలిగింది భావాలు, స్పందనలు కలుగజేయగలదు. బ్రెయిన్

2012 - 2013 లో చెప్పగలిగారు. ఇక 'హిగ్స్‌బోసాన్' కణం దేనితో చేయబడింది? అనే ప్రశ్న తప్పక మీరు వేసుకోవాలి. ఎంత మీరు ప్రయత్నించినా... చివరికి ఆ ప్రాథమిక కారణం ఏది? అనే ప్రశ్న మాత్రం మిగిలి ఉంటుంది. అందుకే "జనరల్ సైన్స్ జవాబు చెప్పలేని చోటనే ఆధ్యాత్మికత మొదలవుతుంది" అనేది నా అభిప్రాయం... సరే Does atoms feels? అంటే అణువులు అనుభవాన్ని పొందగలవా? అంటే భావాన్ని వ్యక్తం చేయగలవా? ఎందుకంటే జీవులు అణువులతోనే తయారు చేయబడ్డాయి కదా!

**శ్రీ మూర్తిగారు (మితవాది) :-** అందుకే ప్రముఖ రచయిత 'గుంటూరు శేషేంద్రశర్మగారు అంటారు. "మనిషి, సృష్టి ఏమిటి అని విచారించటం తన భుజం మీదకు తానే ఎక్కడానికి ప్రయత్నంలాంటిది?" అని అన్నారు.

**శ్రీ వెంగళంగారు (నాస్తికవాది) :-** వివేచన లేదా (కాన్షియస్‌నెస్) ఇంగితము అనేది మెదడులో జరిగే ప్రక్రియ. భావాలు అక్కడే మొదలవుతాయి.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** అంటే మెదడు మాత్రము కణాలు, ఆ కణాలు అణువులు, పరమాణువులతో తయారు అవలేదంటారా?

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** మీరు మరలా మెదడులో ఏదో శక్తి దానిని (మెదడుని) నడిపిస్తున్నదని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్లున్నారు.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** నేనేమీ ఇంకా ఏదీ చెప్పనే లేదు. మీరు నాతో ఆ విషయం చెప్పేటట్లు సందర్భమును కల్పిస్తున్నారు.

**టీవీ ఛానల్ అధినేత :-** అంటే మెదడు కలిగిన మనిషిలో ఏదో శక్తి ఉంది దానినే ఆత్మ అనో, దేవుడనో అనుకోవాలా ఇప్పుడు.

లేని జీవులలో కూడా భావన, స్పందనలు కలుగుటకు ఆ మైండ్ అనేదే కారణం. కానీ ఏ ద్రవ్యరాశి దానికి లేదు. అది అసలు అణువుల సమూహమే కాదు. దానినే చైతన్యము అనీ, చైతన్యశక్తి అనీ దానినే ఆత్మశక్తి అని అంటాము.

**శ్రీవెంగళంగారు :-** మీరు "ఆత్మ" అనే పదాన్ని దయచేసి ఇక్కడ వాడవద్దండి.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** బహుశా మీరు ఆ పదానికి అర్థము తెలియక. ఇప్పుడు అందరూ వాడుచున్న దెయ్యమనో భూతం అనే అర్థంలో మీరు అనుకుంటున్నారా, అసలైన అర్థము శ్రీ యోగీశ్వరుల వారు చెప్పినది ఏమంటే "అణిగి ఉన్నది" అని అర్థము. అణిగి బ్రెయిన్‌లో ఎవరికీ కనిపించ కుండా ఉండి జడమైన శరీరములో ఉండే పరమాణువులకు చైతన్యాన్ని కలిగిస్తూ, తద్వారా జ్ఞానేంద్రియ, కర్మేంద్రియాలు పని చేయగలిగేటట్లు చేస్తున్నది. అది అణిగి ఉన్నది కావున దానిని "ఆత్మ" అన్నారు.

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** ఈ అర్థము ఎక్కడ? ఏ డిక్షనరీలో ఉంది? తెలుప గలరా?

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** ఈ అర్థము తెలుసుకోవటానికి డిక్షనరీల వరకు వెళ్ళి మన తెలివిని పరీక్షించనక్కరలేదు. మీరు బాగా చదువుకున్నవారు. కొద్దిగా సున్నితంగా మాట్లాడితే బాగుంటుందేమో! అందుకే ప్రముఖ కవి రచయిత శ్రీ కొండూరు వీర రాఘవాచార్యులుగారు ఒక పద్యంలో ఏమన్నారంటే.

"చదువు చదువుటంచు చత్తురీకాలాన
సంస్కరింపలేని చదువదేల?
చదువువారలందు సంస్కారులెందరో
విశ్వహిత చరిత్ర! వినర మిత్ర"

**శ్రీ వెంగళంగారు :-** పద్యం చాలా బాగుంది కానీ కనపడని ఆ ఆత్మల గురించి మాట్లాడే వారితోనూ, ఆ ఆత్మే భావవ్యక్తీకరణకు కారణం అనే వారితో ఏమి వాదించగలం?

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** కనబడదు కనుక ఆత్మ లేదంటే, అటువంటి వారు ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవాలి. "ఉన్నది ఉంది అని చెప్పుటకు కొన్నింటికి అనుభవం ప్రధానం తప్ప కనబడుట కాదు" అని నా ఉద్దేశ్యం. కొందరు జీవశాస్త్రం సంబంధ ప్రశ్నలకు యాంత్రిక జవాబులు చెప్తుంటారు. దానినే ఆంగ్లంలో Bioquestion and Mechanical Answer అన్నారు.

**శ్రీ వెంగళంగారు :-** పరిణామ సిద్ధాంతం తప్పు అని మీ ఉద్దేశ్యమా?

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** ఆ విషయం మీరు చెప్పాలి. ఎందుకంటే 'మిచిల్ సాగిన్" అనే శాస్త్రవేత్త "మనుష్యులతో సహా అన్నింటికీ ఉమ్మడి పూర్వీకురాలు 'స్పాంజి' అనే జీవి అని గుర్తించాడు. 'స్పాంజి' అనేది జంతువు, స్పాంజికి పూర్వపు జీవి 'ఫంగి' అన్నారు. ఫంగి మాత్రం జంతువు కాదు. ఇదెలా సాధ్యం మీరే చెప్పండి. జఢ పదార్థమైన శరీరము తన క్రమ వికాసమును తానే ఏ విధముగా ప్రాప్తించుకొనగలదు? వివేకముతో కూడిన బుద్ధి, తర్క విచారణ చేయగల నిర్ణయశక్తి, అలాగే మంచి చెడ్డల విచక్షణ జఢ పదార్థములకు సాధ్యం కాదు. లేనిచో అమీబాలన్నీ మానవులుగా మారి అమీబాలే లేకుండా పోయేవి ఇప్పుడు.

**శ్రీ వెంగళంగారు :-** అమీబాలన్నీ మానవునిగా ఎందుకు మారుతాయి వాటి పరిణామం (Evolution) కొంత కాలానికి ఆగిపోయింది.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** ఆ పరిణామం ఆగిపోయింది అనడానికి మీ దగ్గర సాక్ష్యం, ఆధారం చూపించగలరా?

**శ్రీ వెంగళంగారు :-** అలా జరుగలేదు అనడానికి మీరు చూపించగలరా ఆధారం?

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** తప్పకుండా, భూమిపుట్టి కొన్ని కోట్ల సంవత్సరాలు జరిగింది అని ఆ లెక్కలోనే మాట్లాడుకుంటే, పరిణామంలో మానవులు ఉత్కృష్ట జీవులుగా ఉన్నారంటే, అయితే మానవుడు పరిణామం చెంది మరికొన్ని కోట్ల సంవత్సరాలు ఇప్పటికి పూర్తయితే, మానవుడు కూడా పరిణామం చెంది ఆయన శరీర భాగాలు మార్పులుగానీ, క్రొత్త అవయవ భాగాలు ఏర్పడడంగానీ, ఇంకా ఆయన మానసిక స్థితి ఎదగటంగానీ ఇప్పటికీ ఎందుకు జరుగలేదు? ఇంకా మానవుడు రూపాంతరం చెందడానికి సమయం ఉంది అని అంటే త్వరలో మానవుడు పరిణామం చెందినచో ఎట్లా ఉంటాడో ఒక బొమ్మ గీచి మనము చెప్పగలమా! మానవునితోనే ఆ పరిణామం ఎందుకు ఆగిపోవాలి?

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** మీరు వితండవాదం చేస్తున్నారు. పరిణామ సిద్ధాంతాన్ని అగౌరవపరుస్తున్నారు.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** సైన్స్‌ను అభ్యసించిన వ్యక్తిగా పరిణామ సిద్ధాంతాన్ని ఎప్పుడూ అగౌరవపరచలేదు. నాకు వచ్చిన సందేహాన్ని మీతో పంచుకోవాలనుకున్నాను తప్ప ఇంకొక భావం నాకు లేదు.

**శ్రీ వెంగళంగారు :-** మీ గురువులు ప్రబోధానంద యోగీశ్వరులే పెద్ద శాస్త్రవేత్త అనే కదా! మీ ఉద్దేశ్యం.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** అవునో కాదో మీరే తెలుసుకోండి. నాకు మాత్రం శాస్త్రవేత్తయే కాదు. పెద్ద శాస్త్రవేత్త కూడా. అయితే మనందరి చేత ప్రముఖ శాస్త్రవేత్తలుగా, తత్త్వవేత్తలుగా పేరుపొందిన వారు ఈ సృష్టి

రహస్యం గురించి ఏమి చెప్పారో ఒక్కసారి చూద్దాం. అప్పుడైనా మేము చెప్పేది నమ్మగలరేమో! 'స్మాల్ ఈజ్ బ్యూటిఫుల్' (Small is Beautiful) అనే గ్రంథ రచయిత అయిన శ్రీ E.F షూమేకర్ గారు (E.F.Schumacher) ఏమన్నారంటే "ఆధునిక సమాజంలో ప్రజలు, ప్రకృతికి, సాంప్రదాయక విజ్ఞానానికి దూరమైపోయి వాటిని పరిహసిస్తూ ఒక ఫ్యాషన్‌గా భావిస్తున్నారు. వారి కళ్ళకు మరియు స్పర్శేంద్రియాలకు కనబడుదానిని, కొలవడానికి వీలైన దానిని మాత్రమే వారు నమ్ముతారు. అందుకే మనిషి భౌతిక ఇంద్రియాలకు అతీతమైన దానిని, మనోభావాలకు అందని దానిని అర్థము చేసుకునే ప్రయత్నం చేస్తున్నప్పుడు అతడు ఒక ఉన్నత ప్రమాణాన్ని ఆశ్రయించటం తప్ప గత్యంతరం లేదు.

**శ్రీ వెంగళంగారు :-** మీరు వైద్యశాస్త్రలో ఎవరైనా ఆ మాటలు చెప్పినట్లు తెలియజేయగలరా?

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన 'ఆల్బర్ట్ సెంట్ గ్యోర్జీ" (Albert Szent Gyorgyi) గారు ఏమన్నారో మీకు తెలియదా! "ప్రాణం రహస్యాన్ని గూర్చి నేను చేసిన పరిశోధనలో చివరకు నాకు పరమాణువులు, ఎలాక్ట్రాన్లు మాత్రమే లభించాయి. ఆ రెండింటిలోనూ ప్రాణంలేదు. నా పరిశోధనలో ఎక్కడో 'ప్రాణం' అనేది నా వ్రేళ్ళ సందులగుండా జారిపోయింది, కనుక ఈ ముసలి వయస్సులో పునర్విచారణ చేయాల్సి వస్తున్నది" అని అన్నారు. ఈయన Hungarian American బయోకెమిస్ట్.

(In my Search for the secret of life, I ended up with atoms and electrons, which have no life at all. Some where along the line, life has run out through my fingers. So in my old age, Iam now retracing my steps)

దీనిని మీరు చూడాలంటే "quotes of Albert Szent Gyorgyi about life" అని గూగుల్‌లో టైప్ చేసి సెర్చ్ చేయండి.

**శ్రీ వెంగళంగారు :-** అనే ఉంటారు లెండి, అయిననూ నేను సెర్చ్ చేసి తరువాత చూస్తాను. ఇలాంటి విషయాలను రసాయన శాస్త్రవేత్తలు ఎవరూ చెప్పలేదు అనుకుంటాను.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** ఎందుకు చెప్పలేదండీ! పరమాణు నిర్మాణాన్ని వివరించిన నీల్స్‌బోర్ (Niels Bohr) గారు ఈ సృష్ఠి ఎలా జరిగింది అన్న దాని గురించి ఏమన్నారంటే “చైతన్యం గురించి అతి దూరముగా అయినా ప్రభావం చూపించగల అంశం ఏదీ భౌతిక రసాయన శాస్త్రాలలో కనుగొన లేక పోయామని మనము అంగీకరింపక తప్పదు. అయినా చైతన్యం అనే పదార్థమనేది ఒకటున్నది అని మాత్రము మనందరికీ తెలుసు” అని అన్నారు.

(we can admittedly find nothig in physics or chemistry that has even a remote bearing on consciousness, Simply because we have it ourselves, Hence consciousness must be a part of nature, or more generally of reality. which means that quite apart from the laws of physics and chemistry as laid down in quantum theory)

ఇంకా చాలా పేరు పొందిన ప్రముఖ జీవశాస్త్రవేత్త థామస్ హక్స్లీ (Thomos Huxley) గారు అనిన మాటలు ఏమంటే,

“ఈ సృష్ఠి అంతటికీ మూడోకోణం, కారణం ఏదో ఉంది. అదే చైతన్యం అనే దాన్ని సూత్రీకరిస్తుంది. అది ద్రవ్యముగానీ, శక్తి పరిణామము గానీ, రెండింటి యొక్క పరిణామం కాదు” అని అన్నారు. (It seems to be pretty plan that there is third ''thing in the universe, to with Consciousness which I cannot see to be matter or force or and any conceivible modifications of either")

**శ్రీ మూర్తిగారు :-** ఆధునిక శాస్త్రవేత్తలకు ఎవరికైనా ఇలాంటి సందేహాలు వచ్చాయంటారా?

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** ఎందుకు చెప్పలేదండీ! Roger Penrose (రోజర్ పెన్ రోజ్) గారు ప్రముఖ గణిత శాస్త్రవేత్తగారు చెప్పిన మాటయేమిటంటే "ఈ సృష్ఠి అంతటికీ కారణం మాత్రం ఉంది, కానీ ఇదంతా యాధృచ్ఛికంగా జరిగిన విషయం మాత్రము కాదు"

("I would say the universe has a purpose, it is not there just some how by chance")

**శ్రీ నరేంద్రదేవ్ గారు :-** అంతేనా ఇంకా మీరు చెప్తూనే ఉంటారా?

**శ్రీ త్రైతప్రకాశ్‌గారు :-** మీరు వింటానంటే నేనింకా చెప్తాను. ఈ రోజు చాలామంది శాస్త్రజ్ఞులు ఈ సృష్ఠి అంతటికీ కారణం ఉంది అని ఒప్పుకునే వారు 40% మంది ఉన్నారని తేలింది. వారంతా ప్రత్యక్షంగా దేవుడే దానికి కారణం అని ఒప్పుకోకపోయినా పరోక్షముగా అంగీకరించినట్లే! అందుకే ఓ ప్రముఖ వ్యక్తి ఏమంటాడంటే "మన తెలివైన ప్రశ్నలకు ఈ ప్రకృతి నుండి తెలివైన సమాధానాలే వస్తాయి. కానీ ఆ ప్రకృతి నిశ్శబ్ధం వహించింది అంటే బహుశా మనము వేసిన ప్రశ్నలో లోపం ఉండి ఉంటుంది అని"

**శ్రీవెంగళం గారు :-** మీరు 'స్టీఫెన్ హాకింగ్ గారు ఏమన్నారో మీకు తెలుసా? ఆయన మీరు చెప్పిన విషయాలతో ఆయన ఆంగీకరించరు.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** అంగీకరించమని నేను ఎవరినీ నిర్బంధించడము లేదు అనేది మీరు ముందు అర్థము చేసుకోవాలి. ఆయన ఏమన్నారో ఆయన మాటల్లోనే చూడండి.

"ఈ సృష్ఠిలో మీరు, నేను అందరూ ఎందుకు ఉన్నాము. ఈ విశ్వంలో దీనికి సమాధానము మనము అన్వేషించగలిగితే అదే మన విజయానికి నాంది, తద్వారా దేవుని ఆంతర్యం ఏదో తెలుస్తుంది.

(Then we shall be able to take part in the discussion of the question why it is that we and the universe exist. If we find answers to that, it would be ultimate trimph of human reason. For the we would know the mind fo God")

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** సరే, ఇవన్నీ ప్రక్కకు పెట్టి మీరు ఈ సృష్ఠి గురించి ఏమి చెప్పదలుచుకున్నారో చెప్పండయితే.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** నాలో అటువంటి గొప్పతనం ఏమీ లేదు. ఈ సృష్ఠి రహస్యం గురించి శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులుగారు ఏమి చెప్పారో దానినే చెప్పగలను.

**శ్రీ వెంగళంగారు :-** సరేనండీ! ఆయన ఏమన్నారో చెప్పండి.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** ఆయన ఏమి చెప్పారో వినేముందు మీరు ఒక ప్రశ్నకు జవాబు చెప్పాల్సి ఉంటుంది. అదేమంటే మనిషిని ఉదాహరణగా తీసుకుంటే అతను రసాయన సమ్మేళనాలతో తయారు చేయబడ్డాడు, కనుక వాటి నిష్పత్తులు, పట్టికలు ఆ మనిషిలో ఎంతగలవో చెప్పగలరా?

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** మనిషి అనేవాడు కణాల సముహం కానీ ఆ కణాలు రసాయనాల సమూహం. వాటి శాతాలను నేను చెప్తున్నాను. ఒక మనిషి శరీరములో ఉండేవి ఈ విధంగా ఉంటాయి.

| | |
|---|---|
| హైడ్రోజన్ (H) = 60.3% | ఆక్సిజన్ (O) = 25.5% |
| కార్బన్ (C) = 10.5% | నైట్రోజన్ (N) = 2.42% |

కాల్షియమ్ (Ca) = 0.226%   ఫాస్పరస్ (P) = 0.134%

సల్ఫర్ (S) = 0.132%   పొటాషియమ్(K)= 0.036%

క్లోరిన్ (Cl) = 0.032%   సిలికాన్ (Si) = 0.0001%

అల్యూమినియమ్ (Al) = 0.001%ఇంకా మొదలగు

రసాయనాలు కలవు. ఇంకా చాలా ఉన్నాయి. చెప్పమంటారా?

**టీవీ ఛానల్ అధినేత గారు :-** మీరు ఏదో సినిమాలో చిరంజీవిగారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉన్న శాఖలు, మంత్రులు, జనాభా వివరాలు గుక్క తిప్పకుండా చెప్పినట్లు చెప్పారండి. ఎంతైనా మీరు సైంటిస్ట్‌లు కనుకనే చెప్పగలిగారు.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** సరే, పైన చెప్పిన శాతాలన్నీ బ్రతికున్న మనిషిలో ఉన్నవని అనుకుంటాను. ఒకవేళ ఆ వ్యక్తి చనిపోయాడు అనుకుందాము. అప్పుడు కూడా ఇవే రసాయన శాతాలు ఉంటాయా అండీ?

**శ్రీ వెంగళంగారు :-** మీ ప్రశ్న వెటకారంగా ఉంది. అవే ఉంటాయి. కొంత (సమయానికి) కాలానికి వాటి శాతాలలో తేడా రావచ్చు. ఎందుకంటే ఆ రసాయనాలు కల్గిన కణాలు కుళ్ళిపోవటం ప్రారంభమవుతుంది కనుక అయినా ఆ విధంగా కుళ్ళకుండా అదే శాతాలను శీతలీకరణ చేసి కొన్ని రోజులు ఉంచవచ్చును కూడాను.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** అంటే శ్వాస ఉన్న వ్యక్తిలో, శ్వాస ఆగిపోయిన శవంలో కూడా పైన మీరు రసాయన శాతాలు చెప్పినవి ఉన్నప్పుడు శవంలో కూడా వాటి శాతాలు శీతలీకరణంతో ఉంచగలిగినప్పుడు మరి ఆ శవం ఎందుకు స్పందనలు, భావవ్యక్తీకరణ మనలాగా చేయలేక పోతున్నది. శ్వాస (గాలి) అనేది ఒక్కటి లేనంత మాత్రాన.

**టీవీ ఛానల్ ప్రతి నిధి :-** స్పందనలు అంటే శవం చుట్టూ కూర్చుని ఏడుస్తున్న వారిని ఆ శవం లేచి "ఏడవకండి" అని చెప్పడమా? (నవ్వు)

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** వారి ప్రశ్న అలాగే ఉంది ప్రాణం పోతే ఎట్లా మాట్లాడుతారు, ఎట్లా స్పందనలు తెలియజేస్తాడన్న ఇంగిత జ్ఞానము లేనివారితో ఏమి మాట్లాడగలము.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** ఇంగిత జ్ఞానము లేనివారు ఎవ్వరూ లేరు. ప్రస్తుత విషయానికి వస్తే, మీరు శవంలో ప్రాణం లేదు పోయింది అని అంటున్నారు. దయచేసి ఆ ప్రాణం ఎన్ని రసాయనాలతో, గ్రుక్క తిప్పుకోకుండా పైన చెప్పినట్లు నిష్పత్తులు, పట్టికలతో ఎలా తయారయిందో మనము చెప్పగలమా?

**శ్రీ వెంగళంగారు :-** మీరు చావును సరిగ్గా నిర్వచింపలేకున్నారు. అసలు చావు అంటే ప్రాణం పోవటం, ప్రాణం పోవటం అంటే శ్వాస ఆగడం, శ్వాస ఆగడం అంటే గుండె చప్పుడు ఆగడం. శరీరములో అన్ని పనులు ఆగిపోవటం.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** మీరు పోయింది అని అంటున్న ప్రాణం అనేది ఏయే అణువులతో తయారయిందో చెప్పకుండా, ఏదో వెళ్ళింది అంటే మీ కన్నులతో చూడనిదే నమ్మరు కదా! మరి ప్రాణం పోయింది అంటే అదేదో కనిపించక పోయినా వెళ్ళింది అని మీరు కూడా అంగీకరించినట్లేనా?

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** గుండె ఆగటమే ప్రాణం పోయింది అనే దానికి సంకేతం.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** మరి బ్రెయిన్‌డెడ్ అయిన వారి గుండె ఇంకా కొద్దిగా కొడుతున్నప్పుడే ఆయన నుండి ఆ గుండెను వేరు చేస్తున్నాము

కదా! దానిని మరొక పేషేంట్‌కు అమర్చుచున్నాము కదా! మరి గుండెను పని చేస్తుండగానే తీసేస్తే ఆయనకు ప్రాణం పోయినట్లా? మనం తీసినట్లా?

**శ్రీ వెంగళంగారు :-** అట్లాకాదు. అతను ఎలాగూ చనిపోతాడు కనుక గుండె కొంత సమయానికి శ్వాస ఆడక ఆగిపోతుంది. కనుక ఆ విధంగా బ్రెయిన్ పని చేయటం ఆగిపోయిన వ్యక్తిని మరణించినట్లే ధృవీకరిస్తాము.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** 'చావు' అనేదానికి సామాన్య శాస్త్రములో (సైన్స్‌లో) సరైన నిర్వచనం లేనట్లు ఒక దగ్గర చదివాను. అందుకే ఇప్పుడు కూడా మనము ఆ సందిగ్ధంలోనే ఉన్నాము. ప్రాణం పోవటం వలన శ్వాస ఆగిందా, శ్వాస ఆగడం వలన ప్రాణం పోయిందో చెప్పలేము. ఈ రెండూ పోతేనే గుండె ఆగింది అనుకుంటే, ఆ గుండెను పని చేస్తున్నప్పుడే వేరు చేస్తుంటే, అప్పటికే ప్రాణం పోయింది అని ధృవీకరిస్తే, ప్రాణం పోయినా గుండె కొట్టవచ్చు అని తెలుస్తుంది. ఆ విధముగా ఆ వ్యక్తిలో వేరు చేసిన గుండెను ఐస్ ముక్కల మధ్య పెట్టి వాటిలో ATP లు, Enzymes పని తీరును ఆ ఉష్ణోగ్రత వద్ద ఆపివేసి, వేరొకరికి అమర్చే ముందు దానిని మరలా గది ఉష్ణోగ్రతకు తెచ్చి వాటిలో ATP లు ఖర్చు అవక ముందు (అంటే మన బండిలో పెట్రోల్ అయిపోకముందే అన్నట్లుగా) వేరొకరకు బిగిస్తున్నారు. ఇంతలోగా గుండెను బయటికి తీసిన పేషెంట్‌ను మరణించారు అని ధృవీకరించాము. కనుక ఆ శవాన్ని కాల్చేసినా, పూడ్చేసినా అతని గుండె మాత్రము గది ఉష్ణోగ్రతలో పనిచేస్తూనే ఉంది. అంటే ఇప్పుడు గుండె కొట్టుట ప్రాణానికి సంకేతం అనే నిర్వచనం ఇక్కడ వర్తించటం లేదు, కానీ గుండె ఒక పరికరం అనే నిర్వచనం మాత్రము సరిపోతుంది కనుక మీరు ఈ కోణంలో చావును నిర్వచిస్తే మీ మార్గం సుగమం అవుతుందేమో ఆలోచించండి.

**శ్రీ మూర్తిగారు :-** అంటే మీ ఉద్దేశ్యం ఏమిటో ఇంకొంత క్లియర్‌గా చెప్తారా?

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** ఇందులో అర్థము కాకపోవడానికి ఏముందండీ. ఇప్పుడు నా పెన్సిల్ అని నేను అన్నాననుకోండి. నేను వేరు నా పెన్సిల్ వేరు అనే కదా అర్థము. అలాగే ఫలానా రమేష్ అనేవాడు చనిపోయాడు అని అంటే, ప్రక్కనే ఆయన శవంగా మారి ఉంటే, ఆయన అనగా రమేష్ పోయాడు అంటే ఎటు పోయాడు? ఆయన ప్రక్కనే మార్పు చెంది శవంగా ఉన్నాడు కదా! అంటే, అదేమిటి రమేష్ యొక్క శవమిది. రమేష్ మాత్రము పోయాడు అంటాము. అంటే రమేష్ అనే జీవుడు వేరు. రమేష్ శవం (శరీరం) వేరు అనే కదా! అర్థము. అంటే భౌతికముగా కనిపించనిదేదో రమేష్ అనే శరీరము నుండి పోయింది, కనుకనే ఆయన శరీరంలో రసాయన నిష్పత్తులు, అణువులు అలాగే ఉన్నా ఆయన ఏమీ స్పందిచ లేకపోయాడు. దీనినిబట్టి అణుసహితం కానిదేదో వెళ్ళిపోయిందనే కదా! అర్థము. ఆ విధంగా వెళ్ళినది ఏదో, అదే జడ శరీరములో చేరితే, అదే జీవిగా మారుతుంది, ఆ కోణంలో సృష్ఠి రహస్యాన్ని నిర్వచించండి.

**టీవీ ఛానల్ అధినేతగారు :-** మీరిప్పుడు లాజికల్‌గా మాట్లాడుచున్నారు. అంతే అంటారా నరేంద్రగారు...

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** నేను లాజికల్‌గా మాట్లాడుచున్నానో లేదో ఆయనను ఎందుకు అడుగుతారు సరే! అలాగే మాట్లాడుచున్నాను. కానీ ఆ లాజిక్ మీకు అర్థమయితే చాలు.

**శ్రీ నరేంద్రదేవ్ గారు :-** అంటే భౌతికంగా కనిపించనిదేదో వెళ్ళి పోయిందనా మీ భావన.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** భౌతికంగా కనిపించకుండా అణిగి ఉన్న దానిని ఆత్మ అని స్వామివారు చెప్పిన దానిని నిర్వచించాము. కనుక అనగా శరీరములో ఉన్న జీవుడు అనే వాడే శరీరంలో అణిగి భౌతికంగా కనిపించ కుండా ఉన్నాడు, కనుక వాడిని జీవాత్మ అన్నాము. అంటే మనమందరం శరీరంలో తలలో ఒక్క దగ్గర అణిగి ఉండుటకు ఈ శరీరములోకి వచ్చాము కనుక మీరు, నేను అందరము జీవాత్మలం, కానీ శరీరములోనికి చేరి తలలో రవ్వంత ఉన్న మనం ఏమీ చేయలేము. కనుక పనులన్నీ మనతో అంటే మన శరీరముతో చేయగలిగేందుకు తోడుగా శక్తిగా, చైతన్యాన్ని ఇచ్చేదిగా ఉన్నది అక్షరుడు అనే రెండవ ఆత్మ, దానినే (Immortal Soul) అంటారు. ఇదియే మెదడు ఉన్న జీవులలోనూ, మెదడే లేని జీవులలో 'నేను' అనే కాన్షిస్‌నెస్ (Consciousness) వివేచనకు కారణం అదే. శవంలో జీవాత్మ మరియు ఆత్మ రెండూ పరమాణురహితం, కనుక మనము చూచుటకు అవకాశము లేకుండా బయటకు శరీరము నుండి వచ్చేస్తాయి, ఏ జీవిలోనైనా ఇదే జరుగుతుంది. అంతవరకు రసాయన సమ్మేళనాలే శరీరాలు అని అనుకుంటున్న మనకు నిజంగానే అవే మిగిలాయి, కానీ వాటిలో స్పందనలే కరువయ్యాయి. ఇదండీ శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులవారు తెలియజేసిన **"మరణ రహస్యం"** అనే గ్రంథములో బయట పెట్టిన నిగూఢ రహస్యం. దీనిని కొంత క్లుప్తంగా చెప్పగలిగాను. మీకింకా వివరము కావాలంటే "మరణ రహస్యం" అనే గ్రంథం ఇప్పుడే నా వద్ద ఉంది కనీసం చదివే ప్రయత్నం చేయండి.

**శ్రీ కిరణ్‌గారు :-** అంటే ఆధ్యాత్మికంగానే చావును నిర్వచించగలం గానీ సైన్స్ కోణం నుండి అంతగా వివరణ లేదు అని మీరు అంటారు అంతేనా?

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** అంతే కదండీ "ఆధ్యాత్మికత" అనే పద నిర్వచనమే

అది "ఆత్మను అధ్యయనం చేయటమే" ఆధ్యాత్మికం అంటారు. నేను ఈ నిర్వచనం మొట్టమొదట వినినది త్రైత సిద్ధాంత గ్రంథములలోనే, కనుకనే మనము ఐన్‌స్టీన్‌లాంటి వారి శరీరాలుగానీ, మొన్న మొన్న శ్రీ అబ్దుల్ కలామ్‌లాంటి వారి శరీరములుగానీ తిరిగి ఏ నిష్పత్తులు వారి శరీరాలలో తప్పిపోయాయో లేదా ప్రాణం అనేది పరమాణు సహితమే అయితే దానిని ఎక్కడో తెచ్చి పెట్టలేకపోయాం అంటే ప్రాణం అనేది భౌతికం కాదంటే, పరమాణురహితమైన జీవాత్మ. దానికి శక్తినిచ్చే రెండవ ఆత్మ రెండూ ఎవరి శరీరమునుండి వెళ్ళినా వారి శరీరం జఢమే అవుతుంది.

**టీవీ ఛానల్ అధినేతగారు :-** నరేంద్రగారు ఏమంటారు..

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** ఏమంటామండి అన్నీ ఆయనే మాట్లాడేస్తుంటే...

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** నేనేమీ మిమ్మల్ని మాట్లాడవద్దు అని అనటం లేదు కదా! ఇది చర్చా కార్యక్రమము. మీరూ చర్చించవచ్చు. ఇంతకమునుపే "లూయిపాస్టర్" అనే శాస్త్రవేత్త ఏమన్నారంటే "నిరంతరం కొనసాగుతున్న మన శాస్త్రపురోగతి, జీవం **అనాదిగా** ఉంది అనీ, జఢ పదార్థము **అనాది కాదనీ** శాస్త్రజ్ఞులు ముందు ముందు ఆలోచించేటట్లు చేయరనీ మీకేమిటి నమ్మకం" అని అన్నారు. అందుకే భగవద్గీతలో విభూతి యోగమున 8వ శ్లోకంలో **"అహం సర్వస్య ప్రభవో మత్తః స్సర్వం ప్రవర్తతే"** అని అన్నాడు శ్రీ కృష్ణుడు. "సమస్త భౌతిక, ఆధ్యాత్మిక ప్రపంచానికి నేనే కారణభూతుడను. సర్వం నా నుండే పుడుతూ ఉంది" అని దీని భావము. ఎందుకంటే భగవద్గీత ఒక పథ గ్రంథము. అంటే దేవుడు ఈ విధంగా ఉంటాడు అని చెప్పేందుకు మార్గమే భగవద్గీత. అందుకే పాశ్చాత్యులు సైతం దానిని చదువగలిగారు.

**టీవీ ఛానల్ అధినేతగారు :-** మనుష్యులు, జంతువులు, చెట్లు మరియు

ప్రాణములు లేవు అని భావిస్తున్న రాయి, గడియారం, బెంచ్‌లలో వ్యత్యాసం అణురహితమైనదేదో భావాన్ని వ్యక్తీకరించిన వాటిలో ఉందని మీ ఉద్దేశ్యం. భావాన్ని వ్యక్తీకరింపలేని రాయి, గడియారంలో లేవని అర్థము చేసు కోమంటారు.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** అంతే కదండీ! లేకపోతే ఈ రాళ్ళు, గడియారం బెంచ్‌లు కూడా కవిత్వాలు చెప్పేవి. మనలాగే వాదులాడేవి కూడా అందుకే చనిపోయిన శరీరాలు కాల్చితే వాటిలో ఉన్నవన్నీ అణువులే కనుక ఆ అణువులన్నీ శూన్యంలో కలిసిపోతే, ఒక బెంచీను కాల్చితే అందులో ఉండేవీ అణువులే కనుక అవీ శూన్యంలో కలిస్తే, ఇప్పుడు మీరు ఆ అణువులలో ఏవి శరీర అణువులో ఏవి బెంచ్ అణువులో ఏమీ పోల్చుకోలేము. ఎందుకంటే ప్రాథమికంగా అన్నీ జఢమే కనుక. అందుకే ఒక పేదవాడు ఒక కలెక్టర్ శవాలను కాల్చితే ప్రాథమికంగా వారి శరీరాలు తయారగుటకు కారణమైన అణువులుగా అవి శూన్యంలో కలిసిపోతే అందులో కలెక్టర్ అణువులేవో బీదవాడి అణువులేవో బహుశా ఎవరూ గుర్తుపట్టలేరు. ఎందుకంటే ప్రాథమికంగా అవి జఢమైనవి మరియు ఇప్పుడు కలెక్టర్ అనే జీవుడు, బీదవాడు అనే జీవుడు అణురహితమైనవారు (జీవాత్మలు) కనుక వారు మరలా ఒక జఢ శరీరములో శిశువుగా చేరి మరలా స్పందనలను ఆ శరీరాలలో కలుగజేయగలరు. అదే జన్మ అంటాము. ఇదంతా ఒక్కసారి అర్థము కాదు. కనుక (Beyond the Science) దీనిని గురించి తెలియాలంటే శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు వ్రాసిన "త్రైత సిద్ధాంత భగవద్గీత" ను చదవండి. మీకు అందులో సైన్స్ కోణం చాలా కనిపిస్తుంది.

**టీవీ ఛానల్ అధినేత గారు :-** మరి ఈరోజు (Test tube బేబీస్) పరీక్ష

నాళికా శిశువులను తయారు చేస్తున్నారు కదా! దానిని మనము ఏ విధంగా ఆధ్యాత్మిక కోణములో వివరించగలం.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** కానీ శుక్రకణం, అండకణం అనేవి ప్రాణం ఉన్న జీవులనుండి సేకరిస్తున్నారు అని ముందు మనము గుర్తు తెచ్చుకోవాలి. ప్రాథమికంగా శుక్రకణం, అండకణం జఢమైనవే. టెస్ట్‌ట్యూబులో మీరు కొంత విభజన జరిగిన తదుపరి మరలా స్త్రీ గర్భాశయమే గతి అవుతున్నది. ఇప్పుడు మీరు ఆ విధంగా అండాన్ని, శుక్రకణాన్ని కలిపి మీరు శవమైన స్త్రీ గర్భములో ప్రవేశపెట్టడములేదు అనే విషయాన్ని ఎరుకలో ఉంచుకోండి. బ్రతికున్న స్త్రీ గర్భాశయమే, అంటే పరమాణురహితమైన **ఆత్మచైతన్యం ఉన్న శరీరములోనే** ప్రవేశ పెట్టగలిగినప్పుడు, పరీక్ష నాళికలో సాధించింది ఎంతటి విజయమో మీరే ఆలోచించండి. అలా కాకుంటే పరీక్షనాళికలోనే మీరు తొమ్మిది నెలల కాలం శరీరాన్ని తయారు చేయించి ఆ శిశువును పుట్టించి, ఆ శిశువులో చైతన్యం కలిగించటం జరగాలంటే అది అసాధ్యమైన పని అని మీరే చెప్తున్నప్పుడు (missing link) ఏదో 'అదృశ్య లంకె' ఉంది అని మీరు పరోక్షంగా అంగీకరించినట్లే కదా!

**టీవీ ఛానల్ అధినేత గారు :-** నరేంద్రగారు... ఈయన చెప్పిన దాంట్లో వాస్తవ శాతం ఎక్కువ ఉన్నట్లు నాకు అనిపిస్తున్నది దానికి మీ స్పందన ఏమిటి?

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** ఇక్కడ వాస్తవ శాతం ఎంత ఉందనేది కాదు ముఖ్యం సార్... ఒక సూదిని క్రిందకు జారవిడిస్తే వెంటనే క్రింద పడుతుంది. అంతకంటే ఎన్నోరెట్లు బరువున్న కాకి మాత్రం పైకి ఎగురగలుగుచున్నది. ఈ ఎగురుటకు గల మూల కారణాన్ని మనము గ్రహించాలి.

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** గురుత్వాకర్షణ శక్తిని అధిగమించే శక్తి జీవులకు ఉంటుంది, పక్షులకు  ఆ శక్తి ఉంది.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** మేమూ అదే అంటున్నాము సార్.  గురుత్వాకర్షణను అధిగమించే శక్తిని మనం నిర్వచించలేము కదా! సూదికి, కాకికి అదే వ్యత్యాసం మీరు గ్రహించండి.  "గురుత్వాకర్షణ శక్తి గురించి మనము ఎంతైనా వివరించగలము గానీ అసలు గురుత్వాకర్షణ శక్తి ఎందుకు ఉండాలి? దానికి ప్రధాన కారణం ఏది? అనే ప్రశ్న మాత్రము ఇంకా ప్రశ్నగానే మిగిలిపోయింది" అని శ్రీ అబ్దుల్‌కలామ్ గారు అన్నారు.

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** ఆ ప్రశ్నకు తరువాత జవాబు చెప్పగలం అని ఎందుకు  అనుకోకూడదు?

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** ఇదెలా ఉంది అంటే "నేను నడవడానికి ప్రయత్నం చేస్తున్నాను" అని అన్నట్లుంది.

**శ్రీ వెంగళంగారు :-** మీ సిద్ధాంతంలో ఏదో జవాబు ఉందని చెప్పి మీ మాటలతో ఈ ప్రోగ్రామ్‌ను చూస్తున్న ప్రేక్షకులును సందిగ్ధంలో పెట్టేస్తున్నారు.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** ప్రేక్షకులలో ఉన్న తొందరకంటే మీలోనే ఎక్కువ తొందర కనిపిస్తున్నది.  త్రైత సిద్ధాంతములో ఏమి చెప్పారా అని తెలుసుకు నేందుకు.  ఆ కుతూహలమే మా గురువుగారికి ఇష్టం.

**టీవీ ఛానల్ అధినేతగారు :-** మనకిచ్చిన సమయం కావస్తున్నది కనుక మీరు ఏది చెప్పాలనుకున్నారో కొంత క్లుప్తంగా చెప్పండి.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** సమయమును అందరం గౌరవించాలి.  కాలమే దేవుడు కనుక అందుకే "కాలోస్మి" అని భగవద్గీతలో చెప్పారు.  మా గురువుగారు (మీరూ అంగీకరిస్తే) మనందరి గురువుగారు అయిన **శ్రీశ్రీశ్రీ**

**ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల** వారు **"త్రైత సిద్ధాంతం"** అనే పేరుతో 1978వ సంవత్సరము నుండి ఇటు సైన్సును ఆధ్యాత్మికతను కలిపి విజ్ఞాన సహితంగా చెప్తున్నా, అందరూ ఆ విషయాలను సామాన్యమైనవిగా లెక్కిస్తూ దేవుడు, జీవుడు అనే ఏదో చెప్పి ఉంటారులే అని ఆయన వ్రాసిన గ్రంథాలను చదవని వారు కొందరైతే, గ్రంథపు టైటిల్స్ చూసి వదిలివేసే వారు మరికొందరు. చదివితే కదా! దేవుడున్నాడని ఈయన కూడా చెప్తున్నాడు అని తెలిసేది. తద్వారా ఆస్తికులకు దేవుడు ఎటువంటివాడు అని, నాస్తికులకు దేవుడున్నాడని తెలిసేది. ముందు ఆయన వ్రాసిన గ్రంథాలను ఎవరైనా విమర్శనాత్మకంగానైనా చదవండి మీకే తెలుస్తుంది.

**శ్రీ వెంగళం గారు :-** మరీ ఇంత ఉపోద్ఘాతం అవసరమా!

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** ఒక వ్యక్తి చెప్పిన విషయాలు వినాలంటే ఆయన గురించి కొంతైనా ముందు తెలియాలి కదా! ఆయన వ్రాసి అందించిన **"ప్రబోధ"** అనే గ్రంథములో ఉన్న దానిని చూసినట్లైన ఈ విధంగా ఉంది.

ప్రకృతి అనగా ప్రముఖముగా చేయబడినది అని అర్థము. ఇంకొకటి కంటికి కనిపించునది అని అర్థము. స్థావర జంగమ రూపముయై ఉన్నదంతా ప్రకృతే. ప్రకృతిని రెండుగా చెప్పవచ్చు ఒకటి చర ప్రకృతి రెండు అచర ప్రకృతి. వీటినే చేతన, అచేతన ప్రకృతులు అని కూడా అందురు.

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** క్షమించాలి అంతరాయం కల్గిస్తున్నందుకు నేను మిమ్మల్ని ఓ ప్రశ్న అడగటం మరచితిని. అడగమంటారా?

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** అడగండి. మా గురువుగారు ఏది సమాధానం చెప్పిస్తే అదే చెప్పగలం, అంతే తప్ప నేను నిమిత్త మాత్రుడునే!

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** అంటే నేను వేసే ప్రశ్న కూడా మీ గురుదేవుల ప్రేరణే అంటారా?

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** అది మీ విశ్వాసం మీద ఆధారపడి ఉంటుంది.

**టీవీ ఛానల్ అధినేతగారు :-** ప్రశ్న అడగండి నరేంద్రగారు.

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** 1953లో స్టాన్లీ మిల్లర్, హెరాల్డ్‌మురే అనే ఇద్దరు సైంటిస్టులు, ఒక ప్రయోగాన్ని చేసి, మన శరీరములో ప్రాథమికంగా ఏర్పడినవి అని అంటున్న అమైనో ఆమ్లాలను (Amino Acids) సృష్ఠించారు. దానిలో ఆయన $H_2O$ (నీటిని) + CH4 (మీథేన్) + $NH_3$ (అమోనియా) మొదలగునవి కలిపి, దానికి ఆయన విద్యుత్‌శ్చక్తిని పెట్టి, జీవుల పుట్టుక జరుగక ముందు ఉన్న వాతావరణాన్ని ఊహించి, నీటిని విద్యుత్‌తో వేడెక్కించి, ఆవిరిగా చేసి ప్రక్కనే ఉన్న ప్లాస్క్‌లోకి పంపించగానే, ఆ ప్లాస్క్‌లో ఉన్న రసాయనాలు కలిసి అమైనో ఆమ్లాలు తయారయి ఇలాగే జీవుల ఆవిర్భావం జరిగింది అని ఆయన చెప్పారు. దీనికి మీరేమంటారు?

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** మీరు మరలా మొదటికే వచ్చారంటాను. ఎందుకంటే ఆయన తయారు చేసింది జఢపదార్థాన్నే తప్ప జీవ పదార్థం కాదు. అదియునూ గాక మిల్లర్‌గారు చేసిన ప్రయోగంలో కూడా లోపాలున్నట్లు చాలామంది శాస్త్రవేత్తలే చెప్పారు. ఎందుకంటే సృష్ఠికి ముందు ($CO_2$) (కార్బన్‌డై ఆక్సైడ్+నైట్రోజన్) అనేవి ఉన్నాయి తప్ప మిగతావి ఏమీ లేవు అని చెప్పే (David Dreamer) గారి సిద్ధాంతం ప్రకారం శ్రీ మిల్లర్‌గారు చెప్పిన మీథేన్, అమ్మోనియాలాంటి సంక్లిష్ట పదార్థాలే లేవు కనుక ఆ సిద్ధాంతం తప్పు అనేవారూ ఉన్నారు. అందుకే "MASSIMOPIOGLIUCCI" అనే శాస్త్రవేత్త ఏమన్నారంటే జీవము (ప్రాణము) ఏ విధంగా ఆవిర్భవించింది అనే దానికి ఒక్క 'క్లూ' కూడా యధార్థంగా మనవద్ద లేదు.

(It has to be true that we really dont have a clue how life originated on Earth by Natural Mass)

ఇంకా Gregg Easter Brooke అనే శాస్త్రవేత్త ఏమంటున్నారంటే "జఢపదార్థములనుండి, జీవ పదార్థములు, జీవులు ఏ విధంగా ఆవిర్భ వించాయో అనే విషయము ఎవరికీ తెలియదు. మొట్టమొదటి జీవి ఏ విధంగా క్రోడీకరించబడిందో అని తెలుసుకొనుటకు ప్రకృతి ఏ విధమైన పరోక్ష సలహాను ఉంచలేదు. ఏదైనా ఆ విషయంలో సంక్లిష్టత పెరిగింది" అని అన్నారు దానికి ఆంగ్లంలో ఇట్లా ఉంది.

(What create life out of the inanimate compouds, that make up living things no one knows, how were the first organism assembled? Nature has not given us the slightest hint, if anything the Mystery has deepened overtime)

**టీవీ ఛానల్ అధినేత :-** చేతన, అచేతన ప్రకృతుల వద్ద ఆపి ఇటువచ్చేసారు వాటిని చెప్పకుండా.

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** అవును. ఇందాక చెప్పినదాంట్లో చేతన ప్రకృతి మరియు ఆచేతన ప్రకృతుల గూర్చి చెప్పుకున్నాము. అవి వేటితో తయారయ్యాయో శ్రీ స్వామివారు వాక్యాలలోనే ఏముందంటే చెప్పుటకు వ్రాయుటకు అందని పరమాత్మనుండి మొదట ఆకాశము, గాలి, అగ్ని, నీరు, భూమి అను ఐదు శక్తి నిర్ముక్తములైన భాగములు బయల్పడినవి. తరువాత ఆకాశము రెండు భాగములైనది. అందు మొదటి భాగము సగం వరకు అర్ధగోళాకృతిలో పైన కన్పించుచునే ఉన్నది. గాలియు రెండు భాగములు అయినది కదా! అందు మొదటి భాగము సగము భూమి మొదలుకుని పైకి కొంతవరకు వ్యాపించి ఉన్నది. అగ్నియు రెండు భాగము లైనది కదా! అందు మొదటి భాగము సూర్యుని మొదలుకుని భూమి వరకు

వ్యాపించి ఉన్నది. నీరు రెండు భాగములైనది కదా! అందు మొదటి సగ భాగము భూభాగములో సముద్రములో ఉండనే ఉన్నది. భూమి రెండు భాగములందు సగ భాగము మీదనే మనం నివసించుచున్నాము.

ఈ విధముగా ఆకాశం, గాలి, అగ్ని, నీరు, భూమి వలన ప్రపంచం ఏర్పడింది. 'ప్ర' అనగా 'ప్రముఖమైనది', 'పుట్టునది' అనే అర్థము తీసుకుంటే 'పంచం' అనగా అయిదు, అనగా ఆకాశం, గాలి, అగ్ని, నీరు, భూమి అని అందుకే మనము ప్రపంచము=ప్ర+పంచము అని అర్థము చెప్పుకోవాల్సి ఉంటుంది. దీనినే అచర ప్రకృతి అంటారు. ఇక చర ప్రకృతి ఎట్లు ఏర్పడింది అనిన ఆకాశము, గాలి, అగ్ని, నీరు, భూమి యొక్క రెండవ భాగమైన సగ భాగములు ఉన్నవి కదా! అవి ఒక్కొక్కటి ఐదు భాగములుగా చీలిపోయినవి. ఇట్లు చీలిపోయి మొత్తము ఇరువై అయిదు (25) భాగములు అయినవి"

అందుకే **"ఆత్మలింగార్థము"** అనే గ్రంథములో ప్రముఖ వ్యక్తి ఒకరు వ్రాసిన పద్యాలకు అర్థాన్ని చెప్తూ శ్రీ యోగీశ్వరుల వారు ఏమన్నారంటే...

పంచతత్త్వములు పంచీకరించక
మంచి యతుల మన్న మాటలన్న
కుంచమందు గజము గ్రుడ్డు పెట్టిన విధంబు
అఖిల జీవసంగ ఆత్మలింగ

అంటే పంచభూతాలు శరీరములో ఎలా విభజించబడినవో తెలియక పోతే జ్ఞానులెలా అగుదురు, ఏనుగు కుంచమందు గ్రుడ్డు పెట్టుట ఎంత అబద్ధమో అలాగే శరీర అవయవముల వివరములు తెలియనివారిని జ్ఞాని అనుట కూడా అంతే అబద్ధమగును అని ఒక ప్రముఖుడు వ్రాసిన

పద్యానికి మా గురుదేవులు చెప్పిన చెప్పబోతున్న వివరణ సరిపోతున్నది కదా!

**టీవీ ఛానల్ అధినేతగారు :-** మీరు చాలా విషయాలు సేకరించినట్లున్నారు.

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** మీరు నన్నేమీ పొగడవద్దండి "పొగడ్త పన్నీరు వంటిది" అని పెద్దలంటారు.

25 భాగములుగా చీలిపోయిన సగభాగములైనవి ఏమయ్యాయో శ్రీ స్వామివారు మాటలలోనే...

| | | |
|---|---|---|
| రెండవ సగ భాగమైన ఆకాశం | .......... | 5 భాగములు |
| రెండవ సగ భాగమైన గాలి | .......... | 5 భాగములు |
| రెండవ సగ భాగమైన అగ్ని | .......... | 5 భాగములు |
| రెండవ సగ భాగమైన నీరు | .......... | 5 భాగములు |
| రెండవ సగ భాగమైన భూమి | .......... | 5 భాగములు |

ఈ ఇరువది ఐదు భాగములు ఒక దానితో ఒకటి కలిసి జీవ శరీరములు ఏర్పడినవి. అది ఏ విధంగా అంటే

| | | |
|---|---|---|
| ఆకాశం మొదటి భాగం 1+ పరమాత్మ అంశం | = | జీవుడు |
| ఆకాశం మొదటి భాగం 1+ గాలిలోని 1వ భాగం | = | మనస్సు |
| ఆకాశం మొదటి భాగం 1+ అగ్నిలోని 1వ భాగం | = | బుద్ధి |
| ఆకాశం మొదటి భాగం 1+ నీరులోని 1వ భాగం | = | చిత్తము |
| ఆకాశం మొదటి భాగం 1+ భూమిలోని 1వ భాగం | = | అహము |

జీవుడు, మనస్సు, బుద్ధి, చిత్తము, అహము అను ఐదు ఆకాశము యొక్క మొదటి భాగము ద్వారా పుట్టినవని గుర్తుంచుకోవలెను.

గాలి రెండవ భాగము + పరమాత్మ అంశం = వ్యానవాయువు

గాలి రెండవ భాగము + ఆకాశ రెండవ భాగము = సమానవాయువు

గాలి రెండవ భాగము + అగ్ని రెండవ భాగము = ఉదానవాయువు

గాలి రెండవ భాగము + నీరు రెండవ భాగము = ప్రాణవాయువు

గాలి రెండవ భాగము + భూమి రెండవ భాగము = అపానవాయువు

వ్యాన, సమాన, ఉదాన, ప్రాణ, అపాన వాయువులు ఐదు గాలి యొక్క రెండవ భాగమునుండి పుట్టినవని తెలియవలెను.

అగ్నిలోని మూడవ భాగము + పరమాత్మ అంశ = కన్నులు

అగ్నిలోని మూడవ భాగము + ఆకాశం మూడవ భాగం = చెవులు

అగ్నిలోని మూడవ భాగము + గాలి మూడవ భాగం = చర్మము

అగ్నిలోని మూడవ భాగము + నీరు మూడవ భాగం = నాలుక

అగ్నిలోని మూడవ భాగము + భూమి మూడవ భాగం = ముక్కు

కన్ను, చెవి, చర్మము, నాలుక, ముక్కు అనబడు విషయ సేకరణ భాగాలు ఐదు అగ్ని మూడవ భాగమునుండి పుట్టినవని జ్ఞప్తికి పెట్టుకోవలెను.

నీటిలోని నాల్గవ భాగము + పరమాత్మ అంశ = రసము (రుచి)

నీటిలోని నాల్గవ భాగము + ఆకాశం నాల్గవ భాగం = శబ్దము (వినికిడి)

నీటిలోని నాల్గవ భాగము + గాలి నాల్గవ భాగం = స్పర్శ

నీటిలోని నాల్గవ భాగము + అగ్ని నాల్గవ భాగం = రూపము (చూపు)

నీటిలోని నాల్గవ భాగము + భూమి నాల్గవ భాగం = గంధము (వాసన)

రుచి, శబ్దము, స్పర్శ, రూపము, గంధము (వాసన) అను విషయ కూడలులు ఐదు నీటి నాల్గవ భాగమునుండి పుట్టినవని మరువకూడదు.

**భూమి ఐదవ భాగము + పరమాత్మ అంశ = గుదము**
**భూమి ఐదవ భాగము + ఆకాశ ఐదవ భాగం = నోరు**
**భూమి ఐదవ భాగము + గాలి ఐదవ భాగం = చేతులు**
**భూమి ఐదవ భాగము + అగ్ని ఐదవ భాగం = పాదములు**
**భూమి ఐదవ భాగము + నీటి ఐదవ భాగం = లింగము (స్త్రీ లేదా పురుష)**

గుదము, నోరు, చేతులు, పాదములు, స్త్రీలకైతే యోని, పురుషులకైతే లింగము. భూమియొక్క ఐదవ భాగముచేత తయారైనవని గుర్తుంచు కోవలెను.

ఈ విధముగా సగ భాగములుగా మిగిలిపోయిన ఐదు శక్తులు మొత్తము 25 భాగములై, ఒకదానితో ఒకటి కలిసి ప్రపంచములో జీవరూప శరీరములై సంచరించజొచ్చెను. దీనినే చర ప్రకృతి అనియూ, చేతన ప్రకృతి అనియూ అందురు, దీనినే జగతి అన్నారు.

భగవద్గీతయందు విజ్ఞానయోగములో పరమాత్మ ఏమి చెప్పుచున్నా డనగా! **"జీవరాసుల యొక్క చావు పుట్టుకలను ఈ చేతన, అచేతన ప్రకృతులు చేయించుచుండును, నేను కారణభూతునిగా మాత్రము నిలిచి ఉందును"** అన్న మాటలు పై విభజన సరిపోయింది కదా!

కనుక వివేచన లేదా (Consciousness) కల్గుటకు ఇవన్నీ అవసరమే. శరీర ధర్మశాస్త్రములో శరీర భాగాలు చూపించగలం గానీ, మనస్సు, బుద్ధి, చిత్తములాంటి వివేచన భాగాలను చూపించలేము గానీ అవి ఉన్నట్లు మన మాటలలోనే ఆ పదాలు దొర్లుతుంటాయి.

**శ్రీ నరేంద్రదేవ్‌గారు :-** మీరు చెప్తున్న మూడు ఆత్మల విభజన ఇతర మత గ్రంథాలలో ఏమైనా ఉందంటారా?

**శ్రీ త్రైత ప్రకాశ్‌గారు :-** ముఖ్యంగా నేను చెప్పేదేమంటే మూడు ఆత్మల విషయం తెలియజేసింది నేను మాత్రము కాదు. ఆ గొప్పతనము మనందరి

గురువు శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారికే చెల్లును. ఇక ఇతర మత గ్రంథములన్నారు. నిజంగా అవన్నీ పథ గ్రంథములు. దేవుని వద్దకు చేరే త్రోవను చూపే సాధనాలుగా వాటిని పథ గ్రంథములనే అనాలి. అయిననూ మీరు అడిగారు కనుక ఇటు భగవద్గీతలో, ఖురాన్ గ్రంథములో అలాగే బైబిల్ గ్రంథములో కూడా ఈ మూడు ఆత్మల రహస్యమును బయట పెట్టినవారు ఈ విశ్వములోనే త్రిమత ఏకైక గురువు శ్రీ ఆచార్య ప్రబోధా నంద యోగీశ్వరులే అని మనందరి అభిప్రాయం కావాలనేది నా ఆకాంక్ష... అందుకే ఆయన బయల్పరిచిన విషయాలను చూస్తే ముందుగా భగవద్గీతలో పురుషోత్తమ ప్రాప్తియోగంలో 16,17 శ్లోకాలలో అన్నది అదేమంటే క్షరుడు, అక్షరుడు, పురుషోత్తముడనే మూడు అత్మల విభజన ఉంది. ఆ శ్లోకాలను మీరే చూడండి.

*శ్లో॥ ద్వావిమౌ పురుషౌలోకే క్షర అక్షర యేవచ ।*
*క్షర సర్వాణి భూతాని కూటస్థో అక్షర ఉచ్యతే ॥*

శరీరము అనే లోకంలో ఇద్దరు పురుషులున్నారు వారు క్షరుడు మరియు అక్షరుడు. క్షరుడు అనగా జీవాత్మ వాడికి తోడుగా ఎప్పటికీ నశించక శరీరంలో చైతన్యం కలిగించే అక్షరుడిగా, క్షరుడు అనే జీవునితో కలసి కూటస్థంగా ఉన్నాడు అని అర్థం. ఇచ్చట శరీరాలు ఆడైనా, మగైనా జీవుడు లేదా జీవాత్మ అనేవాడు దేవుడునుండి వెలువడ్డవారే కనుక, దేవుడు పురుషుడు, ఈ ప్రకృతి అంతా స్త్రీ కనుక పురుషుడైన దేవుడు నుండే జీవుడు జీవాత్మ వచ్చింది కనుక శరీరాలు ఆడైనా, మగైనా అందులో ఉండే వాడు పురుషవాచకంగానే జీవుడు అంటున్నామని గుర్తుంచుకోగలరు.

ఇక మూడవ వాడు వీరిద్దరికీ పరంగా ఉంటూ ప్రాణం ఉన్న, ప్రాణంలేని పదార్థాలలో కూడా ఉంటాడు దానినే (Absolute soul) పరమాత్మ

అని దానిని అంటాం. ఆయన అంతటా ఆవరించి సాక్షీ భూతుడుగా మాత్రమే ఉంటాడు.

*శ్లో॥ ఉత్తమం పురుషస్త్వన్య: పరమాత్మేత్యు దాహృత: ।*
*యో లోకత్రయ మా విశ్య బిభర్త్య వ్యయ ఈశ్వర ః ॥*

ఈ ఇద్దరు పురుషులకంటే వేరొక పురుషుడు కూడా ఉన్నాడు వాడినే పరమాత్మ అని అనవచ్చును. ఈ పురుషుడు జఢపదార్థములలోనూ, అన్ని ప్రాణులలో కూడా సాక్షీ భూతంగా ఉన్నాడు. ఇచ్చట ముగ్గురు పురుషుల వివరం సరిపోయిందికదా. అలాగే ఖురన్ గ్రంథంలో 50వ సురా–21వ వాక్యములో (ఆయత్‌లో)

"ప్రతీ వ్యక్తి (ప్రతీ ప్రాణి) త్రోలేవాడితో, సాక్ష్యమిచ్చేవాడితో సహా వస్తాడు" అని ఉంది.

| | | |
|---|---|---|
| ప్రతీవ్యక్తి | = జీవాత్మ | = క్షరుడు |
| త్రోలేవాడు | = ఆత్మ | = అక్షరుడు |
| సాక్ష్యమిచ్చేవాడు | = పరమాత్మ | = పురుషోత్తముడు |

పై వాక్యంలో ముగ్గురు అనే మాటే ఉన్నట్లే కదా. ఇక బైబిల్ గ్రంథంలో మత్తయి సువార్త – 28వ అధ్యాయంలో 19వ వచనములో

కుమారుడు, తండ్రి, పరిశుద్ధాత్మ అనే విభజన కలదు.

| **బైబిల్** | | **భగవద్గీత** | **ఖురాన్** | ఆంగ్ల అనువాదం |
|---|---|---|---|---|
| కుమారుడు = | జీవాత్మ = | క్షరుడు = | ప్రతీవ్యక్తి = | Mortal Soul |
| తండ్రి = | ఆత్మ = | అక్షరుడు = | త్రోలేవాడు = | Immortal Soul |
| పరిశుద్ధాత్మ = | పరమాత్మ = | పురుషోత్తముడు = | సాక్ష్యమిచ్చేవాడు = | Absolute Soul |

ఈ విధంగా మూడు మత గ్రంథములలో ఒకే సమాచారం ఉండటం కూడా దయచేసి యాదృచ్ఛికంగా అని మాత్రం అనకండి. ఇప్పుడు చెప్పండి "త్రైత సిద్ధాంతం" "మూడు ఆత్మల సిద్ధాంతం" శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు కల్పించి చెప్పారంటారా! ఎందుకంటే, పై గ్రంథములన్నీ పురాతన గ్రంథాలు కనుక ఆయన నివురు గప్పినట్లుగా ఉన్న మూడు ఆత్మల సిద్ధాంతాన్ని అందరూ గ్రహించలేని స్థితిలో ఆయన వెలికితీసి చెప్తే సంతోషించాలి అనేది నా అభిప్రాయం.

**టీ.వీ. ఛానల్ అధినేత గారు :-** చాలా మంచి చర్చ ఈ రోజు జరిగింది. అయితే త్రైత సిద్ధాంతమును బయటకు ప్రకటించిన స్వామివారి గ్రంథములు చదవాలంటే ఎక్కడ లభ్యమవుతాయి?

**శ్రీ త్రైత ప్రకాశ్ గారు :-** మీకు వాటిపైన శ్రద్ధ కలిగితే చాలు ఎలాగైనా లభ్యమవుతాయి. ఇక ఇంటర్‌నెట్‌లో www.thraithashakam.org వెబ్‌సైట్‌లో మీకు అన్ని గ్రంథాలు సుమారు 73 గ్రంథాలు లభ్యమవుతాయి. ఇప్పుడు చర్చలో జరిగింది ఆయన చెప్పిన రహస్యాలలో రూపాయికి 5పైసల వంతు మాత్రమే చర్చించాము. కనుక ఈ ప్రోగ్రామ్‌ను చూస్తున్న ప్రేక్షకులు పై website లో కొన్ని గ్రంథాలు చదవండి. దానిలో మీకు దగ్గరగా లభ్యమయ్యే Postal Address లు కూడా కలవు.

"శ్రద్ధావాన్ లభతే జ్ఞానమ్"

**టీ.వీ. ఛానల్ అధినేత గారు :-** ఇంతటితో ఈ చర్చను సమాప్తం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులందరికీ కూడా మా స్పెక్ట్రమ్ టీ.వీ. ఛానల్ తరుపున ధన్యవాదాలు తెలుపుచున్నాము.. నమస్కారం...

**సమాప్తం**

# ఓం శ్రీ గురువే నమః

# 2. గర్భస్థ శిశువుకు ప్రాణం ఉందా?

(పరిశోధకులకు ప్రస్థానం వంటిది.)

సైన్స్ విద్యార్థులు కొందరు వారి సందేహాలను తీర్చుకొనుటకై ఒక మాష్టారు (ఉపాధ్యాయుడు) దగ్గరకు వచ్చి వారి ప్రశ్నలతో ఈ చర్చ ప్రారంభమైనట్లుగా ఈ అంశాన్ని ప్రారంభిస్తున్నాను. ఇందులో ఉన్న విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని పాత్రలు కల్పితములు. ఎవరినీ కించపరచాలని గానీ, విమర్శించాలని గానీ నా ఉద్దేశ్యంకాదు అని విజ్ఞప్తి.

అయితే ఈ చర్చా రూపకమునకు వేదిక మాత్రం శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి సంచలనాత్మక జ్ఞాన గ్రంథము **"జనన మరణ సిద్ధాంతము"** వాటిని పాఠకులు పరిశోధనాత్మకంగా చదవాలని నా శుభ ఆకాంక్ష. అయితే ఆ గ్రంథాన్ని చదివిన పాఠకులకు పరిశోధనాత్మకంగా అంశాలు ఉన్నవని తెలుసు, దానికి కొంత చర్చారూపకంగా విశ్లేషించి క్రొత్త పాఠకులకు తెలియజేయాలనుకుంటున్నాను. ఆ విధంగా ఆలోచన కలిగించింది శ్రీ యోగీశ్వరులే అనే విశ్వాసంతో ప్రారంభిస్తున్నాను.

**ఉపాధ్యాయుడు :-** (తనలో తాను) ఈ రోజు విద్యార్థులకు తెలియ జేయాల్సిన అంశాలు ఈ **"జనన మరణ సిద్ధాంతము"** అనే గ్రంథంలో ఉన్నాయి కనుక "పిండాభివృద్ధి వ్యవస్థ అనే ఈ పాఠంతో అదనపు సమాచారం చెప్పే ప్రయత్నం చేద్దాం.

**విద్యార్థులు :-** నమస్కారం మాస్టారూ!

**ఉపాధ్యాయుడు :-** మీ అందరికీ అభినందనలు... కూర్చోండి.

**విద్యార్థులు :-** మాస్టారు! ఈ రోజు 'పిండాభివృద్ధి వ్యవస్థ' అనే పాఠాన్ని ప్రారంభిస్తారా అండి!

**ఉపాధ్యాయుడు :-** అవును! ప్రియ విద్యార్థులారా! అయితే ఈ పాఠంలో విన్నదే అన్నదే కాకుండా వీటితో పాటు ఆ పాఠానికి సంచలనాత్మక విషయాలు జోడించి మరీ చెప్పుకుందాం.

**విద్యార్థులు :-** అలాగే మాస్టారూ!

**ఉపాధ్యాయుడు :-** మొదటిగా ఈ పాఠాన్ని గురించి గత తరగతులలో అనగా ఇంటర్మీడియట్ తరగతులలో పిండములు వివిధ జంతువులలో ఏ విధంగా అభివృద్ధి చెందుతాయి అనే విషయాన్ని తెలుసుకునే ఉంటారు. అయితే ఏ దశలోనైనా ఆ పిండాలకు అనగా గర్భస్థ శిశువులకు ప్రాణం లేదు అనే విషయం క్రొత్త అంశంగా ఈ డిగ్రీ స్థాయిలో నేర్చుకోవాల్సి ఉంటుంది. అయితే మీ పుస్తకాలలో గర్భస్థ శిశువుకి ప్రాణం ఉందని పాఠంగా ఉంది. కానీ పరిశోధనాత్మకంగా ఒక స్వామీజీ వ్రాసిన విషయాన్ని పరిశీలిస్తే "గర్భస్థ శివువుకు ప్రాణం లేదు" అనే విషయం నిజమే అని తెలుస్తుంది.

**మొదటి విద్యార్థి :-** అదేమిటి మాస్టర్ గారూ, గర్భస్థశిశువుకు ప్రాణం లేదంటారా అది కొంత ఆశ్చర్యంగా ఉందే! అయితే మరి ఆ శిశువుకి ప్రాణం ఎప్పుడు వస్తుంది!

**ఉపాధ్యాయుడు :-** ఆ విషయమే మనం అందరం తెలుసుకోవాలి అందుకు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు రచించిన **'జనన మరణ సిద్ధాంతము'** అనే గ్రంథమే అధారము.

**రెండవ విద్యార్థి :-** మాస్టర్ గారు, మీరు నన్ను క్షమించాలి. మన సైన్స్ పాఠానికి ఒక స్వామీజీ అభిప్రాయాన్ని అంగీకరించడం వైజ్ఞానికం అవుతుందంటారా?

**మూడవ విద్యార్థి:-** అలా ఎందుకు అనుకుంటావురా? స్వామీజీ అయితే సైన్స్‌కి సంబంధించిన కోణాన్ని ఆధ్యాత్మికతకు జోడించి చెప్పకూడదని మినహాయింపు ఉందా? ఉంటే ఎవరు ఇచ్చారు? అయినా, చెప్పే విషయం ఎవరు చెప్పారనేది కాదు మనం చూడాల్సింది. చెప్పే విషయానికి శాస్త్రబద్దత ఉందా లేదనేది విజ్ఞులగువారు చూడాలి. అంటే వ్యక్తి, వ్యక్తి వేషభాషలు చూసే అవసరం ఉండకూడదు. ఏదో సినిమాలో హీరో మహేష్‌బాబు డైలాగ్‌లు చెప్తారు "ఎప్పుడు వచ్చామన్నది కాదు అన్నయ్యా! బుల్లెట్ దిగిందా లేదా అన్నదే ముఖ్యం" అన్నట్లు, ఇలా అన్నందుకు క్షమించండి సార్, అలవాటులో పొరపాటు.

**నాల్గవ విద్యార్థి :-** ఇవన్నీ ఎక్కడ చదివావురా?

**మూడవ విద్యార్థి :-** ఇవన్నీ తెలుసుకోవటానికి ఏ పుస్తకాలు చదవనక్కరలేదు మనందరికీ వివేకం ఉంది కదా! దానికి పని కల్పిస్తే ఎవరైనా ఈ విధంగా చెప్తారు. అంతే కదండీ మాష్టారు గారూ...

**ఉపాధ్యాయుడు :-** అవునోయ్! నువ్వు చెప్పినది వాస్తవము, శ్రీ ప్రబోధానంద యోగీశ్వరులు వారు ఆ విషయాన్ని శాస్త్రబద్దంగా వివరించారు అదియునూ గాక అతనేదో గుర్తింపు కొరకు చెప్పిన విషయం అసలు కాదు, కల్పించిన విషయమూ కాదు. పాశ్చాత్యులే ఇందులో అసామాన్య విషయాలున్నాయి అని గుర్తు పెట్టి, చెప్పిన బ్రహ్మవిద్యా శాస్త్రమైన భగవద్గీతలో ఉన్న శ్లోకాన్ని ఆధారం చేసుకుని చెప్పిన విషయమే "గర్భస్థ శిశువుకు ప్రాణం లేదు" అనే విషయం.

**నాల్గవ విద్యార్థి :-** అదేమిటి మాస్టారుగారూ, భగవద్గీత శ్లోకంలో అంటున్నారు. అది ఏ శ్లోకం, శ్రీ స్వామి వారు ఆ శ్లోకంలో ఆ విషయం ఉందని ఏ విధంగా గుర్తించగలిగారు.

**ఉపాధ్యాయుడు :-** ఏ విధంగా కనిపెట్టి చెప్పారు అనే విషయం ఆయన వ్రాసిన గ్రంథాలు చదివితేగానీ అర్థము కాదు. అయినా ఆ విషయం గురించి త్వరలో నీవు తెలుసుకునే అవకాశం, శ్రద్ధ కల్గాలని ఆశిస్తున్నాను. అయితే ఇప్పటికి నీప్రశ్నకు జవాబు అయితే నేను చెప్పలేను గానీ శ్రీ స్వామివారు ఒక గ్రంథములో వ్రాసిన అంశాన్ని ప్రస్తావిస్తాను. దానిలో నీకు జవాబు దొరికేదారి ఉంది.

**విద్యార్థులు :-** అదేదో త్వరగా చెప్పండి మాస్టర్ గారు.

**ఉపాధ్యాయుడు :-** అయితే వినండి "తెలిసి ఉన్నదానిని తెలియకుండా మరచిపోవుట అందరి వంతైతే, ఆ తెలియని దానిని తెలుపుట ఒక్కని వంతు"

**నాల్గవ విద్యార్థి :-** బాగుంది సార్, అంటే భగవద్గీతలో గర్భస్థ శిశువుకు ప్రాణం లేదనే విషయం నిగూఢంగా ఉందన్న మాట.

**ఉపాధ్యాయుడు :-** అంతేకదా మరి! అందుకే శ్రీ స్వామి వారు వ్రాసిన అంశాలు శాస్త్రవేత్తలు ఈ పరిశోధనాంశంగా ఎంచుకుంటే, దేవుడు పెట్టిన హద్దు అర్థమవుతుంది. దానినే గీత, అదియే "భగవద్గీత" అని చివరకు అర్థమవగలదు. కానీ వారు సామాన్య శాస్త్రం (General Science)

నుండి ప్రయాణాన్ని అసామాన్య శాస్త్రం (Super Science) అనే సబ్జెక్ట్‌లో రావాల్సి ఉంటుంది మరి.

**ఐదవ విద్యార్థి :-** నిజమే సార్ మన మాటల్లో GS అనీ General Science అని అంటున్నామంటే దానికి మించిన Super Science ఉందని పరోక్షంగా అంగీకరించినట్లే కదా!

**ఉపాధ్యాయుడు :-** అంతే కదమ్మా! వీడు సామాన్యుడు కాడు అని ఒక వ్యక్తిని అన్నామంటే వాడు అసామాన్యుడు అనే కదా అర్థం. అలాగే సామాన్య శాస్త్రం ఉంది అంటే అసామాన్య శాస్త్రం కూడా ఉన్నట్లే కదా. అసామాన్య శాస్త్రమంటే ఏదో దానినే మనవారు బ్రహ్మవిద్యా శాస్త్రం అన్నారు. అందుకు ఏదైనా చిన్న పనిని చేయలేకపోతే, ఏమిరా ఈ పని చేయలేకపోతివి, ఇదేమైనా "బ్రహ్మవిద్యా" అని అనటం మనం వినే ఉంటాము. అంటే "బ్రహ్మవిద్య అనేది ఒకటుందనీ, అది కొంత పరిశోధిస్తేగానీ అర్థంకాదు అనీ, చాలా కష్టమనీ ఆ మాటలో సారాంశము. అయితే ఆ "బ్రహ్మవిద్య" ఎక్కడ ఉంది, అని వెతికిన వారు కొందరు, వెతికితే దొరికిన దానినే బ్రహ్మ విద్యాశాస్త్రము అని అనుకొన్నవారు కొందరు... ఆ బ్రహ్మవిద్యాశాస్త్రము ప్రక్కనే ఉన్నా, ప్రత్యక్షంగా ఆ పేరుతోనే ముద్రించబడి వారి అలమరాలలోనే ఉన్నా, గుర్తించలేక అదెక్కడ ఉందా! అని ఆశ్చర్యార్థక చిహ్నాన్ని వారి ముఖాలలో పెట్టి చూపించినవారు కొందరు... ఆ కొందరిలో నేను కూడా ఒకప్పుడు ఉన్నాననుకోండి... అదేదో కాదు భగవద్గీతయే.

**ఆరవ విద్యార్థి :-** అంటే భగవద్గీతలో ఇది "బ్రహ్మవిద్య" అని చెప్పిన విషయం ప్రత్యక్షంగా ఉందా అండి.

**ఉపాధ్యాయుడు :-** అవునోయ్! భగవద్గీత ప్రతీ అధ్యాయం చివర బ్రహ్మవిద్యాయం, యోగశాస్త్రే, సు ఉపనిషత్ అని ఉంటుంది. అదీ సంగతి! బహుశా సుఉపనిషత్ అని ప్రత్యేకంగా పేరు కలిగింది కూడా ఈ భగవద్గీతయే అని నా భావన.

**మొదటి విద్యార్థి :-** నేను భగవద్గీతను చదివాను గానీ ఈ విధంగా బ్రహ్మవిద్యాయం అనే పేరును నేను గమనించలేదు. బ్రహ్మ అంటే గొప్పది అని. బ్రహ్మవిద్య అంటే గొప్పవిద్య అని అర్థమందులో ఉంది, బహుశా

అటువంటి పేరు ప్రపంచ విద్యలలో ఏ శాస్త్రానికీ లేదని ఇప్పుడిప్పుడే అర్థమవుతున్నది. అయితే ఉపనిషత్ అంటే ఏమిటండీ.

**ఉపాధ్యాయుడు :-** ఉపనిషత్ అంటే శ్రీ స్వామి ప్రబోధానంద యోగీశ్వరుల వారు చెప్పినదానినే మనం చూసినట్లైన, ఉపనిషత్ అనగా ప్రక్కన ఉన్న దానిని చక్కగా తెలియుట. ఉప+ని+స(ష)త్(ద్) అని విడదీసిన ఉప= నాకంటే వేరుగా ప్రక్కగా ఉన్నదానిని ని = బాగుగా, సత్ (షద్) = పొందబడినది. నీవు అనే జీవునికి ప్రక్కనే ఉన్నది, నీకు చైతన్యాన్ని, శక్తిని ఇచ్చేది ఆత్మ. అంటే నీవు జీవాత్మవు (martal soul) నిన్ను నడిపించటం కొరకు నఖ, శిఖ పర్యంతం వ్యాపించేది ఆత్మ (Immortal soul) ఈ ఆత్మను అధ్యయనం చేయటమే ఆధ్యాత్మికం తద్వారా జఢ పదార్థాలలోను, జఢము కాని పదార్థములలోను అంటే జీవులలోనూ, జీవులుకాని వాటిలోను ఉండే శక్తి ఒకటుంది దానినే దేవుడు అనవచ్చు. అయితే పైన చెప్పిన జీవాత్మ, ఆత్మలకు పరంగా అంతటా ఉంది, కనుక దానిని పరమాత్మ (Alosouite soul) అన్నాము. అయితే పరమాత్మను తెలుసుకోవటం సాధ్యం కాదు, కనుకనే నీకు (జీవాత్మవు) అత్మను తెలుసుకోవటమే శరణ్యం కనుక దానికి మార్గం చూపేది ఉపనిషత్. అందులోనూ అసలైన ఉపనిషత్ ఇదే అని చెప్పడాని కేనేమో వ్యాసమహర్షి దానిని (భగవద్గీతను) "సుఉపనిషత్" అని అన్నారు. ప్రక్కనున్న ఆత్మను ఇంకా బాగా చూపించేది అనే అర్థంలో ఆ పదాన్ని వాడారేమో అని నా భావన, అయితే నా భావన వాస్తవమా? కాదా? అనేది శ్రీ స్వామి వారిని అడిగి వివరంగా తరువాత చెప్తాను.

**నాల్గవ విద్యార్థి :-** సార్! ఇప్పుడు గర్భస్థ శిశువుకు ప్రాణం లేదు అనే విషయం వాస్తవమే అయితే, గర్భస్థ శిశువుకు, గుండె కొడుతున్నట్లుగా, డాక్టర్ పరీక్షాసామాగ్రితో చెబుతున్నారు కదా! గుండె పనిచేస్తున్నది కనుక ప్రాణం లోపల ఆ శిశువుకు ఉన్నట్లే కదా అని నా సందేహం.

**ఉపాధ్యాయుడు :-** మంచి ప్రశ్న వేసావు కనుక దీనికి జవాబు కూడా మంచిగానే ఉంటుంది. గుండె కొట్టుట లేదా పనిచేయుటయే ప్రాణం ఉంది అనేదానికి సంకేతమైతే ఒక వ్యక్తి చనిపోయాడా లేదా అని తెలుసుకొనుటకు గుండె పని చేస్తున్నదా లేదా అనే చూస్తారా, ఇంకా ఇంకేదైనా పరీక్ష చేసి కూడా నిర్ధారణ చేయవచ్చా?

**మొదటి విద్యార్థి :-** గుండె కొట్టుకుంటున్నదా లేదా అని చూసేముందు, శ్వాస ఆడుతున్నదా లేదా అని కూడా చూస్తారు.

**రెండవ విద్యార్థి :-** చేతినాడిని కూడా "పల్స్‌రేట్" ను కూడా చూస్తారు సార్!

**ఉపాధ్యాయుడు :-** చేతినాడి, గుండె పనితీరును బట్టి ఉంటుందనుకో, కానీ శ్వాస కూడా ఆగిందా లేదా అని కూడా చూస్తాము. శ్వాస లేదంటే ఎలాగూ గుండె ఆగింది కనుక చనిపోయినట్లుగా నిర్ధారించవచ్చును అని తెలుస్తుంది. అయితే శ్వాస ఆగటం వలన గుండె ఆగిందా? గుండె ఆగటం వలన శ్వాస ఆగిందా? మీరు చెప్పగలరా?

**మూడవ విద్యార్థి :-** అదేంటిసార్! రెండూ ఒకదానికొకటి అవినాభావ సంబంధం కలిగి ఉంటాయి, కనుక ప్రాణం ఉంది అనుటకు రెండూ అవసరమే కనుక, రెండూ ఒక్కసారే ఆగిపోతాయోమోనని అనుకుంటు న్నాను.

**ఉపాధ్యాయుడు :-** అయితే శ్వాస తీసుకోవటం, గుండె పనిచేయటం రెండూ ఉంటూనే ప్రాణానికి సంకేతం అని మీరు అంటారు. అంటే రెండింటిలో ఏదో ఒకటి ఉంటే, దానిని ఎలా నిర్వచింపగలం.

**రెండవ విద్యార్థి :-** రెండూ వేరువేరుగా ఉండవు కదా సార్! ఒకదాని మీద ఒకటి ఆధారపడి ఉంటాయి.

**ఉపాధ్యాయుడు :-** మరి గర్భస్థ శిశువులో శ్వాస ఉందా లేదా?

**నాల్గవ విద్యార్థి :-** శ్వాస ఉండదు కదండీ. ఎందుకంటే గర్భస్థ శిశువులో ఊపిరితిత్తులు ఇంకా అభివృద్ధి చెందవు. అందుకనే ఆక్సిజన్ నింపిన రక్తాన్ని తల్లే జరాయువు ద్వారా తల్లికి తెలియకుండానే అంటే అనిచ్ఛాపూర్వకమైన (Involuntary) చర్యగా జరుగుతుందని మీరే ఇంతకు ముందు చెప్పారు కదా మాష్టారు!

**ఉపాధ్యాయుడు :-** అవును చెప్పాను. ఇప్పుడు ఎంతో సంక్లిష్టమైన గుండె గర్భస్థ శిశువులో తల్లి గర్భంలో 22వ రోజునుండే పని చేయటం ప్రారంభమవుతున్నది కదా! అంటే బ్రెయిన్, అంటే మెదడు మొదలగు భాగాలు ఏవీ ఏర్పడక ముందే గుండె పనిచేయటం ప్రారంభమవుతుంది. అటువంటిది సరళమైన, సామాన్యముగా ఉండే ఊపిరితిత్తులు ఎందుకు ముందు తయారవలేదు అదే విధంగా ఎందుకు పనిచేయలేదు అనే ప్రశ్న వేసుకోవటం కొంత అవసరం అని అనుకుంటాను.

**ఏడవ విద్యార్థి :-** మరి శిశువులో ఊపిరి తీసుకోదు అని కదా మనం సైన్స్ పుస్తకాలలో చదువుకున్నాం కదా. అందుకే ఊపిరితిత్తులు పనిచేయాల్సిన అవసరం లేకపోయింది కదండీ! అదియునూ గాక ఉమ్మి నీటిలో, మావి అనే తిత్తిలో, ప్రాణ వాయువులేని వాతావరణంలో ఉంది కదండీ! అందుకే శ్వాసేలేదు అని చెప్పవచ్చును.

**నాల్గవ విద్యార్థి :-** అలాయితే శ్వాసేలేదంటే, గుండె కొట్టుకొనుట, శ్వాసకు రెండింటికీ గర్భస్థ శిశువులో అవినాభావ సంబంధం లేదన్నమాట. మరి

ఇప్పుడు బిడ్డలో శ్వాస లేదు కనుక ప్రాణం లేదు అని అనుకోవచ్చు అన్నమాట.

**ఐదవ విద్యార్థి :-** అదెలాగరా! ప్రాణానికి ఒక సంకేతమైన గుండె కొట్టుకుంటున్నట్లు ఫీటల్ కార్డియోగ్రఫీ ద్వారా తెలుస్తున్నది కదా. మరి అటువంటప్పుడు గర్భస్థ శిశువుకి ప్రాణం ఉన్నట్లా, లేనట్లా?

**ఉపాధ్యాయుడు :-** ఇక్కడే మనందరం పరిశోధనాత్మకంగా శ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారు అందించిన జనన మరణ రహస్యాన్ని, సైన్స్ కోణంతో సంభాళించాలి.

**నాల్గవ విద్యార్థి :-** అదెట్లా సార్!

**ఉపాధ్యాయుడు :-** గుండె గర్భస్థ శిశువులో పనిచేయడం కూడా అనిచ్ఛా పూర్వక చర్యగా భావించాలి, అందుకే బ్రెయిన్ డెడ్ అని చెప్పిన రోగి (వ్యక్తి) శరీరం నుండి వేరు చేయబడిన గుండె, ఇంకా కొన్ని గంటల కాలం, ఆ వ్యక్తి అవసరం లేకుండానే పని చేస్తూ ఉంటుంది. మానవ శరీరం నుండి వేరుచేయబడిన గుండె కంటే తాబేలు నుండి వేరు చేయబడిన గుండె కొన్న గంటల కాలం ఇంకా పని చేయటం మనం చూడవచ్చు. ఒక వేళ తాబేలును మాంస ఆహారంగా తినేవారు తినేసి దానిని జీర్ణం అయిపోయినా దాని గుండె మాత్రం పాత్రలో ఇంకా కొట్టుకుంటూనే ఉంటుంది. మీలో కొందరు కప్పల్ని డిసెక్షన్ ప్రాక్టికల్స్ చేస్తున్నప్పుడు, వేరు చేయబడిన గుండె ఇంకా కొట్టుకొనుట మీరు చూసే ఉంటారను కొంటాను.

**ఐదవ విద్యార్థి :-** అవున సార్! మేము ఇంటర్మీడియేట్‌లో ఫార్మాల్డిహైడ్‌లో ఉండి, చనిపోయిందనుకున్న కప్పను నేను కోసి చూద్దునుకదా దాని గుండె

మాత్రం కొడుతూ ఉంది. ఇదెట్లా సాధ్యమయింది. ఆ కప్ప ఎప్పుడో చని పోయింది కదా అని సందేహం ఇప్పటికీ ఉండిపోయింది.

**ఉపాధ్యాయుడు :-** జీవులలో కొన్ని కండరాలు మెదడు యొక్క ప్రేరణతో విద్యుత్ తరంగాలద్వారా మెదడునుండి ఉన్న కనెక్షన్స్ వలననే పని చేస్తాయి. కనుక ఆ కండర భాగాలు మెదడు నుండి వాటి బంధం తెగినప్పుడు పని చేయకపోటం జరుగుతుంది. కానీ గుండె ఒక కార్డియక్ కండరాలతో పనిచేస్తున్నప్పటికీ అది ప్రత్యేక పద్ధతిని పాటిస్తూ బ్రెయిన్‌తో కనెక్షన్ లేకపోయినా పనిచేయగలదు. గుండె ఎంత వేగం కొట్టాలి అనేది మాత్రమే మెదడుకి సంబంధం తప్ప, పూర్తిగా గుండె పని తీరు గుండెలో ఉండే ATP గ్లూకోజ్‌లతో తన స్వంతంగా పని చేసుకోగల సత్తా గుండెకు ఉన్నది కనుకనే, మెదడు తయారవక మునుపే గుండె కొట్టుట గర్భస్థ శిశువులో కనిపించు చున్నది. అదే విధంగా బ్రెయిన్ డెడ్ అని చెప్పి, రోగి నుండి తీసివేయబడిన గుండె అక్కడ ఆ రోగి యొక్క మెదడు అవసరం లేకుండానే దానిలో ఉండే ATP, Glucose కాల్షియమ్ లాంటి రసాయన చర్యలు జరపగలిగి ఉన్నంత వరకు గుండె పనిచేస్తూనే ఉంటుంది. ఆ వ్యక్తి యొక్క ప్రాణం అనే దానితో సంబంధం లేకుండానే.

**మూడవ విద్యార్థి :-** అందుకే (హర్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్) గుండె మార్పిడిలో వేరు చేయబడిన గుండెను అది ఇంకా ఆ దాత (రోగి) లో అది ఇంకా పని చేస్తుండగానే వేరు చేస్తారు. మరి ఇప్పుడు సైన్స్ ప్రకారం ఇంకా ఆ వ్యక్తి (రోగి) బ్రతికి ఉన్నప్పుడే గుండెను వేరు చేస్తే, ప్రాణం మరి ఎప్పుడు పోయినట్లు గుండెను వేరు చేస్తున్నప్పుడా? గుండెను వేరు చేసిన తరువాతనా?

ఎందుకంటే గర్భస్థ శిశువులో గుండె కొట్టుట ప్రాణం ఉంది అనే సంకేతం నిజమైతే ఈ విషయంలో నిర్బంధంగా ప్రాణం తీసేస్తున్నాం అనుకోవాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికీ నా సందేహం అసలు చావంటే ఏమిటి, బ్రెయిన్ పని చేయటం ఆగటమా? గుండె ఆగటమా, శ్వాస ఆగటమా, మూడూ ఆగటమా? ఏదో ఒక్కటి ఆగలమా? బహుశా సామాన్య శాస్త్రంలో సరిగ్గా జవాబు లేదని కొందరు శాస్త్రజ్ఞులు చెప్పినట్లు నేను ఎక్కడో చదివాను కూడా.

**ఉపాధ్యాయుడు :-** మరణం అనే దానికి పూర్తిగా నిర్వచనం కావాలంటే **"మరణ రహస్యం"** అనే గ్రంథం శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు వైజ్ఞానిక దృక్పథంతో వ్రాశారు, తరువాత ఆ గ్రంథాన్ని అందజేస్తాను. నీవు చదువుదువు గానీ, నేను ఏదో సైన్స్ ఉపాధ్యాయుడు అని భ్రమించిన నాకు ఆ గ్రంథం చదివిన తరువాత శ్రీ స్వామివారు శాస్త్రవేత్తలకే పెద్ద శాస్త్రవేత్త అనిపించింది. అయితే ప్రస్తుత విషయానికి వచ్చినట్లైన, గర్భస్థ శిశువుకు మొదట శ్వాస లేదు అని అందరూ అంగీకరించారు, శిశువు బయటకు గర్భం నుండి వచ్చి తరువాత మొదటి శ్వాసతోనే బిడ్డ ఏడుస్తుంది అనే దానికి నేను సేకరించిన పేపర్ కట్టింగ్ చదవండి. అయితే ఇక్కడ ఎవరైనా ఒక విమర్శ చేయుటకు అవకాశం కలదు, అదేమంటే "మనకి ప్రాణం తల్లి గర్భంలో వస్తుందా, బయటకు వచ్చిన తరువాత వస్తుందా అని తెలుసుకోవటం వలన ప్రయోజనమేమిటి? ఎలాగో పుట్టాం కదా!" అని సరిపెట్టెకునేవారికి చెప్పే జవాబు ఏమంటే "నీ పుట్టుక గురించే నీకు తెలియకపోతే, తెలుసుకోవాలని ఆసక్తి లేనివాడవైతే అటువంటివారిని అజ్ఞానులని కూడా అనరాదు, మూర్ఖుడు అని అనాలి. అటువంటి వారు "కూటిలోని రాయినే తీయలేని వారు, ఏటిలోని రాయిని తీయాలనుకోవటం లాగా ఉంటుంది." నీవు ఎవరివో తెలీదుగానీ దేవుడు ఉన్నాడో లేదో

# తల్లి కడుపులో ఊపిరెలా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: తల్లి కడుపులో ఉన్న బిడ్డకు ఊపిరి ఎలా అడుతుంది?

- ఎస్. చాణక్య, సికింద్రాబాద్



జవాబు: తల్లిగర్భం (uterus)లో ఉన్నప్పుడు పిండం (embryo)గానీ, అది ఎదిగి శిశువు (foetus) రూపంలోకి మారాక కానీ, ప్రసవం (delivery) జరిగే వరకు ఏ దశలోను బిడ్డ ఊపిరి తీసుకోదు. ఊపిరి తీసుకోవడం అంటే శ్వాసక్రియ (respiration). శ్వాసక్రియ అంటే ముక్కు లేదా నోటి ద్వారా వాతావరణంలో ఉన్న వాయురూప (gaseous) గాలిని ఊపిరితిత్తుల్లోకి తీసుకోవడం, ఆ తర్వాత ఊపిరితిత్తుల నుంచి అదే వాతావరణంలోకి కార్బన్‌డయాక్సైడు అధికంగా ఉన్న గాలిని బయటకు వదలడం. ఈ ప్రక్రియ శిశువుకు మాత్రం పీలుకాదు. ఎందుకంటే తల్లి గర్భంలో వాతావరణం లేదు. మరి శిశువులో ఉన్న అనేక దైహిక చర్యల (biological functions)కి ప్రాణవాయువు అయిన ఆక్సిజన్ ఎలా అందుతుంది? అలాగే బిడ్డ కణజాలాలు వదిలే కార్బన్‌డయాక్సైడు ఎలా విసర్జితమవుతుంది? తల్లికి, బిడ్డకు మధ్యలో ఉన్న శిశుకోశం (placentra) ద్వారానే ఈ రెండు ప్రక్రియలు జరుగుతాయి. ఈ ప్లాసెంటా సంచి ఓవైపు తల్లి గర్భగోడలకు అంటుకుని ఉంటుంది. మరోవైపు నుంచి రక్తనాళాలు శాఖోపశాఖలుగా క్రోడీకరించుకుని బొడ్డుతాడు (umbilical cord)లాగా శిశువు బొడ్డుకు అనుసంధానించుకుంటాయి. ఈ తాడుల్లోని రక్తనాళాల ద్వారానే తల్లి రక్తప్రసరణ ద్వారా వచ్చే ఆక్సిజన్, పోషక పదార్థాలు బిడ్డకు చేరుతాయి. అదే దారిలో విసర్జకాలు వెళతాయి. అయితే ఎప్పుడూ తల్లిరక్తం, బిడ్డ రక్తం కలవవు. కేవలం పొరద్వారా మాత్రమే పదార్థాల వినిమయం (exchange) జరుగుతుంది. ప్రసవం అయ్యాక శిశువు కేరంతే తొలి శ్వాసక్రియ. అదే ఆరంభం.

- ప్రొ॥ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్, రాష్ట్రకమిటీ, జనవిజ్ఞానవేదిక

శోధించాలంటావు. మట్టిని కాలిస్తే ఇటుకైనా అవుతుంది. మనిషే కాలి ఒట్టి బూడిద అవుతాడు" ఆ బూడిదయ్యేలోపు నీవెవరో తెలుసుకో. ఈ క్షణమే యోచించుకో అని సమాధానం చెప్పాల్సి ఉంటుంది. సరే పేపర్ కటింగ్స్ చదివారు కదా! మరి శ్వాస లేకపోయినా గుండె పని చేయటం అనేది ప్రాణం లేకపోయినా (అనియంత్రిత) అసంకల్పిత పూర్వక చర్యగా గుండె పనితీరును వివరించుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే గుండెను మూలకణ విధానం ద్వారా పెట్రీడిష్‌స్‌లో గుండెను తయారు చేసి, అసలు శిశువు, మనిషి అనే ప్రసక్తే లేకుండానే గుండెను తయారు చేసి కొట్టించవచ్చు అని శాస్త్రజ్ఞులు నమ్మకంతో చెప్తున్నారు. కాలేయం, మూత్రపిండాలు వంటివి కూడా మూలకణ విధానంతో తయారు చేసే విధానం ఇంకా ప్రయోగాత్మ కంగా ఉన్నట్లే, కానీ గుండె ముందే బయటే పనిచేయించవచ్చు అంటున్నా రంటే గుండె కొట్టటం గర్భస్థ శిశువుకు ఈ విషయాన్ని అన్వయిస్తే, శ్రీ స్వామి వారు చెప్పినట్లు గర్భస్థ శిశువుకు ప్రాణం లేనట్లే కదా! ఆలోచించండి.

**రెండవ విద్యార్థి :-** మరి కొందరు డాక్టర్లు ఉమ్మినీరుతో ఊపిరితిత్తులు నిండి ఉంటాయి. అదే విధంగా జీర్ణాశయములో కూడా ఈ ఉమ్మినీరు గర్భస్థ శిశువులో ఉంటుంది, ఇది ఎక్కువ అయితే, ప్రసవము అయిన తరువాత, వాటిని (ఉమ్మినీటిని) తీయాల్సి ఉంటుంది, లేకపోతే బిడ్డకు ప్రమాదం అంటారు దానిని మనం ఏ విధంగా అన్వయించగలం.


**ఉపాధ్యయుడు :-** గర్భస్థ శిశువు తల్లి ప్రసవం అయి, ఆ శిశువు బయటకు వచ్చి తల్లినుండి వేరుపడినంతవరకు ప్రాణం లేదు, అనే విషయాన్ని అంగీకరించాల్సిన సమయం ఆసన్నమయింది. ఎందుకంటే, ఊపిరితిత్తులు పని చేయలేదు కనుక ఆ శిశువు ఉన్న గర్భసంచిలో ఉమ్మినీరు, శిశువు యొక్క ముక్కు రంధ్రముల ద్వారా, (ఊపిరిలేకుండానే) వెళ్తున్నది. ఒకవేళ

ఆ గర్భస్థ శిశువుకు శ్వాస లేకపోయినా, ప్రాణమే ఉందంటే ఆ విధంగా మావి అనే తిత్తిలో, అదియునూ సుమారు ఒక లీటర్ ఉమ్మినీటిలో ఉంటూ, అప్పుడప్పుడు ఆ శిశువు యొక్క ముక్కు ద్వారా ఉమ్మినీరు వెళుతుంది అంటే తప్పకుండా వాడు దానికి స్పందించి, గిలాగిలా కొట్టుకుని ముందే చనిపోయేవాడు, ఎందుకంటే ఈత రాని వ్యక్తి నీటిలో పడితే ఆ చెరువులో నీటిని ముక్కుద్వారా పోయి వాడి ఊపిరితిత్తులు ఆగక మునుపు, వాడికి ప్రాణం ఉంది, కనుక కొంత సమయం ఆ పరిస్థితి నుండి బయటకు రావటానికి ప్రయత్నిస్తాడు, స్పందిస్తాడు, తరువాత నీటితో నిండిన ఊపిరితిత్తులు పనిచేయక వాడు చనిపోతాడు. అంటే ప్రాణం ఉందని అనుకుంటున్న గర్భస్థశిశువు పరిస్థితి అదే అవాలి, కానీ బిడ్డలో ఉమ్మినీరు ఊపిరితిత్తులతో నిండి ఉన్నా ఏ ప్రమాదం లేదు. ఎందుకంటే వాడికి ముందే ప్రాణం లేదు కనుక శిశువు రక్తంలో ప్రాణవాయువు తల్లినుండే జరాయువు ద్వారా వస్తుంది కనుక గర్భస్థ శిశువు గుండె యొక్క నిర్మాణంలోనే, రక్తం ఊపిరితిత్తులకు చేరకుండానే గుండెలో రక్తం కుడి మరియు ఎడమ ఏట్రియమ్ మధ్యలో ఫోరామెన్ ఒవేల్ (Foraman Ovale) అనే దారి ఉంటుంది. ఆ విధంగా గర్భస్థ శిశువులో ఉన్న రక్తం గుండెకు చేరి కుడి ఏట్రియమ్ నుండి ఊపిరితిత్తులకు వెళ్ళకుండా Foraman Ovale అనే త్రోవ ద్వారా ఎడమ ఏట్రియమ్‌లోకి ప్రవేశించి అక్కడ ముందే Oxygen తల్లినుండి జరాయువు ద్వారా నింపుతుంది కనుక అక్కడ ఏర్పడిన కార్బన్ డయాక్సైడ్ కూడా జరాయువు ద్వారా తల్లి శరీరంలోనే చేరుతుంది. మనమైతే దానిని ముక్కుద్వారా నిశ్వాస ద్వారా బయటపెడతాం. బిడ్డ తల్లిగర్భంనుండి బయట పడిన తరువాత ఆ మధ్యదారి అయిన ఫోరామెన్ ఓవేల్ అనే రంధ్రం కప్పివేయబడుతుంది. ఇంకా అర్థం కావాలంటే గుండె పని తీరు మీరు ఈ గుండె నిర్మాణ బొమ్మలను తర్వాత పేజీలోగల పటములలో చూడండి.

శ్రీకాకుళం | బుధవారం 21 అక్టోబరు 2015

# కాంతితో గుండె లయ నియంత్రణ


లండన్, అక్టోబరు 20: హృదయ స్పందనల లయను నియంత్రించే విద్యుత్ తరంగాలను క్రమబద్ధం చేసేందుకు శాస్త్రజ్ఞులు చరిత్రలోనే తొలిసారి కాంతిని వినియోగించారు. గుండె కణాలు, మెదడులో ఉండే న్యూరాన్లు పరస్పరం విద్యుత్ సంకేతాల ద్వారా సమాచారాన్ని సరఫరా చేసుకుంటాయి. ఈ విధానంలో ఒక కణం మరొక కణాన్ని తరంగాల ద్వారా ప్రేరేపించడం వల్ల (ఎగ్జిటేషన్ వేవ్స్) సమాచారం సరఫరా అవుతుంది. ఈ తరంగాలను క్రమబద్ధం చేయడానికి ఇన్నాళ్లుగా వైద్యులు మందులను (బీటా బ్లాకర్స్) లేదా విద్యుత్ పరికరాలను (పేస్‌మేకర్) వినియోగిస్తున్నారు. అయితే, ఇవి తరంగాల కదలికలను ప్రారంభించగలవు తప్ప నిర్దిష్ట వేగంతో, నిర్దిష్ట దిశలో ప్రయాణించేలా చేయలేవు.



**రెండవ విద్యార్థి :-** అంటే గుండె బ్రెయిన్ ఏర్పడకముందే గర్భస్థ శిశువులో పనిచేయటం ప్రారంభం జరుగుతుంది అని ఎవరు చెప్పారండి?

**ఉపాధ్యాయుడు :-** ఒకరు చెప్పడమేమిటి, మేధావులైన డాక్టర్స్ దానిని పరిశోధించి, నవీన పద్ధతులలో దానిని గమనించారు. అందుకే Dr. J.Andrew Armour (ఏండ్రో ఆర్మర్) 1991వ సంవత్సరంలో గర్భస్థ శిశువు యొక్క గుండెను Heart Brain అని అన్నారు, అంటే గర్భస్థ శిశువులో గుండె మెదడుగా, మెదడుపై ఆధారపడకుండానే తన పనిని ప్రారంభిస్తుంది అని దాని అర్థం. అందుకే గుండెను ఆయన Little Brain అంటే గర్భస్థ శిశువు గుండెను చిన్న నమూనా కల్గిన మెదడే అని నిర్వచించారు.

పిండం గర్భస్థ స్థితిలో ఉన్నప్పుడే ఏర్పడతాను నేను. మొదట విల్లులా ఒంపు తిరిగిన రక్తనాళంగా మొదలవుతాను. తర్వాత ముడుతలు పడి రొటేట్‌అయి, నాలుగు గదుల గూడులా ఏర్పడతాను. పిండం ఏర్పడిన నాలుగు వారాలలోనే నేను దాదాపు పూర్తి రూపాన్ని సంతరించుకుంటాను. నాలుగు గదుల గూడునని చెప్పుకున్నాను కదా.. నా పైభాగంలోని రెండు గదుల మధ్య



ఉండే గోడను ఇంటర్ ఏట్రియల్ సెప్టమ్ అంటారు. కింది గదుల మధ్య ఉండే గోడను ఇంటర్ వెంట్రిక్యులర్ సెప్టమ్... ఈ గోడలు ఏర్పడే సమయంలో... పై గదుల మధ్య ఏర్పడే గోడకు ఒక రంధ్రం ఉంటుంది. దానిని ఫొరామెన్ ఓవేల్ అంటారు. శిశువు పుట్టిన 48-72 గంటల్లో ఇది మూసుకుపోతుంది. అలా మూసుకోకపోతే తలెత్తే లోపాన్ని ఏట్రియల్ సెప్టల్ డిఫెక్ట్ (ఏఎస్‌డీ) అంటారు. కింది గదుల మధ్య గోడ ఏర్పడే సమయంలోనూ మూసుకుపోకుండా ఉంటే, ఆ లోపాన్ని వెంట్రిక్యులర్ సెప్టల్ డిఫెక్ట్ (వీఎస్‌డీ) అంటారు.

**మూడవ విద్యార్థి :-** మాస్టారూ! మరి గర్భస్థ శిశువుకు గుండె కొట్టుట ప్రాణానికి సంకేతం కాదు అని మీ మాట విశ్వసించినా తల్లి గర్భంలో బిడ్డ అటూ, ఇటూ తిరుగుతున్నది కదండీ మి ప్రాణం లేకపోతే ఆ విధంగా తిరుగుతుంది అంటారా?

**ఉపాధ్యాయుడు :-** గుండెకొట్టుటయే ప్రాణానికి సంకేతం కాదు అనే సంచలనాత్మక, వైజ్ఞానిక విషయం చెప్పింది శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులవారు, అంతేగానీ నేను కాదు. ఆయన చెప్పింది ప్రయోగాత్మంగా చూడమంటున్నారు. ఆయన చెప్పినది నమ్మమని ఎవరినీ ఆయన నిర్బంధించటం లేదు. అలాగని ఆయన చెప్పినది వాస్తవం కాదు అని చెప్పలేం. ప్రశ్నించి, పరిశోధించి చూడండి. ఆయన విసిరిన సవాల్‌ను మన విజ్ఞానంతో స్వీకరించగలమా? అని ఆలోచించాలి. అయితే నీ ప్రశ్నకు స్వామి వారు చెప్పిన సమాధానం ఏమంటే తిరుగుటయే ప్రాణానికి సంకేతం అనుకుంటే, తిరిగే బస్సులకు, కార్లకు ప్రాణం ఉంది అని నిర్వచించాల్సి ఉంటుంది. కనుక తిరిగే గర్భస్థ శిశువు తన స్వంతంగా తిరగలేదు, అది ఒక అసంకల్పిత పూర్వక చర్య. ఎందుకంటే ఆ గర్భస్థ శిశువులో అన్ని అవయవాలు చక్కగా లోపాలు లేకుండా తయారగుటకు, తల్లి నాడుల స్పందన ద్వారా అదియునూ జరాయువు ద్వారా ఏర్పాటు చేయబడిన చర్య అది. ఆ విషయం తల్లికీ తెలియక బిడ్డ కదులుతుంది. కనుక ఆమె దానిని తన పొట్టలో ఆ కదలికను నేరుగా గమనించగలదు కనుక ప్రాణం లోపలనే వస్తుంది అని ఆమె, మేథావులైన మనం అనుకుంటున్నాము. కుమ్మరివాడు కుండను గట్టిగా బాగా తయారు కావాలంటే ఆ కుండను వాడు అటూ, ఇటూ తిప్పి, మధ్య మధ్య వాడి చేతితో దానిని కొట్టి మరీ తయారు చేస్తాడు. అట్లాగే తల్లినుండి గుత్తుగా ఏర్పడిన జరాయువు ద్వారా

గర్భస్థ శిశువును మావి అనే తిత్తిలో 90% శాతము నీరుగా ఉన్న ఉమ్మ నీటిలో తేలియాడుతూ తిప్పబడుచున్నది. తల్లినుండి వచ్చిన నాడీ స్పందనల ద్వారా వాటినే Involuntary Movements అంటాము. దానినే డాక్టర్లు ఫస్ట్‌జర్క్ ఆఫ్ ది బేబి First Jerk of the Baby అని, అది Involuntary Movement అని చాలా మంది డాక్టర్లు ఒప్పుకుంటున్నారు కూడా. మీరు దీనిని Google search లో First Jerk of the Baby is involuntary అని టైప్ చేసి చూడండి తెలుస్తుంది.

**రెండవ విద్యార్థి :-** మరి ఆ గర్భస్థ శిశువులు నవ్వినట్లు, ఆవలింతలు తీసినట్లు కూడా స్కానింగ్‌లో కనిపించినట్లు టీవీలో కూడా చూపించి, వారు సంగీతానికి బయట ఉన్న శబ్దాలకు స్పందిస్తారని చెప్పారు. మరి దీనికి మనమేమి సమాధానం చెప్పగలం?

**ఉపాధ్యాయుడు :-** ఈ మధ్య గర్భస్థ శిశువు చప్పట్లు కొడుచున్నట్లుగా కూడా చూపించారు, కానీ అవన్నీ బిడ్డను లోపలుండే అవయవాలు వాటికి అనుసంధానించబడిన కండరాలు, లిగ్‌మెంట్స్, నరాల బంధాలను సరిగ్గా తయారుచేసేందుకు జరుగుచున్న అసంకల్పిత చర్యలుగానే అర్థంచేసుకోవాలి. ఇలా అంటున్నదందుకు మీరు నా పైన అసూయ లేకుండా ఆలోచించండి. First Jerk ను అనిచ్ఛాధీన లేదా అసంకల్పిత చర్య అంటున్నవారు, తరువాత జరిగిన ఆవలింతలు, చప్పట్లు కొట్టడాలు లాంటి క్రియలను మాత్రం ఇచ్ఛాధీన చర్యలుగా పరిగణిస్తున్నారు. అనిచ్ఛాధీన చర్యలు ఏ సమయంలో ఇచ్ఛాధీన చర్యలుగా మారాయో, దానికి సమయమేదో చెప్పి నా సందేహం తీర్చమని విజ్ఞప్తి.

**ఐదవ విద్యార్థి :-** బహుశా మొదటిసారి గర్భస్థ శిశువు కదలికను అనిచ్ఛాధీన

చర్యగా, ఆ తరువాత జరుగు గర్భస్థ శిశు కదలికను ప్రాణం అప్పుడు వచ్చింది అనేందుకు సూచికగా చెప్తున్నారేమో!

**ఉపాధ్యాయుడు :-** అలాగయితే వారు కదలిక లేకుండా ఉన్న పూర్వ గర్భస్థ శిశువు యొక్క స్థితిని ప్రాణం లేదని ఒప్పుకోవాల్సి ఉంటుంది. అలాంటప్పుడు 22వ రోజునే గుండె పనిచేస్తుందన్న విషయాన్ని ప్రాణానికి సంకేతంగా వాడకూడదని నా భావన. అలాంటప్పుడు శిశువులోకి ప్రాణం ఎప్పుడు వస్తుందో ఖచ్చితంగా చెప్పమని మనవి. ఏదైనా శబ్దం తల్లి వింటే దానికి పెద్ద శబ్దమైనచో తల్లి స్పందిస్తుంది, తద్వారా ఆమె గుండె వేగం పెరుగుతుంది, చమట్లు వస్తాయి. భయపడుతుంది. ఆమె అవయవములలో కొన్ని అవయవములు వేగంగా స్పందిస్తాయి. అది మనకీ అనుభవమే. తల్లి నాడులు జరాయువుతో సంబంధం కల్గిన బిడ్డ కూడా ఒక అవయవంగా స్పందిస్తున్నదని ఎందుకు అనుకోకూడదో, అలోచించండి. సంగీతం విన్న మనం ఆనందిస్తున్నాము. కొంత నరాల వ్యవస్థ మంద్రస్థాయికి చేరు కుంటాయి. తల్లి విన్న సంగీతం తల్లి స్పందిస్తే, తద్వారా జరాయువుకు ఉన్నవి కూడా నాడీ తంత్రులే కనుక దానికి లింకు ఉన్న గర్భస్థ శివుశరీరం అనిచ్ఛా పూర్వకంగా స్పందిస్తుదని ఎందుకు మనం పరిశోధించ కూడదు. ఎక్కువమంది ఒక విషయాన్ని బలపరుస్తున్నారని అసత్యం సత్యమైపోతుందా. ఎందుకు భిన్నంగా ఆలోచించకూడదు. ఆ విధంగా ఆలోచించే వ్యక్తి స్వామీజీ అయితేనేమి, ఒక సైంటిస్ట్ అయితేనేమి? దానిని ఎందుకు పరిశోధనాత్మకంగా చూడకూడదు? టోలమీ చెప్పిన సిద్ధాంతాన్ని (భూమి స్థిరంగా ఉంది) కొన్ని కోట్ల మంది ఒప్పుకున్నారని, గెలీలియో చెప్పిన సిద్దాంతాన్ని (భూమి సూర్యుని చుట్టూ తిరుగుతున్నది) కాదని అనగలిగామా? పరిశోధించి నిజమే అని తేలిన తరువాత టోలమీ సిద్ధాంతం వాస్తవం కాదని ఒప్పుకున్నట్లు,

గర్భస్థ శిశువుకు ప్రాణం లేదు అనే విషయాన్ని ఎందుకు మనం పరిశోధించకూడదు. ఆలోచిద్దాం రండి.

**ఏడవ విద్యార్థి :–** సార్! నాదో సందేహం, గర్భస్థ శిశువుకు ప్రాణం లేదు అనే ముందు, అసలు ప్రాణానికి సంకేతంగా కదలిక కలిగి ఉన్న శుక్రకణం (స్పెర్మ్) అంటే తండ్రి నుండి పురుష ప్రత్యుత్పత్తి అవయవమైన శిశ్నము నుండి వెలువడిన పురుషబీజ కణమైన స్పెర్మ్‌లోనే జీవం ఉంది అని నేను ఒక దగ్గర చదవడమే కాక ఈ మధ్య ఒక క్లినిక్‌లో (మైక్రోస్కోప్) సూక్ష్మదర్శిని ద్వారా వాటి కదలికలను నేను చూసాను. మరి అలాంటప్పుడు శుక్రకణాలలో ప్రాణం ఉన్నట్లే కదా! ప్రాణం సంకేతం అక్కడే ప్రారంభమైనప్పుడు, గర్భస్థ శిశువు వరకు పోవటం ఎందుకు?

**ఉపాధ్యాయుడు:–** సరిగ్గా అడుగవలసిన సమయంలో మంచి ప్రశ్న అడిగావు. ఈ విధంగా ప్రశ్నించే వారంటే మా(మన) గురువుగారైన శ్రీ ఆచార్య ప్రబోధానంద స్వామి వారికి చాలా ఇష్టం, ఎందుకంటే "మన వద్ద ఉన్న ప్రశ్న కంటే ముందే ఆయన వద్ద జవాబు ఉంటుంది కనుక". ఇదేదో నేను ముఖస్తుతి కొరకు చెప్పిన మాటలు కావివి. ఎందుకంటే ఆయన (ప్రబోధానంద యోగీశ్వరుల వారు) పొగడ్తకు పొంగడు, తెగడ్తకు లొంగడు అని నా ఉద్దేశ్యం. అయితే నా ఉద్దేశ్యంతో మీరు ఏకీభవించవలసిన అవసరం లేదు. కానీ నీవు వేసిన ప్రశ్నలాంటిదే, ఇంకొక వ్యక్తి ఇదే ప్రశ్న వేస్తే, ఆయన చెప్పిన సమాధానంలో సంపూర్ణ శాస్త్రవేత్త ఆయనలో కనిపించాడు. అది ఏమిటో తెలియాలంటే ముందు కొన్ని ప్రశ్నలు మనం వేసుకోవాలి తద్వారా ఆయన చెప్పిన జవాబు ఏదో అర్థమయిపోతుంది.

1) సూక్ష్మదర్శినిలో చూసిన శుక్రకణ కదలికలు ముందువైపునకే ఉన్నాయా? లేక వెనుకకు ప్రక్కలకు కూడా ఉన్నాయా?

2) ప్రాణి అని పిలిపించుకునే ఏదైనా దాని కదలికలు ఒకవైపు ఉండవు అని రెండవ తరగతి బాలిక లేదా బాలుడు అయినా చెప్పగలడు. ఎందుకంటే ఒక చిన్న చీమకు దాని కదలికకు అడ్డుగా ఏదైనా వస్తువును పెడితే ఆ వస్తువు పై నుండియైనా, క్రిందనుండైనా, ప్రక్కనుండైనా తప్పించుకునే ప్రయత్నం చేయటం వారు ఆటలాడుచున్నప్పుడే గమనిస్తారు. అంతేగానీ ప్రాణిగా పిలిచిన ఆ చీమ మూర్ఖంగా ఒకవైపే వెళ్తాను అనుకోలేదు. ఎందుకంటే అది ఒక జీవి కనుక. మరి శుక్రకణం కదలిక ఎట్లా ఉంది?

3) ఇప్పుడు ఒక్కసారి విడుదలైన సెమెన్‌లో శుక్రకణాలు కొన్ని కోట్లు విడుదలవుతాయి కదా! అయితే అవన్నీ జీవులే అయితే దానిని విడిచిపెట్టిన ప్రతీ వ్యక్తి ప్రతీసారీ కోట్ల హత్యలు చేస్తున్నట్లుగా చెప్పుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే శుక్రకణాలకు ప్రాణం ప్రారంభం అక్కడే జరిగిందని వాదిస్తే. అవి స్త్రీ గర్భంలో ప్రవేశం జరుగవలసిన అవసరం లేకుండా విడిస్తే ఆ కణాలన్నీ ప్రాణం ఉన్నవే అయితే, ఈ ప్రపంచంలో దయ, కరుణ అనే వాటికి నిర్వచనాలు చెప్పిన వారు సైతం, అవి ఏదోలా విడవటం ఆపరు కనుక వారు సైతం ప్రత్యక్ష హత్యా పాపం వారికి కలుగుతుందని అంగీకరించాల్సి ఉంటుంది మరి. దీనికి జవాబు ఏమిటి?

**రెండవ విద్యార్థి :-** అంతే కదండి సార్! మీరు చెప్పినది మన జీవిత అలవాట్లకు అన్వయిస్తే అట్లాగే సమాధాన పరచాలి, దాని నుండి తప్పించుకొనుటకు ఏ దారి కనిపించదు కనుక, జవాబు సరైనది ఉండదు, మొండిగా ఏదో సమాధానం చెప్పడం తప్ప.

**ఉపాధ్యాయుడు :-** అంతే గాదు, ఆ శుక్రకణాలలో కదలిక వాటికి ప్రాణం ఉండటం వలన కాదు గానీ, వాటిలో ఉండే మైటోకాండ్రియో అనే కణ

విభాగం వలన, అందులో ఉండే గ్లూకోజ్ అణువులు, ఉత్పత్తి చేసిన ATP (ఎడినోసీన్ ట్రైఫాస్ఫేట్) అనే రసాయనం వలన శక్తి వస్తున్నది. ఎందుకంటే ఒక ATP నుండి 7300 కేలరీల శక్తి కణానికి వస్తుంది. దానిని ఉపయోగించి శుక్రకణం ముందుకు కదులుతుంది. ఆ శుక్రకణం చివర ఉన్న తోక భాగంలో ఈ చర్య జరిగి, పడవ కదిలేందుకు తెడ్డులాగ అది ప్రొపెల్ అవుతూ తలభాగాన్ని, స్త్రీ గర్భాశయంలో ఉన్న అండకణాన్ని కలవడానికి ముందుకే తోస్తుంది. ఫెలోపియన్ ట్యూబులు అనే గొట్టములు స్త్రీ గర్భాశయమునకు దారిగా ఉంటాయి. ముందు వాటిలోకి వెళ్లిన తరువాత గర్భాశయం చేరాలి కనుక, శుక్ర కణాలు ముందుకు వెళ్ళేటట్లు తోక భాగంలో ఉన్న గ్లూకోజ్ అణువులు ATP లను ఉత్పత్తి చేస్తుంటాయి. అయితే, అండకణం వరకు వెళ్ళటానికి అవసరమైన ఇంధనమైన గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లాంటి పిండి పదార్థాలు లేకపోతే, ఆ శుక్రకణాలు కొంత ముందుకే వెళ్లి ఆగిపోతాయి, అలా కాకుండా ఏదో ఒక శుక్రకణంలో ఎక్కువగా దట్టింపబడిన గ్లూకోజ్ అణువులు ఆ శుక్రకణాన్ని అండం వరకు వెళ్ళి దానితో (అండం) కలసి, కణ విభజనలు ప్రారంభమవుతాయి. అది పురుషుని ఆరోగ్య సరిస్థితిని అనుసరించి ఆ గ్లూకోజ్ స్యంధించడం ఉంటుందని అర్థము చేసుకోవాలి. గ్లూకోజ్ శుక్రకణంతో కలపబడడం అనేది ముష్కాలలో ఉన్న ప్రోస్టేట్ గ్రంథిలో జరుగుతుందని అందరికీ తెలిసిన విషయమే. దీనిని అనుసరించే వీర్య (శుక్ర) కణాన్ని ల్యాబ్‌లో ఒక అండకణంతో ఫలదీకరించి, ఒక స్థాయి వచ్చిన తరువాత స్త్రీ గర్భాశయంలో పెడుతుంటారు. దీనినే ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ ATP అంటారు. ఇది శుక్రకణాలలో అనారోగ్యత ఉన్న పురుషుల్లోనూ, గర్భాశయ లోపాలున్న స్త్రీలలోనూ ఈ పద్ధతి పాటిస్తుంటారు. కనుక కదిలేవన్నీ ప్రాణులే అని నిర్వచించుకోవటం పొరపాటని నా భావన.

**ఎనిమిదవ విద్యార్థి :-** సార్! కొందరు పశువైద్యులు డబ్బాలతో ఐస్ క్యూబ్‌ల మధ్య ఆంబోతు వీర్యాన్ని, లేదా మగ జంతువు యొక్క వీర్యాన్ని నిల్వ చేస్తారు కదండీ మరి వాటిని ఆడ పశువు (అండంలో) గర్భాశయంలో ప్రవేశపెట్టితే ఎలా ఫలదీకరిస్తుంది?

**ఉపాధ్యాయుడు :-** ఇక్కడైనా వీర్యానికి ప్రాణం లేదు అని ఎవ్వరైనా అంగీకరించాల్సి ఉంటుంది. ఎందుకంటే మగ పశువుల నుండి సేకరించిన వీర్యమును (శుక్ర కణాలను) ద్రవ నైట్రోజన్‌లో అత్యంత శీతల వాతావరణం లో ఉంచుతారు. ఎందుకంటే వాటి తోకలలో దట్టించబడిన గ్లూకోజ్ అణువులు, మైట్రోకాండ్రియా అనే కణ భాగాలలో గల ఎంజైమ్స్ (ఉత్ప్రేరకాల) ద్వారా ATP అనే శక్తిని విడుదల చేస్తాయి. అయితే ఎంజైమ్స్ గది ఉష్ణోగ్రత వద్దనుండి గరిష్టంగా 39 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద బాగా పనిచేసి గ్లూకోజ్‌ను ఖర్చు చేస్తేనే, అవి ఆడ పశువు అండంతో కలవలేదు, కనుక ఆ కణాలలో ఉండే ఎంజైమ్స్ శీతలవాతావరణంలో అనగా మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో పనిచేయకుండా ద్రవ నైట్రోజన్‌లో ఐస్ ముక్కల మధ్యలో ఉంచి తోకభాగాలు శుక్రకణాలలో పని జరగకుండా తాత్కాలికంగా ఆపుతారు. ఇప్పుడు చెప్పండి చిన్న చీమనైనా ఆ మైనస్ శీతల వాతావరణంలో పెడితే ఆ చీమ బ్రతుకుతుందా? కదులుతుందా? కానీ శుక్రకణం ప్రాణి కాదు కనుకనే ఆ శుక్రకణాలను గది ఉష్ణోగ్రత దగ్గరకు అనగా 27 డిగ్రీల నుండి 37 డిగ్రీల సెంటీగ్రేడ్‌వద్దకు వాటినే తేగానే, అనగా ఐసు ముక్కల మధ్యనుండి తీసేసిన కొంత సమయం తరువాత గది ఉష్ణోగ్రత వద్ద మరల శుక్రకణంలో ఉన్న ఎంజైమ్స్ పని చేసి, గ్లూకోజ్ అణువులను ఖర్చుచేయించి, ఇంధనమైన ATP లు విడుదల చేసి తిరిగి శుక్రకణం పని చేసేటట్లు చేస్తారు. అప్పుడు ఆ శుక్రకణం మరలా

కదులుతుంది. మరి చిన్న బ్యాక్టీరియాను గానీ, చీమనుగానీ ఆ విధంగా శీతలీకరణంలో ఉంచిన తరువాత గది ఉష్ణోగ్రత వద్దకు తెచ్చి ఆ చీమను గానీ, చిన్న బ్యాక్టీరియాలను గానీ కదలికలు వచ్చేటట్లు చేయగలమా అని మనం ప్రశ్నించుకోవాల్సి ఉంటుంది. అందుకే అలా చేయుటకు సాధ్యం ఎందుకు కాదో వివరిచాల్సిన అవసరం లేదు, ఎందుకంటే వాటికి ప్రాణం ఆ వాతావరణంలో ఉండలేదు కనుక. ఇప్పుడైనా శుక్రకణం కదలికకు కారణం, అవి ముందుకే కదలడానికి గల రహస్యం తెలిసినట్లే కదా! ఇంకా దీని వివరం కావాలంటే **శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల** వారు వ్రాసిన **"జనన మరణ సిద్ధాంతము"** అనే గ్రంథాన్ని అసూయలేకుండా చదవగల విజ్ఞత ఉంటే, నేను వివరించిన దానికంటే ఎక్కువ సమాచారం దానిలో ఉంది చదువగలరు.

**ఎనిమిదవ విద్యార్థి :-** మాష్టారూ! ఈ విషయాలు ప్రయోగాత్మకంగా తేల్చాలంటే అందరం అసూయలేకుండా దీని విషయమై పరిశోధించాల్సిందే అని అంటాను.

**ఉపాధ్యాయుడు :-** స్వామి ప్రబోధానంద యోగీశ్వరుల వారు చెపుతున్నది కూడా అదే, దీనికి చిన్న సంఘటన గుర్తుకు వస్తూ ఉన్నది అదేమంటే 1978వ సంవత్సరంలోనే చంద్రునిలో నీరు పుష్కలంగా ఉంది అని స్వామి ప్రబోధానంద యోగీశ్వరుల వారు తెలియజేస్తే కొందరు ఎగతాళి చేశారు. ఏ విధంగా పరిశోధనలు లేకుండా చెప్పగలుగుతారు, అదియును కాక ఒక స్వామీజీ చెప్పటమేమిటి? అని అనుకున్నారు. తరువాత బహుశా 2000-2001 మధ్యలో అనుకుంటా పత్రికలలో పతాక శీర్షికలలో "నెలరాజు-జలరాజే" అనే శీర్షికలతో ముంచెత్తారు. అంటే చంద్రుని పై చాలా నీరుంది, సముద్రాలున్నాయని అదీ కొన్ని కోట్లు ఖర్చుపెట్టి మరీ

చెప్పగలిగారు కానీ స్వామి వారు ఏ పరిశోధన లేకుండా చెప్పగలిగారు. మరి 1978లో చెప్పిన చంద్రునిలో నీరుంది అని చెప్పినది వాస్తవమని 2000 వ సం॥లో తెలుసుకున్నారు. అది వాస్తవం అయినప్పుడు ఈ "గర్భస్థ శిశువుకు ప్రాణం లేదు" అనే అంశం కొద్దిగా ఆలస్యం అయినా ఒప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుంది అనేది నా ప్రగాఢ విశ్వాసం.

**ఒకటవ విద్యార్థి :-** మొన్న ఎవరో నఖిలీ స్వాములందరూ సైన్స్‌ను ఆధ్యాత్మిక కోణంతో జోడిస్తున్నారు అది వారి వలన కాదు అనే అర్థం వచ్చే విధంగా అన్నట్లు నేను విన్నాను సార్. దానికి మనం ఏమని సమాధానం చెప్పగలం.

**ఉపాధ్యాయుడు :-** స్వాములు అని పేరు పెట్టుకున్నవారు ఏదో తప్పు చేస్తే, తప్పు చెప్తే, మొత్తం స్వాములందరూ అటువంటివారే అనటం పొరపాటు. వ్యక్తి తప్పుచేయవచ్చు కానీ స్వామి అనే వ్యవస్థను పొరపాటుగా లెక్కించ కూడదు. ఆయన నఖిలీ స్వాములు అన్నారు. నఖిలీ అనే పదం ఎందుకు వాడుకలోకి వచ్చింది అనేది ప్రశ్న ఆయనే వేసుకోవాలి. దానికి జవాబు ఏమంటే చీకటి అన్నామంటే వెలుగు ఉంది, కనుకనే చీకటి అనే పేరు వాడాల్సి వచ్చింది. అలాగే నఖిలీ బంగారం ఉంది కనుకనే ఒరిజినల్ బంగారం ఒకటుంటుంది అని అనాల్సి వచ్చింది. నఖిలీ స్వాములు అన్నామంటే, ఆ నఖిలీ స్వాములలో కూడా ఒరిజినల్ స్వామి ఒకరున్నారని పరోక్షంగా అంగీకరించాలి కనుక అందులో తప్పకుండా ఒరిజినల్ స్వామిని గుర్తించుకో. ఆయన చెప్పిన దానిని పరిశోధించుకో. అప్పుడు నఖిలి అని ప్రతీసారి ప్రతి వానిని అనక్కరలేదు కదా!

**తొమ్మిదవ విద్యార్థి :-** గర్భస్థ శిశువుకు ప్రాణం లేదు అనే విషయాన్ని ప్రత్యక్షంగా చెప్పకపోయినా, దాని గురించి ఇంచుమించు అలాగే చెప్పగలిగిన

డాక్టర్స్ ఎవరైనా ఉన్నారా? అలాగని స్వామివారు చెప్పిన దానిమీద నమ్మకం లేక కాదు, సైన్స్ రంగం నుండి ఎవరైనా కొద్దిగానైనా మనతో కలిసేటట్లు వాళ్ళ పరిశోధనలు ఎక్కడైనా ఉంటే మన సిద్ధాంతాన్ని మిగతా వారు కూడా అలోచించేందుకు ఆధారం దొరుకుతుంది కదా! అని నా ఉదేశ్యం.

**ఉపాధ్యాయుడు :-** నీకు వచ్చిన ప్రశ్నే నాకూ వచ్చింది. ఆ విధంగా జరుగుటకు కూడా ప్రేరణ గురుదేవులే అని నేను నమ్ముతాను. ఆ పరిశోధనలో భాగంగా నేను ఇంటర్ నెట్ (అంతర్జాలంలో) వెతికితే నేను ఇప్పుడు చెప్పబోయే విషయం అందులో ఉంది అదేమంటే ఒక ప్రముఖ డాక్టర్ గారు చెప్పిన విషయం చదివి మీతో పంచుకునే సందర్భం వచ్చినందుకు ఆనందిస్తున్నాను. డా॥ శ్రీ మహమ్మద్ ఆలీ ఆల్ బర్ Dr. Muhammad Ali-al-Baar అనే డాక్టర్ గారు కలరు. ఆయన యు.కె. (UK) లో రోయల్ మెడికల్ సర్జన్స్ విభాగంలో ఒక సభ్యుడు. ఆయన Jeddah లో కింగ్ అబ్దుల్ అజీజ్ (Abdul Aziz University) లో కన్‌సల్టెంట్ డాక్టర్‌గా పని చేస్తున్నారు. ఆయన గర్భస్థ శిశువుల గూర్చి చేసిన పరిశోధనలో కొన్ని అంశాలు మనం చూద్దాం! అవి ఏమంటే ఆయన మాటల్లోనే....

"అసంకల్పిత కదలికల వలననే గర్భంలో శిశువు పెరుగుతుంది. (Involuntary Movements are indicative of growth of the foetus).

ఆ విధంగా అనిచ్ఛాధీన లేదా అసంకల్పిత కదలికలను గర్భస్థ శిశువు శరీరాల్లో ఆత్మలు లోపలకు శ్వాసించబడ్డాయి అని చెప్పుటకు అవకాశం లేదు.

(The Involuntary movements are not indication of the soul having breathed into it)

శరీరాలలోకి (గర్భస్థ శశువుల శరీరాల్లోకి) ఆత్మ అనేది ప్రవేశించినప్పుడే ఇచ్ఛాధీన చర్యలు జరగటం ప్రారంభమవుతాయి.

(voluntary movements which can only occur after the soul has been breathed into the body of the foetus)

గర్భస్థ శిశు శరీరంలో ఉండే గుండె చప్పుడ్లు (గుండె పని చేయటం) అనేది అసంకల్పిత చర్యగా అర్థం చేసుకోవాలి. అదే విధంగా రక్త ప్రసరణ వ్యవస్థను కూడా అనిచ్ఛాపూర్వక చర్య గానే గమనించాలి అంతే గానీ, ఆ సమయంలో గర్భస్థ శిశువులో ఆత్మ ఉన్నట్లు భావించుటకు అవకాశం లేదు. డాక్టర్లు, శాస్త్రవేత్తలు ఇచ్ఛాధీన కదలికలుగల వాటినే జీవిగా లెక్కగడతారు.

(Foetal heart beat being an involuntary movement, which is indicative of growth, not of the persence of the soul, scientists and doctors determine that the foetus is alive through voluntary movemets only)

అందుకే బ్రెయిన్ డెడ్ అని చనిపోయిన వ్యక్తి యొక్క శరీరంలో కూడా డాక్టర్లు కొంత ఔషధాలు, రసాయనాలు ఎక్కించి రక్త ప్రసరణను, గుండె కొట్టడాన్ని పని చేయించగలరు కొంత సమయం వరకు.

The heart may continue to beat and circulatory system may continue to operate with help of drugs and mens and pump that takes care of the respiratory function, person who is in the situation not regarded as being alive; rather he is dead if the brain has died according to specific conditions that must be met inorder to diagnose brain death

అని శ్రీ మహమ్మద్ అలీ ఆల్ అబర్ గారు పై విషయాలను చెప్పారు. మారి ఒక ఆధారం దొరికినట్లేనా!

**రెండవ విద్యార్థి :-** సార్ దీనిని నేరుగా చూడాలంటే Google లో ఏది టైప్ చేసి ఇంటర్‌నెట్‌లో చూడాలి.

**ఉపాధ్యాయుడు :-** అడిగావు! నీవు అడుగుతావని అనుకున్నాను ఎందుకంటే ఆ ప్రేరణకు కారణం ఆంటుంది కనుక, సరే వ్రాసుకో జాగ్రత్తగా http://www.islamnet.com/arabic/abioethics/death/moot/albar.htm/

అని టైప్ చేసి Google లో సెర్చ్ చేయండి. ఆయన ప్రొఫైల్ కూడా ఉంటుంది. ఉండండి అప్పుడే సెర్చ్ చేసేయకండి, ఇంకొకరు చెప్పిన ఆధారాన్ని కూడా పరిశీలించండి.

డా॥ జెర్రీ పొల్లాక్ (Dr. Jerry Pollock) గారు ఆయన బయోఫిజిక్స్‌లో డాక్టరేట్ చేసారు. ఆయన 30 సంవత్సరాలు పరిశోధనా అనుభవం గల వ్యక్తి. ఆయన ఎక్కువగా యునైటెడ్ స్టేట్స్-న్యూయార్క్‌లో గల Stony Brook University స్టోనీ బ్రూక్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించారు. ఆయనకూడా తన పరిశోధనాంశాలను కొంత చెప్పారు. వాటిలో మనకు సంబంధించి ఏముందని చూస్తే; చదవండి ఆయన మాటల్లోనే

"గర్భనుండి బయట పడిన శిశువు శరీరం ప్రాణవాయువు పీల్చే పని చేస్తున్నది, కాని నేను సూచించేది ఏమంటే ఈ విధంగా ప్రాణం రావడానికి, శ్వాస జరుగుటకు ఏదో గుర్తుంచలేని కారణం గలది మాత్రం కలదు. దైవికమైన ఏదో ఆత్మ శక్తి ఆ శిశువులో చేరితేగాని ఆ శిశువు ప్రాణంతో ఉండలేదు".

(There is an Exchange of incoming oxygen without going $Co_2$ Might I suggest that birth also requires so far unidentified factor. Divine soul energy to actively pull oxygen into baby's lungs.

Might I further suggest that certain percentage of soul energy is required to remain alive)

ఈ విషయాన్ని మీరు నేరుగా చూడాలంటే www. jerrypollock.com

అనే అడ్రస్‌లో Google సెర్చ్‌లో టైపు చేసి చూడండి.

**రెండవ విద్యార్థి :-** పై ఇద్దరు పెద్దలు చెప్పిన విషయంతో కొంత సందేహం తీరాయి మరియు మన స్వామి వారు చెప్పిన దానికి బయట ఇంకెవరైనా కొంతవరకైనా ఏకీభవించారా అనేవారికి ఈ పై విషయాలు తోడ్పడుతాయి అని నా ఉద్దేశ్యం.

**ఉపాధ్యాయుడు :-** పై విషయాలన్నింటినీ క్రోడీకరిస్తే గర్భస్థ శిశువుకు ప్రాణం లేదు అనే విషయం అర్థమయింది కదా! గర్భం నుండి శిశువు వచ్చిన వెంటనే గానీ, తల్లి గర్భం నుండి శిశువు వస్తూ ఉన్నప్పుడు గానీ ఆ శిశువు శ్వాస తీసుకుంటుంది అని అనుకుంటున్నప్పుడే జీవాత్మ, దానితోడుగా ఉన్న ఆత్మ అంటే Mortal Soul (జీవాత్మ) Immortal Soul (ఆత్మ) శిశువు శరీరములో ప్రవేశిస్తాయి. దానికి ప్రతిగా బిడ్డ ఏడ్వటం ప్రారంభిస్తుంది. అనగా మనమందరం ముందు శరీరాలు తయారయిన తరువాత, తల్లి గర్భమునుండి ఆ శరీరము వస్తూ ఉన్నప్పుడో, ఆ శరీరం వచ్చేసిన తరువాతో మనం మన ఆత్మతో ప్రవేశిస్తున్నాము. అదే జన్మ అదే పుట్టుక అనవలెను. అయితే జీవుడు అనగా జీవాత్మ, ఆత్మ సూక్ష్మముగా, పరమాణు రహితముగా ఉండును కనుక వాటిని మన కళ్ళు శిశు శరీరములో ప్రవేశిస్తున్నట్లు చూడలేవు. కనుకనే భగవద్గీతలో కూడా నీవు శరీరములోకి ప్రవేశించిన తరువాత దశల గురించే ఒక శ్లోకంలో శ్రీ కృష్ణుడు చెప్పాడు. బాల్య, యవ్వన, కౌమార, వృద్ధ్యాప్య అని చెప్పారు తప్ప, 'గర్భస్థ' అని కలిపి చెప్పలేదు.

అలాగే జ్యోతిష్యశాస్త్రములో కూడా ఒక వ్యక్తి భవిష్యత్‌ను చెప్పే సందర్భములో ఆయన పుట్టిన తేదీనే లెక్కిస్తారు తప్ప, ప్రాణం గర్భంలోనే వస్తే అమ్మగర్భంలో ఉన్న ఒకటవ నెలనుండి, పది నెలల కాలాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి వచ్చేది అని స్వామివారి అభిప్రాయం... నా అభిప్రాయం కూడానూ...

**విద్యార్థిని :-** ఇది వాస్తవమే కదా, పెద్దలు చెప్పిన నాలుగు దశలలో గర్భస్థ దశ ప్రస్తావన రాలేదు. జ్యోతిష్య శాస్త్రములో కూడా గర్భస్థదశ పరిగణనలో లేదు. అంటే మన పూర్వీకులకు బహుశా గర్భస్థ శిశువుకు ప్రాణం ఉండదు అని తెలిసి ఉండవచ్చు. మధ్యలో ఎక్కడో లింకు తెగిపోవటం వలన ఆ విషయం కాలగర్భంలో పడిపోయింది. ఏదేమైనా శ్రీ ప్రబోధానంద యోగీశ్వరులవారు మరలా గుర్తుచేసి చెప్తున్నందుకు, ఆయన చెప్పిన దానికి ఇన్ని ఆధారాలు ఉంటే ఇక నమ్మటమే మనవంతు అని అనుకుంటున్నాను సార్..

**ఉపాధ్యాయుడు :-** అందుకే శ్రీ స్వామివారు ఒకమాట అంటారు. అదేమంటే "నా బోధలకు వ్యతిరేఖమైన ధర్మములు ఏ మూల గ్రంథములలో లేవు. నాకు తెలియని ఆధ్యాత్మిక రహస్యములు ఏవీ లేవు. నా ధర్మములు అనుసరించిన మూల ధర్మములే అన్ని గ్రంథములలో ఉన్నవి" అని అంటారు. కొందరి ఈ మాటలలో ఆయన అహంకారంతో అంటున్నారు అని అనుకోవచ్చును, ఆ విధంగా అనుకున్నా ఫరవాలేదు...కానీ విమర్శతోనైనా సరే ఆయన వ్రాసిన 70 గ్రంథాలు చదివే ఓపిక మనకు ఉందా అనే నేను ప్రశ్నిస్తున్నాను. ఆ గ్రంథాలు చదివిన తరువాత వారు స్వామివారి మీద ఉన్న చెడు భావనకు పశ్చాత్తాపపడతారని ఖచ్చితంగా నేను చెప్పగలను.

**నాల్గవ విద్యార్థి :-** సార్! నాదో చిన్న సందేహం, అదేమంటే గర్భంనుండి బయటపడిన కొందరు శిశువులు ఏడ్వకుండా, ఉంటే డాక్టరుగారు పరీక్ష చేసి, గుండె కొట్టడంలేదు, శ్వాస లేదు అని బిడ్డ చనిపోయాడు అని చెప్పిన తరువాత కొంత సమయానికి మరల బిడ్డ ఏడ్వటం, శ్వాస ఆడడం జరుగుతాయి. మరి ముందు డాక్టర్లు శ్వాసలేదు అని చనిపోయాడు అని నిర్ధారించిన తరువాత ఎట్లా మరల ప్రాణం వచ్చింది?

**ఉపాధ్యాయుడు :-** అదేనోయ్, గర్భంనుండి తల్లి యొక్క నాడీ ప్రేరేపణల ద్వారా, పూర్తిగా తయారయి, జీవుడు ప్రవేశించేందుకు సరిపడిన శరీరం బయటకు వస్తుంది. ఈ లోగా కర్మానుసారం, ఎక్కడో మరణంలో ఈ శరీరములోనే ప్రవేశించాలన్న జీవుడు బయటకు రావటం ఆలస్యమయితే (ఈ విధముగా జరగటం అనేది వారి కర్మానుసారం ఉంటుంది) ఇక్కడ గర్భమునుండి వెలువడిన శిశుశరీరములో కదలికలు లేవు, తల్లినుండి విడిపోయాడు కనుక గుండె కొట్టలేదు, శ్వాసలు అసలు లేదు. ఈలోగా డాక్టర్సు చనిపోయాడు అని నిర్ధారణ చెపేస్తారు. ఈ లోగా జీవుడు, ఆత్మ రెండు కూటస్థంగా వచ్చి మొదటి శ్వాస ద్వారా శరీరంలో ప్రవేశిస్తాయి. అప్పుడు ఏడ్వటం ప్రారంబిస్తుంది. ఇటువంటి సంఘటనలు రోజు ఎక్కడో ఒక దగ్గర జరుగుచున్నాయి. ఇటువంటి సంఘటనలు పత్రికలలో వచ్చిన వాటిని సుమారు పది సంఘటనలను శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు వ్రాసిన **"జనన మరణ సిద్ధాంతము"** అనే గ్రంథంలో చూడవచ్చును. మరి ముందు రోజు వరకు ప్రసవం అవబోయే స్త్రీని పరీక్షించి, గుండె కొట్టుతున్నది అన్నీ సరిగ్గా ఉన్నాయి అని అన్నవారు, ఆ బిడ్డ తిరుగుచున్నది అన్నవారు, కొన్ని సందర్భములలో ఈ విధంగా బిడ్డ మరణించినట్లు నిర్ధారించటం ఏ విధంగా జరిగింది. తరువాత కొందరు శిశు శరీరాలు

కొన్ని గంటల తరువాత గుండెకొట్టుట, శ్వాస తీసుకొనుట జరిగితే దానిని 'మెడికల్ మిరాకిల్' అని ఎలా సరిపెట్టగలం. కనుక అటువంటివారు శ్రీ స్వామి వారు వ్రాసిన గ్రంథాన్ని చదివి, పరిశోధించి, వాటి ఫలితాలను మనందరికీ అందజేస్తే, సైన్స్‌లో ఆధ్యాత్మిక కోణం గురించి అందరూ తెలుసుకుంటారు కదా!

**ఐదవ విద్యార్థి :-** సార్ ఇంతకీ స్వామివారు భగవద్గీతలో ఏ శ్లోకంలో "గర్భస్థ శిశువుకు ప్రాణం లేదు" అనే విషయం ఉందని అంటున్నారు. ఆ శ్లోకం ఏ అధ్యాయములో ఉంది. ఆ శ్లోకమేది?

**ఉపాధ్యాయుడు :-** భగవద్గీతలో సాంఖ్యయోగం అను అధ్యాయములో 22వ శ్లోకంలో సూపర్‌సైన్స్ ఉంది. ఆ శ్లోకమేమంటే..

*శ్లో॥ వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరో ప రాణి।*
*తథా శరీరాణి విహాయ జీర్ణా అన్యాని సంయాతి నవాని దేహీ॥*

**భావము :-** మానవుడు పాతవస్త్రమును వదలి క్రొత్త వస్త్రమును ధరించినట్లు ఆత్మ శిథిలావస్థకు వచ్చిన పాతదేహమును వదలి క్రొత్త శరీరములో ప్రవేశించుచున్నది.

భగవంతుడు ఈ శ్లోకమున ఉదాహరణగా పాతవస్త్రము, క్రొత్త వస్త్రము అని చెప్పి పాతదేహము, క్రొత్త దేహము అని కూడా వివరించాడు. ఇక్కడ క్రొత్త వస్త్రము అనగా పూర్తిగా దర్జీ ద్వారా కుట్టబడిన వస్త్రము అని భావించాలి తప్ప, ఏదైనా గుడ్డయే కదా!యని బటన్స్ కుట్టకనే, కాలర్‌లేకనే అసంపూర్ణమైన చొక్కాను ఏ విధంగా ధరించగలమో (ధరించ లేమని) ఆలోచిద్దాం. అదే విధముగా క్రొత్త ఇల్లు అంటే స్లాబ్ వేయని ఇంట్లోకి

ప్రవేశించలేము కదా! ఇల్లు అంటే నివాస యోగ్యముగా ఉండాలి కదా! అట్లాగే ఒక జీవుడు తన ఆత్మతో సహా ఇంకొక శరీరములోకి ప్రవేశించాలన్నప్పుడు ఆ శిశు శరీరం కూడా సంపూర్ణంగా తయారయి ఉండాలి తప్ప, ఏ అవయవాలు తయారు కాని 22 రోజులనాడుగానీ, తల్లి గర్భములో కదలికలు మొదలైన ఆరు నెలల శరీరములోకిగానీ, (అనగా సగం తయారయిన శరీరంలో ఆత్మ ఎట్లు ప్రవేశిస్తుంది), ప్రాణం ఎట్లు వస్తుంది అని మనము ఆలోచించాలి. పాత శరీరమును వదలిన ఆత్మ, పూర్తిగా తయారై క్రొత్తది అనిపించుకున్న శరీరములో చేరుచున్నదని తెలుసుకోవాలి. అదెలాగంటే, సగం కుట్టిన, నేయబడిన వస్త్రాన్ని ఎట్లా ధరించలేమో, సగం కట్టిన ఇంట్లోకి ఎలా ప్రవేశించలేమో, అలాగే పూర్తిగా తయారవని శరీరంలోకి జీవుడు (జీవాత్మ) ఆత్మతో సహా ప్రవేశించలేదు అని శ్రీకృష్ణుని యదార్థ భావన. ద్వేషంతో ఆ భావార్థాన్ని ప్రక్కకు పెట్టి గ్రంథాన్ని ప్రక్కకు పడేయకండి...పరిశోధించండి...పరిశీలించండి... అప్పుడే నమ్మండి... ఇంకా ఈ విషయమై సంపూర్ణ వివరణ కావాలంటే శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు వ్రాసిన **"త్రైత సిద్ధాంత భగవద్గీత"** ను చదవండి.. మీకే తెలుస్తుంది. ఆ గ్రంథములో ఎంత లోతైన వైజ్ఞానిక, ఆధ్యాత్మిక కోణం ఉందో తెలుస్తుంది. అదియునూ కాక అండజ, పిండజ, ఉద్భిజముల జన్మలను సైతం వైజ్ఞానికంగా వివరించారు. అన్నింటికీ ఒకే పద్ధతే వర్తిస్తున్నదని తెలియాలాంటే ఈ రోజే గ్రంథాన్ని చదవటానికి ప్రయత్నం మొదలు పెట్టండి.

**నాల్గవ విద్యార్థి :-** సార్! ఇప్పుడు గర్భస్థ శిశువుకు ప్రాణం లేదు అని చెప్పినచో, కొందరు తప్పుగా అర్థము చేసుకొని దానిని ఒప్పుకునేందుకు సిద్ధమైననూ, దానిని జీర్ణించుకోలేని వారు ఎవరైనా మీరు ఈ విధంగా

చెప్పటం వలన భ్రూణహత్యలు పెరిగిపోవా? అని ప్రశ్నించవచ్చు కదా! ఎందుకంటే పిండముకు ప్రాణంలేదు అనేది ఋజువు అవుతున్నది కదా! తద్వారా ఈ విషయం ప్రక్కత్రోవబట్టే అవకాశము ఉంది కదా! బహుశా ఎవరైనా ఈ ప్రశ్నవేస్తే మనము సమాధానం సిద్ధంగా ఉంచాలి కదా! అనేదే నా అభిప్రాయం.

**ఉపాధ్యాయుడు :–** మంచి ప్రశ్న వేశావు. అయితే స్వామివారు అందించిన సమాచారం నాకు అర్థమయినంతలో చెప్పగలను. ఇంకా నీకు అర్థము కానిచో, నీకు శ్రద్ధ ఉన్నచో పూర్తి సమాధానం సంపూర్ణంగా లభించగలదు. అది నా ప్రగాఢ నమ్మకం, అనుభవం. కనుక ముందు నాకు అర్థమయినది చెప్తున్నాను విను. మన సిద్ధాంత వివరణలో ఎక్కడా భ్రూణ హత్యలను ప్రేరేపించలేదు. ఆ విధంగా చేయకూడదనే చెప్పారు. జీవుడు ఉండేందుకు తయారవుతున్న శరీరాన్ని లేకుండా చేస్తున్నామంటే, పరోక్ష హత్య చేస్తున్నట్లుగానే స్వామి వారు వివరణ ఇచ్చారు. ఆదిలోనే అంతమై పోవు వారిని, ఈ పరోక్ష హత్యలు నివారించుటకు న్యాయస్థానములు, న్యాయాధీశులు ముందుకు రావాలని కోరుచున్నామని, స్వామివారు వ్రాసిన **"త్రైత సిద్ధాంత భగవద్గీత"**లో 126 వ పేజీలో ఉంది చూడండి. అంతేగానీ ఇందులో ప్రక్కద్రోవ బట్టుటకు స్వామి వారు ఏమీ అసత్యం చెప్పలేదు కదా! జీవుడు ప్రవేశించుటకు శరీరము తల్లి గర్భములో తయారవుతుంటే, ఆ జీవుడు ప్రవేశించేందుకు వీలులేకుండా నీవు అబార్షన్స్ చేస్తూ ఉంటే, చేయించుకుంటూ ఉంటే, ప్రవేశించబోయే జీవుని హక్కును కాలరాస్తున్నట్లే కదా! జీవించే హక్కును ఎవరూ హరించేందుకు అవకాశం లేదని మన రాజ్యాంగంలోనే కలదు కనుక ఒక విధంగా పరోక్షంగా జీవించే హక్కును ఉల్లంఘన క్రింద ప్రపంచపరంగా నేరమే అగునని శ్రీ స్వామివారి భావన. కనుక ఆ

విధంగా పరోక్ష భ్రూణ హత్యలు చేయవద్దనే ఆయన ఉద్దేశ్యం. ఈ విషయంలో ఎవరూ తప్పుగా అర్థం చేసుకోవద్దండి అని విజ్ఞప్తి చేస్తున్నాను.

**నాల్గవ విద్యార్థి :-** సార్! ఈ ప్రశ్న అడిగి మిమ్మల్ని ఇబ్బంది పెడితే క్షమించండి.

**ఉపాధ్యాయుడు :-** అంత పెద్దమాట అనవద్దు. ఒక విధంగా సందేహం మనలో ఉంచుకోవటం మంచిది కాదు. నీకు తోచిన సమాధానం చెప్పాను. ఇంకా వివరం శ్రీ స్వామి వారు అందజేస్తారేమో వేచిచూద్దాం. అదియునూ శ్రీ స్వామివారు చెప్పిన సంచలనాత్మక విషయాలు యువకులకే ఎక్కువగా అర్థం అవుతున్నవి. అందుకే స్వామివారు 50 సంవత్సరములు దాటిన వారికి ఈ సంచలనాలు జీర్ణించుకునే పరిస్థితి ఉండదు. వారిని ఏమీ అనవద్దండి. వారికి దేనియందు శ్రద్ధ ఉందో అందులోనే ఉండనివ్వండి. ఒక్కసారి మనం చెప్పే ప్రయత్నం చేయవచ్చు. వారికది రుచించకపోతే పదే పదే చెప్పవద్దు అని అంటుంటారు. ఈ సందర్భంలో ఒక ప్రముఖ సంస్కర్త అయిన ఫ్రెడ్రిక్ డగ్లస్ గారు (Fredrick Douglass) చెప్పిన ఒక మాట గుర్తుకు వస్తున్నది.

"It is Easier to build strong children than to repair broken men"

"కృంగిపోయిన పెద్దలను మరమ్మత్తు చేయుట కంటే సత్తువ కలిగిన మరియు ధృఢమైన వారిగా పిల్లలను తయారు చేయుట లేదా నిర్మించుటే సులభము" అని అన్నారు. కనుక విద్యార్థులుగా మీరు ఈ విషయాలపై పరిశోధించి, అసలైన శ్రీకృష్ణుని యదార్థ భావనను, దేవుడు ఉన్నాడు అనే ధృఢ భావనను అందరికీ కలిగింప చేసి, జ్ఞాన పథంలోకి, మతాలను సైతం విడిచిపెట్టి, జ్ఞానం అనే పథంలోకి చేరాలని ఆకాంక్షిస్తున్న శ్రీ స్వామి వారి అడుగుజాడల్లో

వెళ్ళి, ఆయన చెప్పే జ్ఞాన అమృతాన్ని త్రాగి, ఆ విషయాలను మన జీవితాలకు అన్వయించుకుని మోక్షమార్గానికి బాటలు వేద్దాం రండి.

**విదార్థులు :-** తప్పకుండా అలాగే చేస్తాం అని మాట ఇస్తున్నాం మాష్టారూ. ఈ విషయాలను మా తోటి మిత్రులందరికీ చేరవేస్తాం. జ్ఞానపథంలోకి అందరం వచ్చేరోజు దగ్గరలోనే ఉంది అనే నమ్మకంతో ఈ క్షణం నుండే కదులుతాం...

**ఉపాధ్యాయుడు :-** శుభ ఆకాంక్షయే.... **శ్రద్ధావాన్ లభతే జ్ఞానమ్**

అయితే మీకు గుండె మార్పిడి గురించి కొద్దిగా వివరించగలిగాను ఇప్పుడు ఈ తర్వాత పేజీలోని పేపర్ కటింగ్ చూడండి. మనిషి మరణించిన తర్వాత 30 నిమిషాల వరకు ఆ మృత శరీరంలోనే గుండెను తిరిగి కొట్టుకునేలా చేశారు శాస్త్రవేత్తలు. ఈ కోణంలో ప్రాణాన్ని నిర్వచిద్దాం. గుండెకొట్టుట కొనసాగితే, ప్రాణం పోయింది అని రెండు మాటలు ఒకసారి వాడితే ప్రాణానికి సంకేతం గుండె కొట్టుకొనుట కాదని తేలిపోయింది కదా! పరమాణు రహితమైనదేదో పోయింది అనే కదా మనందరి ఉద్దేశ్యం ఆ పోయిందని మీరు నిర్వచించలేనిది ఏదైతే ఉందో దానినే శ్రీస్వామివారు మరణ రహస్యంలో జీవాత్మ, ఆత్మతో కలిసి శరీరం నుండి ఎప్పుడు వెళ్ళునో అదే మరణం లేదా చావు, అవి తిరిగి ఏ శరీరంలో మొదటి శ్వాసతో ఆత్మ, జీవాత్మ ప్రవేశించునో అదే జననం అని చెప్పినదానిని తప్పక అంగీకరించాల్సిందే.


మరి ఇక్కడ గుండెను రసాయన చర్యలు జరిపింపజేసి ఒక యంత్రమువలె పని చేస్తుంది అని అంటున్నారు. అదే పనితీరు తల్లిగర్భంలో ఆ రసాయన చర్యలు తల్లినుండి వెళుతున్న నాడీ స్పందనలు అసంకల్పిత

సెప్టెంబర్ | 8 | 2015 | సాక్షి - మంగళవారం

సాక్షి / జాతీయం / అంతర్జాతీయం

# గుండెకు మళ్లీ జీవం!

వాషింగ్టన్: మనిషి మరణించాక కూడా వారి గుండె తిరిగి బతికితే..? గుండె జబ్బుతో బాధపడుతున్న మరొకరికి ఆ గుండె ప్రాణ



దానం చేస్తే..? వీటితోపాటు ఆ మృత శరీరం లోని కాలేయం, కిడ్నీలు వంటి అవయవాలనూ ప్రాణం ఉండేలా చేసి, అవసరమైనవారికి అమర్చగలిగితే..? ఎంతో అద్భుతం కదూ. ఇలా మరణించిన మనిషిలోని గుండెను సైతం తిరిగి కొట్టుకోగలిగేలా చేసే అద్భుతమైన పరికరాన్ని అమెరికాలోని ట్రాన్స్‌మెడిక్స్ సంస్థ శాస్త్రవేత్తలు రూపొందించారు. ప్రస్తుతం బ్రెయిన్‌డెడ్ (మనిషి మెదడు మరణించినా.. మిగతా శరీరం, అవయవాలు బతికే ఉండే) వారి నుంచి గుండెను తీసి అవసరమైన వారికి అమర్చుతున్నారు. కానీ మరణించిన మనిషిలోని గుండెకు రక్తాన్ని, పోషకాలను సరఫరా చేసి దానిని తిరిగి కొట్టుకోగలిగేలా శాస్త్రవేత్తలు చేయగలిగారు. అంతేగాకుండా ఆ గుండెను ఆ మృత శరీరంలోనే ఉంచి ఆక్సిజన్‌తో కూడిన రక్తం, పోషకాలను కాలేయం, కిడ్నీలకు అందేలా చేయగలిగారు. తద్వారా ఈ గుండెతో పాటు కాలేయం, కిడ్నీలు కూడా చెడిపోకుండా ఉన్నాయి. వీటిని అవయవ మార్పిడి అవసరమైన వారికి అమర్చి ప్రాణ దానం చేయగలిగారు. ఇలా బ్రిటన్, ఆస్ట్రేలియాల్లో ఇప్పటికే 15 మంది మరణించిన వారి గుండె, ఇతర అవయవాలను తిరిగి బతికించగలిగామని... అవసరమైనవారికి అమర్చామని బ్రిటన్‌లోని పాప్‌వర్త్ ఆస్పత్రి వైద్యుడు స్టీఫెన్ లార్జ్ చెప్పారు. ఈ పరికరం ధర దాదాపు రూ.కోటిన్నర వరకు ఉంటుందని, మనిషి మరణించిన తర్వాత 30 నిమిషాల వరకు కూడా గుండెను తిరిగి కొట్టుకొనేలా చేయవచ్చని పేర్కొన్నారు.

# బెంగళూరులో మరో 'గుండె' మారింది!

**పశ్చిమ బెంగాల్ వ్యాపారికి పునర్జన్మనిచ్చిన వైద్యులు**

బెంగళూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): అత్యాధునిక వైద్య సేవలకు బెంగళూరు ఆసుపత్రులు చూపుతున్న చొరవ ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెస్తోంది. ఇప్పటికే బెంగళూరు నుంచి చెన్నైకి విమానంలో రెండుసార్లు గుండెలను తరలించి శస్త్ర చికిత్సలు చేసి విజయం సాధించారు. అదే రీతిలో శనివారం కూడా మరో గుండె మార్పిడి నిర్వహించి, ఓ వ్యాపారికి పునర్జన్మనిచ్చారు. నగరంలోని గోకుల్‌నగర్ ఎం.ఎస్.రామయ్య ఆసుపత్రి నుంచి 24 కిలోమీటర్ల దూరంలోని ఉత్తరహళ్లి బీజీఎస్ గ్లోబల్ ఆసుపత్రికి గుండెను తరలించారు. నగరానికి చెందిన మారప్పనపాళ్య నివాసి బాలాజీ (21) కొత్త సంవత్సర వేడుకల్లో వేగంగా ద్విచక్రవాహనాన్ని వేగంగా నడిపి ప్రమాదానికి గురయ్యాడు. రెండు రోజుల పాటు ఎం.ఎస్.రామయ్య ఆసుపత్రి వైద్యులు విశ్వ ప్రయత్నం చేసి, అతను బతకడం కష్టమేనని తేల్చారు. మరణానంతరం అతని అవయవాలను దానం చేసే విషయంపై తల్లి మహేశ్వరితో చర్చించారు. అందుకు ఆమె అంగీకరించడంతో డాక్టర్ ఆనంద్ సుబ్రమణ్యంతోపాటు ఐదుగురు వైద్యుల బృందం శస్త్ర చికిత్స నిర్వహించి, నేరుగా బీజీఎస్ గ్లోబల్ ఆసుపత్రికి గుండెను తరలించి పశ్చిమబెంగాల్ రాష్ట్రం హుగ్లీ జిల్లాకు చెందిన 28 ఏళ్ల బంగారు వ్యాపారికి అమర్చారు. కొన్నేళ్లుగా గుండె జబ్బుతో బాధపడుతున్న వ్యాపారికి బీజీఎస్ వైద్య బృందం డాక్టర్ వెంకటరమణతో పాటు మరో ఐదుగురు ఆయనకు గుండెను అమర్చారు. 24 కిలోమీటర్ల ప్రయాణానికి 20 నిమిషాలు పట్టగా బాలాజీ నుంచి గుండె సేకరించడంతో పాటు పశ్చిమ బెంగాల్ వాసికి అమర్చేందుకు 2.45 గంటల సమయం పట్టింది. అద్భుతమైన ఆపరేషన్ చేశారని ప్రజా ప్రతినిధులతోపాటు ప్రజా సంఘాలు వైద్యులను కొనియాడారు.

చర్యగా ఆ గుండె ప్రాణం లేకపోయినా కొట్టగలదు అని ప్రయోగంలో తేలినా దానిని గర్భస్థశిశువుకు అనుసంధానించి పరిశీలించక పోవటాన్ని మనము ఏమి అనుకోవాలో ఆలోచించండి. గర్భస్థబిడ్డలో ఉన్న కదలికలు అసంకల్పిత చర్యలు. గర్భస్థ తల్లిలో ఆ శిశుశరీరం ఒక అవయవంగా పెరుగుగున్నదనే దిశలో ఎందుకు పరిశోధించకూడదు. ఒక్కసారి యోచించండి. అలోచించండి. అనుసరించండి. గుండె మార్పిడులు జరిగాయి అనే ప్రాధమిక అవగాహన అందరికీ తెలుసు. వార్తలలో చూసాం. అయితే అవి చూడని విద్యార్థులులకు అందులో సంశయం ఉండవచ్చు. అందుకు సాక్ష్యంగా ముందుగల పేజీలలో ఉన్న పేపర్‌కటింగ్ చూడండి.

గర్భస్థ శిశువు గుండె కొట్టుకొనుట ప్రాణానికి సంకేతం కాదు అనే దానికి సాక్ష్యం.

**విద్యార్థులు :-** చదివాం మాష్టారు. చాలా సందేహాలు, శ్రీ స్వామి వారు చెప్పిన గర్భస్థ శిశువుకు ప్రాణం లేదు అనే విషయాలు కూడా అర్థమయ్యాయి.

ఖుర్‌ఆన్ గ్రంథములో తప్పుగా అర్థము చేసుకొను వాక్యములు ఎన్నో గలవు. ఆ వాక్యములను అర్థము చేసుకోవాలంటే ఎంతో విచక్షణా బుద్ధి, శాస్త్రీయదృక్పథము అవసరము. ఆ రెండూ లేనివారు వాక్యములను తప్పుగా అర్థముచేసుకొను అవకాశము గలదు. ఖుర్‌ఆన్ అంతిమ దైవగ్రంథమగుట వలన అందులోని కొన్ని వాక్యములు శాస్త్రవేత్తలకు కూడా అర్థముగాని సైన్సుతో నిండియుండును. శాస్త్రవేత్తలు వంద సంవత్సరములు పరిశోధన చేసి కనుగొను విషయములు ఖుర్‌ఆన్‌లో ముందే చెప్పబడియున్నవి. అటువంటి వాటిలో సూరా 6, ఆయత్ 95 వాక్యము ఒకటి కలదు. ఈ వాక్యములోని అసలయిన సమాచారమును బయటికి తీసి చెప్పుటకు భౌతిక

శాస్త్రవేత్తలకు వేయి సంవత్సరముల కాలము పట్టవచ్చును. ఈ వాక్యము చూచేదానికి చిన్నగాయుండినా అర్థము అగమ్యగోచరముగాయుండును. చాలామంది ముస్లీమ్‌లు ఈ వాక్యమునకు పూర్తిగా తప్పు అర్థమును చెప్పుకోవడము జరిగినది. ఇటువంటి వాక్యములు ఖుర్‌ఆన్ గ్రంథములో తలమాణిక్యములాంటివి. ఇటువంటి తలమాణిక్యములాంటి వాక్యములు అంతిమ దైవగ్రంథములో ఎన్నోగలవు. అటువంటి గొప్ప వాక్యము లన్నిటికీ సాధ్యమున్నంతవరకూ మేము వివరమును అందించాలని ప్రయత్నిస్తున్నాము. దానికొరకే ఈ గ్రంథమును వ్రాయను మొదలుపెట్టాము. దేవుడు మా ద్వారా గొప్పవాక్యములన్నిటికీ వివరమును అందిస్తాడని తలుస్తున్నాము. సూరా 6, 95వ వాక్యము ఏమిటో ఇప్పుడు చూస్తాము.

**(6-95) "నిస్సందేహముగా విత్తనాన్ని, టెంకను చీల్చేవాడు దేవుడే. ఆయన జీవమున్న దానిని జీవము లేనిదానిలో నుంచి తీస్తాడు. జీవము లేనిదానిని జీవమున్న దానిలోనుంచి తీసేవాడు ఆయనే (దేవుడే). ఆయనే నిజమైన దేవుడు. మరి అలాంటప్పుడు మీరు సత్యమునుండి ఎటు మరలి పోతున్నారు."** ఇదే విషయమునే ఖుర్‌ఆన్ గ్రంథములోనే మరొక చోట కూడా ఇలా చెప్పడము జరిగినది. సూరా 3, ఆయత్ 27లో ఇలా చెప్పారు చూడండి. **(3-27) "నువ్వే రాత్రిని పగలులోనికి ప్రవేశింప జేస్తావు. పగలుని రాత్రిలోనికి తీసుకెళతావు. నువ్వే నిర్జీవమైన వాటినుంచి జీవమున్న వాటిని తీస్తున్నావు. మరి నువ్వే జీవమున్న వాటినుంచి నిర్జీవమైన వాటిని వెలికితీస్తున్నావు. ఇంకా నీవు కోరిన వారికి లెక్కలేనంత ఉపాధిని ఇస్తున్నావు."** ఇదే విషయమునే సూరా 30, ఆయత్ 19లో ఇలా చెప్పడము జరిగినది చూడండి. **(30-19) "ఆయనే సజీవిని నిర్జీవినుంచి, నిర్జీవిని సజీవినుంచి వెలికి తీస్తాడు. ఆయనే**

**భూమి మృతి చెందిన తర్వాత దానికి ప్రాణముపోస్తాడు. మీరు కూడా అలాగే తీయబడుతారు."** ఈ మూడు వాక్యములలో చెప్పిన సారాంశము ఒక్కటిగానే యున్నదిగానీ, దీని వివరము మాత్రము చాలా గొప్ప రహస్యముగాయున్నది. ఖుర్ఆన్ గ్రంథము తనకంటే ముందు వచ్చిన తౌరాతు గ్రంథమును ధృవీకరించుటకే వచ్చినదని సూరా 5, ఆయత్ 44లో చెప్పారు చూడండి. **(5-44) "మేము తౌరాతు గ్రంథమును (భగవద్గీతా గ్రంథమును) అవతరింపజేశాము. అందులో మార్గ దర్శకము, జ్యోతి ఉన్నవి. తౌరాతు ఆధారముగానే ముస్లిములయిన ప్రవక్తలు, రబ్బానీలు, ధర్మవేత్తలు, యూదులు తమ సమస్యలను పరిష్కరించేవారు"** అని కలదు. అందువలన ఇప్పుడు అర్థముకాని ఈ వాక్యము వివరమును తెలియుటకు తౌరాతు గ్రంథమునే ఆధారము చేసుకొని చూస్తాము. అట్లుచూడగా భగవద్గీతలో సాంఖ్య యోగమున 22వ శ్లోకములో ఈ వాక్యములకు ఆధారము దొరుకుచున్నది.

మేము తెలియజేయు బోధ జీవునకు, ఆత్మకు సంబంధించిన విషయము, కావున జీవముగల సమస్త జీవరాసులకు వర్తించును. జన్మ అనునది ఒక్క మానవునికేకాక అన్ని జీవరాసులకున్నది. అందువలన క్రిమి, కీటక, పశు, పక్షి, మృగాదులకు కూడా మా బోధ వర్తించును. ఈ మా మాటలువిన్న కొందరికి ఒక సంశయమేర్పడి "కోడి గ్రుడ్డునకు గర్భములో జీవమురాక బయటికి వచ్చిన తరువాత వస్తుందనుకొనుటకు అది చలనరహితమైనదిగా ఉన్నది. చలనములేని కోడిగ్రుడ్డుకు ప్రాణము లేదనుకొనుటకు గ్రుడ్డులోనే పిల్ల ప్రాణము కలిగి బయటకు వచ్చుట చూచుచూనే ఉన్నాము. గ్రుడ్డునుండి పుట్టు జీవులకు మీరు చెప్పిన బోధ ఎట్లు వర్తించును? గ్రుడ్డులో జీవమున్నట్లా లేక గర్భము నుండి బయటకు

వచ్చిన గ్రుడ్డునందు జీవుడు చేరినట్లా" అని అడుగవచ్చును. ఈ అనుమానమును తెలుసుకొనిన అండజముల విషయమంతయూ అర్థమగును. అందువలన కోడిగ్రుడ్డు విషయము తెలుసుకొందాము.

గ్రుడ్డు నుండి పుట్టు ప్రాణులకు, పిండములనుండి పుట్టు ప్రాణులకు జన్మ విషయములో కొద్దిగా మార్పుగలదు. జన్మ విషయములో అండజ, పిండజములకు బేధముండినా, సిద్ధాంతము మాత్రము అన్నిటికీ ఒకటిగానే ఉండును. అండజములకు పిండజములకు, భూజములకు (చెట్లు) మొదలగు వాటికి మొదటి శ్వాసతోనే జన్మ కలుగుచున్నదను సిద్ధాంతము వర్తించును. కోడి జన్మను వివరించుకొనిన కోడికి యుక్త వయస్సు వచ్చిన వెంటనే శరీరములో కొన్ని పదార్థములు తయారై గుండ్రని ఆకృతి ధరించుచూ దిన దినము పెరిగి అండాకృతికి చేరుకొనును. కోడి శరీరములో అండమునకు అవసరమైన పదార్థములు తయారవుతున్న సమయములో కోడిపెట్ట పుంజులతో సంబంధము ఏర్పరచుకొనును. పుంజుతో సంపర్కము జరిగినప్పుడు ఆ సంపర్క ఫలితముగా ఒక పదార్థము పెట్టకోడి శరీరములో అండము కోసము తయారవుతున్న పదార్థములతో కలుసుకొనును. ఈ విధముగా కోడి శరీరములో తయారైన పదార్థములు కొన్ని అండముగా మారి బయటికి వచ్చును. కోడి ప్రతిదినము ఒక అండమును తయారు చేయును. బయటికి వచ్చిన అండమును పరిశీలించిన అందులో తెల్లసొన, పచ్చసొన అను పదార్థములు కనిపించును. ఈ పదార్థములలో ఏమాత్రము ప్రాణములేదు. అందువలన గ్రుడ్డుకు ప్రాణము లేదని చెప్పవచ్చును. పిండము బయటికి వచ్చిన వెంటనే ప్రాణమొచ్చినట్లు అండము బయటికి వచ్చిన వెంటనే ప్రాణము అందులో ప్రవేశించదు. ఇదియే అండజములకు, పిండజములకు గల భేదము.

అండములోని పదార్థములు నిర్జీవములైనవై, ఆ పదార్థములు తగిన వాతావరణములో మార్పుచెందునవై ఉండును. కోడి గ్రుడ్డు $40^0$ డిగ్రీ సెంటిగ్రేడు ఉష్ణోగ్రతలో మార్పు చెందునదై ఉండును. మిగతా వేరువేరు జాతి గ్రుడ్లకు వేరువేరు ఉష్ణోగ్రత అవసరమై ఉండును. తగు ఉష్ణోగ్రతకు పదార్థములలో రసాయనిక మార్పు జరుగునట్లు అండములు నిర్మింపబడి యుండును. అండములో కోడిపిల్ల శరీరము తయారగుటకు అవసరమైన పోషకపదార్థములు, విటమినులు మరియు ఇతర పదార్థము లతో నిర్మింపబడి ఉండును. చేతిబాంబులో రసాయనిక పదార్థములు నింపబడియున్నట్లు, కోడిగ్రుడ్డులో కూడా రసాయనిక పదార్థములు నింపబడియున్నవి. చేతిబాంబుకు ఎప్పుడు ఒత్తిడికలుగునో అప్పుడది ప్రేలునట్లు, గ్రుడ్డుకు కూడా ఎప్పుడు తగిన వేడి తగులునో అప్పుడు పిల్లగా మారుటకు మొదలిడును.


తల్లికోడి గ్రుడ్ల మీద పొదిగినపుడు కోడి శరీరములోని వేడి గ్రుడ్లకు తగులుట వలన గ్రుడ్డునందు పదార్థములు మార్పు చెందుచూ పిల్లగా తయారగును. గ్రుడ్డులో పచ్చసొన భాగములో మధ్యన ఒక గుండ్రని పదార్థముండును అది వేడి తగిలిన వెంటనే మార్పు చెందుటకు మొదలిడును. మధ్యభాగములోని పదార్థమునే మనము పురుష బీజముగా లెక్కించుకోవలయును. పచ్చసొన, తెల్లసొన వినియోగము వలన ఈ పదార్థము పెరుగుచున్నది. కావున తెల్ల, పచ్చసొనలను స్త్రీ కణములుగా లెక్కించుకొనుచున్నాము. తగిన వేడి తగిలినప్పుడే గ్రుడ్డులో ఇమిడియున్న పురుషకణము స్త్రీకణ పదార్థములు కలిసిపోయి, పురుషకణము వృద్ధి చెందుచూపోయి, కొద్దిరోజులకు పూర్తి పిల్లగా తయారగును. మానవులకు పురుషకణము గర్భాశయములోనే స్త్రీ కణముతో కలియును. కోడిగ్రుడ్డుకు

వేడిమి తగిలినవెంటనే గ్రుడ్డునందు బీజకణము మార్పు చెందుటకు మొదలిడును. గ్రుడ్డులో పూర్తి పిల్లశరీరము తయారగుటకు 21 దినముల కాలము పట్టును. పిల్లగా మార్పు చెందుకాలము అన్ని జాతి గ్రుడ్లకు ఒకే మాదిరియుండదు. ఒక్కొక్క జాతికి ఒక్కొక్క కాలపరిమితియుండును. $40^0$ సెంటిగ్రేడు ఉష్ణముకంటే ఎక్కువ వేడిలో గ్రుడ్డులోని పదార్థము చెడిపోవును. అందువలన ఎండాకాలము కోడిగ్రుడ్లు పిల్లలుగా మారుట తక్కువగా ఉండును. గ్రుడ్లు కోడి క్రిందనేకాక వాటికి తగిన వాతావరణములో ఎక్కడైనా పిల్లలుగా మారగలవు. ఈ కాలములో గ్రుడ్లను పిల్లలుగా తయారు చేయు యంత్రములు కలవు. ఆ యంత్రములలో గ్రుడ్డుకు కావలసిన వేడిని అందజేయుదురు. కావున గ్రుడ్డు పిల్లగా మార్పు చెందుచున్నది వీటినే (Incubators) అందురు. కొన్నిచోట్ల కుండలోవుంచిన గ్రుడ్డు కూడా పిల్లగా మార్పుచెందిన సంఘటనలు ఉన్నాయి. పుంజుకోడితో సంబంధము లేని పెట్టకోళ్ళు కూడా గ్రుడ్లు పెట్టును. ఆ విధముగా పెట్టబడిన గ్రుడ్లు పొదగ వేసినప్పటికీ పిల్లలుగా తయారుకావు. కారణమేమనిన ఆ గ్రుడ్డునందు పురుష బీజములేదు. గ్రుడ్డులో తెల్లసొన, పచ్చసొన, మిగతా అన్ని స్త్రీ పదార్థములుండును. కానీ పచ్చసొన మధ్య భాగములో పురుష కణముండదు. పురుషకోడి సంపర్కము చెందిన కోడిగ్రుడ్డు మాత్రమే పురుష బీజము కలదిగావుండును. ఒక్కొక్క గ్రుడ్డుకు ఒక్కొక్క సంపర్కము ఉండవలెను. ఒక సంపర్కమే అన్ని గ్రుడ్లలో బీజముకాదు. అందువలన గ్రుడ్లు పెట్టుకోడి ఒక విధముగా ఈల వేయుచూ పుంజుకోడిని ఆకర్షించుచూ ప్రతి దినము త్రొక్కుళ్ళు (సంపర్కము) పడుచుండును.

మానవులకు గర్భకోశములో మావియందు శిశువు తయారైనట్లు అండజములకు గ్రుడ్డునందు పిల్ల తయారగును. మావియందు తయారైన

శిశువుకు ప్రాణములేనట్లు, గ్రుడ్డునందు తయారైన పిల్లకు ప్రాణముండదు. ఇక్కడ ముఖ్యముగా గమనించవలసిన విషయమేమనగా! మావినుండి ప్రసవింపబడిన శిశువుకు బయట ప్రాణము వస్తున్నది. కానీ అండములో తయారైన పిల్ల శరీరమునకు గ్రుడ్డునుండి బయటికి రాకమునుపే గ్రుడ్డునందే ప్రాణమొస్తున్నది. పిండజములకు మొదటి శ్వాసతోనే ప్రాణమొస్తున్నది. అండజములకు కూడా మొదటి శ్వాసతోనే ప్రాణమొస్తున్నది. నిర్జీవమైన పిల్ల గ్రుడ్డుయొక్క పెంకును చీల్చుకొని రాలేదు. పెంకును పగులగొట్టు కొనుటకు అవసరమైన శక్తి ప్రాణముండినప్పుడే లభ్యమగును. అందువలన పెంకును పగులకొట్టుకొని బయటకు వచ్చు నిమిత్తము, పిల్లకు లోపలనే ప్రాణమొచ్చు ఏర్పాటు దేవుడు చేసియుంచాడు. జీవుడు నివాసము చేయుటకు యోగ్యముగా శరీరము ఎప్పుడు తయారైనదో, అప్పుడు ఆ శరీరమునందు వేరొక జీవుడు మొదటి శ్వాసతో ప్రవేశించునను సిద్ధాంతము అందరికీ తెలిసినదే. ఆ ప్రకారము గ్రుడ్డులో తయారైన పిల్లశరీరములోనికి జీవుడు మొదటి శ్వాసతో ప్రవేశించుచున్నాడు. ఇక్కడ కొందరికి ఒక సంశయమేర్పడవచ్చును. శ్వాస జరుగుటకు గాలి అవసరముకదా! బయటి గాలి లోపలికి రాకనే కోడిపిల్ల ఎట్లు శ్వాసించగలదని అడుగవచ్చును. దానికి సమాధానమేమనగా! తల్లికోడి శరీరములో గ్రుడ్డు తయారైనప్పుడే గ్రుడ్డునందు పిల్లగా మారుటకు అవసరమైన పదార్థములన్నియూ నింపబడి, ఆ పదార్థములన్నియూ ఒక పొరలో బంధింపబడియుండును. ఆ పొరకూ పెంకుకూ మధ్య ఒక ప్రక్కన కొద్దిగా ఖాళీ స్థలముండును. దానియందు గాలి నింపబడియుండును. గ్రుడ్డులో గాలి ఎక్కడున్నది తర్వాత పేజీ పటములో చూడవచ్చును.

అండమునందు పూర్తిగా తయారైన పిల్లయందే జీవుడు ప్రవేశించును. పిల్ల తయారైన చివరి సమయములో పలుచని పొర చినిగి పోయి గ్రుడ్డు అంతయూ పిల్ల శరీరము ఆక్రమించియుండును. పొర చినిగిన తరువాత గాలి గ్రుడ్డంతయూ వ్యాపించియుండును. గ్రుడ్డులో గాలియుండుట వలన జీవుడు పిల్ల శరీరములోనికి మొదటి శ్వాసతో ప్రవేశించుచున్నాడని తెలుసుకొనుము. పిల్ల శరీరములోనికి ప్రవేశించిన జీవుడు గ్రుడ్డు లోపలయుండిన గాలిని శ్వాసించుచుండును. అట్లు కొన్ని నిమిషములు శ్వాస జరిగిన తర్వాత ఆ గాలిలోని (ఆక్సిజన్) ప్రాణవాయువు అయిపోవును. అప్పుడు శ్వాస జరుగుచుండినప్పటికీ ఆ శ్వాసలో ప్రాణ వాయువు లభించనందువలన పిల్ల ఉక్కిరిబిక్కిరగును. తన్నుకొనుటకు ప్రారంభించును. దిక్కుతెలియక పెంకును ముక్కుతో పొడుచును. పిల్ల తన్నుకొనునపుడు ముక్కుతో పొడచినపుడు పెంకు చిన్న రంధ్రముపడి




1) గాలి గది, 2) పలుచని పొర, 3) పెంకు, 4) తెల్ల సొన, 5) పురుష కణము, 6) పచ్చ సొన.

తరువాత పగిలిపోవును. అప్పుడు బయట గాలిలో పిల్ల బ్రతుకు సాగించును. ఇదే విధముగా అండజములన్నిటికీ జన్మ కలుగుచున్నదని తెలుసుకొనుము. స్త్రీలకు గర్భము వ్యర్థమై పోయినట్లే గ్రుడ్లు కూడా వ్యర్థమైపోగలవు. గ్రుడ్డు తయారు కావడములో పదార్థములు ఎక్కువ తక్కువ ఉండు దోషములవల్ల కానీ, గ్రుడ్డు బయటకు వచ్చిన తరువాత వేడి లభ్యముకావడములో ఎక్కువ తక్కువల దోషము వలనగానీ, గ్రుడ్డు ముగ్రుగ్రుడ్డుగా వ్యర్థమైపోవుట జరుగుచుండును. ఇంతవరకూ అండజముల యొక్క జన్మను గురించి తెలుసుకొన్నాము. అండజముల విషయములో అండమునకు ప్రాణములేని విషయము తెలిసిపోయినది. ఇపుడు భూమినుండి పుట్టు జీవులకు జన్మ ఎట్లు కలుగుచున్నది తెలుసుకొందాము.

భూమినుండి పుట్టు వృక్షలతాదులన్నింటినీ భూజములని అందురు. కోడిగ్రుడ్డు నుండి పిల్ల పుట్టినట్లు, విత్తనమునుండి భూజములు పుట్టును. తల్లికోడి శరీరములో తయారైన గ్రుడ్డుకు ప్రాణములేనట్లు, చెట్లనుండి తయారైన విత్తనమునకు కూడా ప్రాణములేదు. విత్తనమునకు ప్రాణము లేదనుమాట కొందరికి చాలా విచిత్రముగాయుండును. ప్రజలలో విత్తనమునకు ప్రాణమున్నదను నమ్మిక పూర్తిగా జీర్ణించిపోయినది. అందువలన మా మాట విన్నంతనే చాలా ఆశ్చర్యము కలుగవచ్చును. కొందరు మా మాట అబద్ధమని పుస్తకము చదువక మూసివేయుదురేమో! ఎవరు నమ్మినా నమ్మకపోయినా విత్తనములకు ప్రాణములేదనుమాట సత్యము.

కోడి శరీరములో గ్రుడ్డు తయారగునట్లు, వృక్షములోనే విత్తనములు తయారగును. వృక్షములకు పెరుగు కాయలలో విత్తనములు తయారగును. ప్రతి జాతి విత్తనము రెండు భాగములుగా విభజింపబడియుండును.

విత్తనము మొలకెత్తుటకు కావలసిన కొన్ని పదార్థములు కాయలయందే తయారై విత్తనమందు నింపబడి ఉండును. విత్తనము యొక్క రెండు బేడలయందు మొలకలకు కావలసిన ఆహారపదార్థములు, మరికొన్ని రసాయనిక పదార్థములు తయారైయుండును. గ్రుడ్డుకు పెంకు ఏ విధముగా ఉన్నదో, ఆ విధముగా విత్తనముకు ఒక పొర కప్పబడి ఉండును. ఈ పొరయందు ఒకచోట చిన్న ముడి కలిగియుండును. ఆ ముడి విత్తనము లోపలనున్న బేడలను పొరను కలిసియుండును. విత్తనపు బేడలు పై పొర కలియు ముడియందు **'మొన'** అను ఒక చిన్న భాగముండును. ఈ మొన విత్తనములో ముఖ్యమైనది ఈ మొనయందే పురుషకణము ఇమిడి ఉండును. విత్తనములో మొన మినహాయున్న బేడలను స్త్రీకణములుగా లెక్కించు కోవలయును. స్త్రీ పురుష కణములను కాపాడుచూ ప్రతిజాతి విత్తనమునకు ఒక పొరయుండును. దీనిని బీజరక్షక పొరయని అందురు. పొట్టులేని విత్తనములు రక్షణలేనివై కణములు చెడిపోవును. అందువలన పొట్టు పోయిన విత్తనములు మొలకెత్తవు. విత్తనమునకు ఒకచోట ముడి ఉన్నదని తెలుసుకొన్నాము కదా! ఆ ముడివద్ద పై పొర చిన్న రంధ్రము కలిగి యుండును. ఈ విధముగా ఉన్న విత్తనము పూర్తి తయారైనదని చెప్పవచ్చును. బేడ ముదరనటువంటిది, పొర తయారుకానటువంటిది, పొరకు రంధ్రము లేనిది పూర్తి తయారుకాని విత్తనమని తెలుసుకొనుము. అటువంటి విత్తనము జన్మకు అయోగ్యమైనది. పూర్తిగా తయారైన విత్తనము నీరు తగిలిన వెంటనే మార్పు చెందునట్లుయుండును. భూమియందు పడిన విత్తనమునకు తేమ తగిలిన వెంటనే అది మొక్కగా మొలుచుటకు ప్రారంభమగును. విత్తనమున గల ముడివద్దనున్న రంధ్రము ద్వారా నీరు విత్తనము లోపలి భాగమందున్న మొనకు తగులును. నీరు తగిలిన వెంటనే

మొనయందు మార్పువచ్చును విత్తనపు బేడలయందు కూడా మార్పు వచ్చును. బేడలు మెత్తగా తయారగును. విత్తనపు మొన రెండు బేడలను ఆధారము చేసుకొని పెరుగుట ప్రారంభించును. అపుడు విత్తనపు పై పొర మెత్తబడి చినిగిపోవును. మొననుండి పెరుగుటకు బయలుదేరిన ఒక భాగము భూమిలోనికి పోవును. రెండవ భాగము భూమిపైకి పెరుగును. గ్రుడ్డునందు పిల్లకు ప్రాణములేనప్పటికీ ఏ విధముగా పెరుగుచున్నదో, అదే విధముగనే విత్తనమునందు ప్రాణములేనప్పటికీ మొనయందలి పురుష కణము పెరుగుచున్నది. ఇది అంతయూ విత్తనమునందలి రసాయనిక చర్యయని తెలియవలెను. అట్లు పెరుగు సమయములో విత్తనమునందలి పదార్థములు మొలకకు వినియోగింపబడును. పురుషకణము విత్తనములోని పదార్థములను వినియోగించుకొని మొక్కగా మార్పు చెందుచుండును. భూమిపైకి పెరిగిన భాగములో చిన్నచిన్న ఆకులు తయారగును. భూమిలోపలికి పోయిన వేరు భాగములో చిన్నచిన్న వేర్లు తయారగును. ఈ విధముగా తయారైన మొక్కకు కూడా ప్రాణములేదు. అంతవరకూ విత్తనమందలి పోషక పదార్థములతోనే మార్పు చెందిన రసాయనిక్రియ అని తెలియవలెను.

మొక్కకు ఆకులు వచ్చి వికసించుకొనుదాకా దానియందు ప్రాణము లేదని చెప్పవచ్చును. మొదటి శ్వాసతోనే జీవుడు ప్రవేశించునను సిద్ధాంతము ప్రకారము చెట్టుకు మొదటి శ్వాస జరుగు వరకు ప్రాణమురాదు. మొలకెత్తిన మొక్క ఆకులయందు పత్రరంధ్రములు తయారైనపుడు జీవుడు ప్రవేశించు టకు యోగ్యత కలిగిన మొక్కగాయుండును. మొక్క ఆకులు, కాండము పూర్తి తయారైన తరువాత, ఆకులయందు పత్రరంధ్రములు ఏర్పడిన తరువాత, మొదటి శ్వాసతో జీవుడు మొక్కయందు ప్రవేశించును. ఆకుల

క్రిందగల పత్రరంధ్రముల ద్వారా మొక్క శ్వాసించునని తెలుసుకొనుము. పత్రరంధ్రములలో ఎప్పుడు శ్వాస ప్రవేశించుచున్నదో అపుడు జీవుడు చెట్టునందు ప్రవేశించునట్లు లెక్కింపబడుచున్నది. అండజములకు, పిండ జములకు ప్రాణమొచ్చిన తర్వాత వాటికి ప్రాణమొచ్చినట్లు మనము సులభముగా గుర్తించగలము. కానీ మొలకకు ప్రాణమొచ్చిననూ శ్వాస ఎప్పుడు ప్రవేశించినది ఎవరూ కనుగొనలేరు. మొలకెత్తిన విత్తనములకు ప్రాణమొచ్చిన వెంటనే గాలినుండి ఆకుల ద్వారా శ్వాసించుచూ, భూమి నుండి వేర్ల ద్వారా పోషక పదార్థములను తీసుకొనుచూ, ఆకుల పై భాగమున సూర్యరశ్మి చేత పిండిపదార్థమును తయారు చేసుకొనుచూ, ఆహారమును సంపాదించుకొనుచూ, జీవిత కార్యమును సాగించును.

స్త్రీలకు గర్భస్రావము జరిగినట్లు, గ్రుడ్డు ముఱుగ్రుడ్డుగా చెడిపోయి నట్లు విత్తనములు కూడా చెడిపోగలవు. ఎక్కువ వేడి తగులుట వలన, విత్తనమందలి తేమ ఆరిపోవుట వలన పదార్థములు చెడిపోయి విత్తనము మొలకెత్తలేకపోవును. పొట్టు తీసివేసిన విత్తనములు, పుచ్చిన విత్తనములు, చిరకాలము గడచిన విత్తనములు మొలకెత్తలేవు. విత్తనములో పదార్థములు అనుకూలముగా లేనందువలన పురుష భాగమైన మొన మొలకెత్తలేదు.

భూమిమీదగల సమస్త విత్తనములకు జన్మ పైన చెప్పిన విధముగా మొదటి శ్వాసతోనే కలుగుచున్నట్లు తెలుసుకొనుము. సముద్రములోని జీవరాసులు నీటిని మొదటి శ్వాసగా పీల్చును. ఈ విధముగా జీవరాసులు అన్నియూ క్రొత్త శరీరము ధరిస్తున్నవి. జీవాత్మతో పాటు ఆత్మ ఉన్నది కావున ఆత్మ కూడా జీవాత్మతోపాటు క్రొత్త శరీరమును చేరుచున్నదని తెలియాలి. క్రొత్త శరీరమేదో, ఆత్మ దానినెపుడు చేరుచున్నదో తెలిసినది కదా!

**ఉపాధ్యాయుడు :-** ధన్యవాదాలు మీ అందరకూ, రెండవ గంట మ్రోగింది మూడవ క్లాస్‌కు టైమయింది. ఇంకా రెండు క్లాస్‌లకు వెళ్ళాలి... శుభం...

## 3. మరణ వివరణ

**(ఇందులో యదార్థాన్ని గ్రహించగలమా!)**

జీవుల జీవితములో ఒక 'గడువు' ముందే నిర్ణయించబడి యుండును. ఆ గడువునే 'మరణము' అని అంటున్నాము. మరణమును మృత్యువు, చావు అని కూడా అందురు. మరణము అనునది ఒకటే అయినా అది నాలుగు రకములు గలదు. వాటిని విపులీకరించి ప్రపంచానికి శాస్త్ర బద్ధంగా తెలియజేసిన వారు శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు ఆ విషయాలను చర్చా రూపకంలో, నేను తెలుసుకుని, నీకు అర్థమయిన వాటిని పాఠకులైన మీతో పంచుకోవాలనుకుంటున్నాను. ఒక్కసారి చదివి ముందుకు వెళ్ళగలరని మనవి.

ఈ చర్చారూపకమును ఒక డిగ్రీ కళాశాలలో జరుగుచున్న ఒక కార్యక్రమముగా మలిచి వివరించే ప్రయత్నం చేశాను. ఈ చర్చ ఉపాధ్యాయుల మధ్య జరిగిన వాదోపవాదాలుగా ఉంటుంది. ఇందులో జ్ఞాన సముపార్జన చేసుకునే ప్రయత్నంలో ఆ విధంగా కల్పించాను. కనుక ఇందులో ఉన్న పాత్రదారులందరూ కల్పితములు. ఎవరినీ కించపరచాలని నా ఉద్దేశ్యం కాదు. దయచేసి గ్రహించగలరు.

ముందుగా ప్రతీ నెలా ఉపాధ్యాయుల మధ్య ఒక విషయాన్ని గురించి చర్చ జరుగుతూ ఉంటుంది. ఎవరో ఒక ఉపాధ్యాయుడు ఏదో

ఒక విషయంలో సమాచారాన్ని సేకరించి చెప్పే ప్రయత్నం చేస్తాడు. దానిని మిగతా ఉపాధ్యాయులు విని ఆ అంశంలో సందేహాలు ఉంటే అడిగి ఆ కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తారు. దానిని “ఇంటర్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్” అని పేరు పెట్టి ఆ కార్యక్రమాన్ని ప్రారంభిస్తాము. మొదట ఆ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ గారితో ప్రారంభిస్తాను. ఇక చదవండి.

**ప్రిన్సిపాల్ గారు :-** ఈ రోజు ‘ఇంటర్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్’ లో “మరణ వివరణ” అనే అంశం గురించి మాట్లాడడానికి శ్రీ ఎ. పూర్ణ చంద్రమూర్తి గారు సిద్ధంగా ఉన్నారు. వారిని వేదికపైకి ఆహ్వానిస్తున్నాము. రండి మాష్టారు.

**శ్రీ పూర్ణ చంద్రమూర్తి గారు (బయో కెమిస్ట్రీ లెక్చరర్) :-** ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి డా॥ శ్రీ అసుతోష్ గారు, మరియు ఈ కళాశాల ప్రిన్సిపాల్ గారు డా॥ శ్రీ వేణుమాధవ్ గారికి హృదయ పూర్వక నమస్కారములు అదే విధంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకొనుటకు వచ్చిన నా సహ అధ్యాపక మిత్రులందరికీ కూడా నమస్కారాలు తెలియజేస్తున్నాను. ఇప్పుడు నేను “మరణ వివరణ” అనే అంశం పైన ఉపన్యసించాలనుకుంటున్నాను.

**శ్రీ రవీంద్ర గారు (కెమిస్ట్రీ లెక్చరర్) :-** మొత్తానికి ‘మరణ వివరణ’ అనే టైటిల్‌తో మమ్మల్ని భయపెడుతున్నారు.

**శ్రీ పూర్ణ చంద్రమూర్తి గారు :-** నేను ఈ టైటిల్‌తో భయపెట్టాలనుకున్నా, భయపడని ధైర్యవంతుల్లో పెద్ద ధైర్యవంతులు మీరు, ఎవరు భయపడినా భయపడకపోయినా అది అందరినీ వరిస్తుంది నిర్బంధంగా. తప్పించుకొనుటకు ఎవరికీ అవకాశం లేదు. అదే మరణము. అందరూ అనుకుంటున్నట్లు మరణము అనేది ఒకటే అయినా నాలుగు రకములుగా

ఉన్నది. 1) కాల మరణము 2) అకాల మరణం 3) తాత్కాలిక మరణము 4) ఆఖరీ మరణము.

**శ్రీ నాయక్ గారు (ఫిజిక్స్ లెక్చరర్) :-** ఈ వర్గీకరణ ఎవరు చేశారు? ఏ పుస్తకంలో ఉంది? ఆ పుస్తకాలు మన లైబ్రరీలో ఉన్నాయా?

**శ్రీ పూర్ణ చంద్రమూర్తి గారు :-** మిత్రులు నాయక్ గారు మంచి ఆవేశంమీద ఉన్నట్లు ఉన్నారు. నాపైన మూడుబాణాలు సంధించేసారు.

మీ రెండవ ప్రశ్నలో ఏ పుస్తకంలో ఉంది? అని అడిగారు. దానికి జవాబు చెప్తే ఆ విషయం ఒక గ్రంథంలో కలవు గానీ ఏ పుస్తకములో లేవు.

**శ్రీ నాయక్ గారు :-** గ్రంథము అనినా పుస్తకము అనినా ఒకటి కాదా! మీ నిర్వచనంలో బహుశా గ్రంథము అంటే మీదృష్టిలో చాలా ఎక్కువ పేజీలున్నది అయి ఉంటుంది. ఇక తక్కువ పేజీలున్న దాన్ని పుస్తకం అని క్రొత్త నిర్వచనాన్ని మా పైన ప్రయోగిస్తున్నారు.

**శ్రీ పూర్ణ చంద్రమూర్తి గారు :-** 'గ్రంథి' అనే పదానికి దగ్గరగా ఉన్న పదము 'గ్రంథము'. మస్తకము అనే పదానికి దగ్గరగా ఉన్నది పుస్తకము. ఇచ్చట మన శరీరములో గ్రంథులలో చిన్న గ్రంథియైన పీయూష గ్రంథిలో ఉండేచైతన్యం (ఆత్మ శక్తి) వలననే ప్రతీ ధాతు కణము పని చేయుచున్నది. దానినే డివైన్ ఫోర్స్ అంటారు. దానినే ఐన్‌స్టీన్, నీల్స్‌బోర్, ఓపన్ హైమర్ లాంటి వారు నిర్వచించింది ఆ ఆత్మ చైతన్యాన్నే, ఆ ఆత్మయే పీయూష గ్రంథిలో ఉండి ఎవరిచేతనైతే సంచలన విషయాలు, ఇంతవరకు ఎవరూ వినని విషయాలు చెప్పిస్తూ ఉందో దానిని గ్రంథము అంటారు. ఆ జ్ఞాన విషయాలు చదివిన తరువాత ఎవరిలోనైతే కన్నీటి గ్రంథులు ఆనందంతో

అసంకల్పిత చర్యగా కన్నీళ్ళు స్రవిస్తాయో దానినే గ్రంథము అంటారు. ఏవి చదివితే లోపలి కన్నీటి గ్రంథి ప్రభావితమయిందో దానిని గ్రంథము అన్నారు. అది 10 పేజీలు కలదైనా సరే. అలా కాకుండా మస్తకము నుండి అలోచనలు కలిగిన సామాన్యంగా స్ఫురించి వ్రాసేవి పుస్తకాలు.

**శ్రీ రవీంద్ర గారు:-** ఈ విధంగా నిర్వచనం ఎక్కడా వినలేదే. కొద్దిగా ఆసక్తికరంగా ఆలోచించేవిధంగా ఉన్నది. ఎవరు ఎక్కడ చెప్పారు?

**శ్రీ పూర్ణ చంద్రమూర్తి గారు :-** ఎక్కడైతే అణగారిన విషయాలు తెలియకుండా ఉన్నాయో, వాటిని తిరిగి గుర్తు చేయుట జరగాలి అనే ఉద్దేశ్యముతో **"త్రైత సిద్ధాంతము"** అనే సిద్ధాంతంతో గ్రంథముల ద్వారా జ్ఞానాన్ని జనులకు అందజేయాలని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు వచ్చారు. వారు చెప్పిన విషయాలు ఒక హద్దులేని సముద్రం వంటివి అని అనుకుంటే అందులోకి వివేకం అనే పడవతో, బుద్ధి అనే వలతో, ఎన్ని చేపలైనా పట్టవచ్చు అనగా ఎన్ని జ్ఞాన విషయాలైనా పట్టవచ్చు. ఆ వలలో మధ్య మధ్యలో రతనాలు, ముత్యాలు పగడాల వంటివి కూడా దొరకవచ్చు.

**శ్రీ రఘునందన్ గారు :-** మీరు మరీ ఒక స్వామీజీని శ్రీశ్రీశ్రీ అని సంబోధించడం అతిశయోక్తిగా ఉంది. సైన్స్ రంగంలో దూసుకుపోతున్న ఈ రోజుల్లో మీవంటి వారు కూడా ఆశ్రమాల చుట్టూ ప్రదక్షణ చేయుట ఆరోగ్యకరం కాదేమో అంటే సైన్స్ లెక్చరర్ అయి ఉండి వారు చెప్పిన పరిశోధనకు అందని విషయాలను చెప్పి ప్రక్కదోవ పట్టడం మంచిది కాదు అని నా భావన.

**శ్రీ పూర్ణ చంద్రమూర్తి గారు :-** ముందుగా శ్రీ నాయక్ గారి ప్రశ్న అయిన లైబ్రరీలో ఉన్నాయా ఆ గ్రంథాలన్నారు. దానికి జవాబు చెప్పి మీ ప్రశ్న

వద్దకు వస్తాను. ఆ గ్రంథాలు లైబ్రరీలలో ఉండకూడదు అని కాదు గానీ శ్రద్ధ అనేది ఉంటే తప్పకుండా మీకు ఆగ్రంథాలు ఎట్లాగైనా చేరుతాయి. అదా నా స్వ అనుభవం. అయితే అవి మనల్ని చేరాలంటే సైన్స్‌తో పాటు తర్క విచారణ అవసరమవుతుంది. అదేమంటే నేనెవరు? నేనెందుకు ఈ భూమి మీద ఉండాలి? నేను అనే భావన కలుగుటకు కారణం ఏది? జఢమైన శరీరంలో స్పందనలు ఏవిధంగా కలుగుచున్నాయి. వృద్ధాప్యం వద్దన్నా ఎందుకు వస్తున్నది? వృద్ధాప్యాన్ని ఆహారనియమాలతో వాయిదా వేయవచ్చును గానీ తప్పిచుకోలేక పోతున్నాము కదా! మరణమును ఎవరూ తప్పించుకోలేక పోతున్నాం ఎందుకు? రాకెట్‌లా దూసుకుపోతున్న ఈ సైన్స్‌తో ఆ మరణాన్ని తప్పించలేదు కదా! అసలు దీనికంతటికీ (సృష్టి వైవిధ్యానికి) కారణం ఎవరు? కొందరు ధనవంతులుగా కొందరు బీదవారుగా ఎందుకున్నారు? నిన్నటి నాకు ఈ రోజు నాకును మార్పు కన్పిస్తున్నా, నేను నేనే కదా! అని అనుకోవటం భ్రాంతియా? నిజమా? క్వాంటమ్ మెకానిక్స్, ఫిజిక్స్ మరియు రసాయన శాస్త్రం ప్రకారం అందరం అణువులతోనే తయారయితే, ఆ అణువులకు ప్రాథమికంగా ఏ ప్రాణము లేక జఢమైనవే ఐతే, అందులో ఏ అణువుల కారణం వలన మనం స్పందనలు, భావనలు కలుగుచున్నాయి. అని ప్రాథమిక తర్కం అవసరం. అవి లేకుండా, కాకుండా ఏముందిలే పుట్టాం, చస్తాం, ఉన్నన్నాళ్ళు ఎంజాయ్ చేయటమే ముఖ్యం అంటే పశువులు, కుక్కలు, నక్కలు, పక్షులు ఆ పనినే చేస్తున్నాయి. మరి బుద్ధిలో కొంచెం ఎక్కువ శక్తి ఉన్న నీకు వాటికీ తేడా ఏమిటి? బహుశా అటువంటి వారు 21 శతాబ్దపు ప్రాచీనులు వారిని గైరవించడానికి మ్యూజియాలు కట్టాలేమో అని అనిపిస్తున్నది.

**శ్రీ రఘునందన్ గారు :-** 21 వ శతాబ్దపు ప్రాచీనులని మీరు అనటం

బాగాలేదు. ఆధ్యాత్మికతకు గౌరవం ఇవ్వనంత మాత్రాన వారు అనాగరికులు అవుతారా? వారికి మీరు మ్యూజియములు కడతారా? అవేమి మాటలండీ. సైన్స్‌ను అగౌరవపరుస్తూ....

**శ్రీ పూర్ణ చంద్రమూర్తి గారు :-** దయచేసి వినండి రఘునందన్‌గారు, సైన్స్ ఉపాధ్యాయునిగా సైన్స్‌ను ఎన్నడూ నేను అగౌరవపరచను. సైన్స్ గౌరవపరుచుటకు సైన్స్ ఉపాధ్యాయుడే కానక్కరలేదు. సైన్స్ మరియు అది సాధించిన సౌకర్యాలకు సౌలభ్యాలకు అందరూ సైన్స్‌కు వందనాలు సమర్పించాల్సిందే! దానితో పాటు తర్కవిచారణ, సైన్స్‌కు అందని విషయాలకు జవాబుల కొరకు ఆధ్యాత్మికతను అనుసంధానించ మంటున్నాను. ఈ సందర్భములో ఒక ప్రముఖ కవి శ్రీ కొండూరు వీర రాఘవాచార్యులు గారు అన్న మాటలు గుర్తుకు వస్తున్నవి.

డంబు మీద నేడు డాక్టర్లు, యాక్టర్లు
అణువు పొట్టి చీల్చినట్టి ఘనులు
కలరు వేలకొలది కరువైరి మనుజులే

అని అన్నారు. అంతేనా తెలుగు మాష్టారూ! భాషా ఉచ్ఛారణలో తప్పులుంటే మన్నించండి, సరిదిద్దుకుంటాను.

**శ్రీ సిద్ధేశ్వరరావుగారు (తెలుగు మాష్టారు) :-** సందర్భోచితంగా అర్థం చేసుకుంటూ మెలగాలే కానీ భాషను పట్టుకు వ్రేళాడకూడదు. పదజాలంలో అసలే ఇరుక్కోకూడదు. అలాగని భాషలేకపోతే కుదరదు. ఆత్మజ్ఞానులం కావాలిగానీ భాషాజ్ఞానం కాదు అంతిమ లక్ష్యం. కొన్ని జ్ఞాన విషయాల సముపార్జనలో భాషాపరిధుల్లో అసలు ఆలోచించకూడదు అని నా భావన.

**శ్రీ రఘునందన్ గారు :-** మీరు నీ ప్రశ్నకు సమాధానం చెప్పకుండా

చాలా విషయాలు మాట్లాడేశారు. మీ దగ్గర దానికి సమాధానం లేదని చెప్పవచ్చును కదా?

**శ్రీ పూర్ణ చంద్రమూర్తి గారు :-** మీరు అడిగిన ప్రశ్నకు కాలమే జవాబు చెప్పగలదు. కానీ ఇప్పటికి నాకు తెలిసిన, తెలుసుకున్న సమాధానం ఏమంటే "శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు" అనే మాటలో మూడు 'శ్రీ' లు మూడు గుణములైన సత్వగుణ, రజోగుణ, తమోగుణములను దాటిని వాడని గౌరవార్థం మూడు "శ్రీ" లను వాడెదరు. మిగతా పేరులో ఉన్న అర్థం ఎవరికి వారు యోచించాల్సిందే. ఆయన వ్రాసిన గ్రంథములు చదివిన తరువాత తెలుస్తుంది. అయితే మీ మూడవ ప్రశ్న అయిన ఆశ్రమాల చూట్టూ ప్రదక్షిణలు చేయటం అంత మంచిది కాదన్నారు. నాగరికులమని పేరు మోసినవారిలో కొందరు పబ్‌లని, క్లబ్‌లని, మద్యశాలలు, వధ్యశాలలు, జూదశాలలు ఇంకా వేశ్యావాటికలు తిరుగుతున్న ఈ నేపథ్యంలో వాటిని పొరపాట్లుగా పరిగణించకుండా ఆధ్యాత్మిక కోణాన్ని అన్వేషిస్తూ సత్యాన్వేషణ లో ఆశ్రమాల లాంటి వాటిని కొందరు ఆశ్రయించటమే పెద్ద పొరపాటులా మీకు అనిపించటం విచారకరం మరియు విస్మయం.

**శ్రీ రఘునందన్ గారు :-** ఆధ్యాత్మిక కోణంలో సైన్స్ ఉంది అనేందుకు ఏవైనా ఉదాహరణలు చెప్పండి. విమానం కనిపెట్టింది మనిషి, రాకెట్‌ను కనిపెట్టింది మనిషి, ఈ సౌకర్యాలన్నీ సైన్స్ అభివృద్ధి వలననే సాధ్యమయ్యాయి. వీటిలో ఎన్ని గ్రాములు ఆధ్యాత్మికత కనబడుతున్నదో వివరించగలరా? అసలు దేవుడు అనేవాడు ఉన్నాడా? మీ దృష్టిలో దేవాలయాలే దేవుళ్ళా? ఈ ఆధునిక యుగంలో దేవుడు అనే దాన్ని శాస్త్రబద్ధంగా నిర్వచించగలమా? నా ప్రశ్నలు ఎప్పుడు ముక్కుసూటిగా ఉంటాయా?

**శ్రీ పూర్ణచంద్ర గారు :-** ఎవరు అడిగినా ప్రశ్నలు ముక్కుసూటిగానే ఉండాలి కానీ కొందరు చెప్పిన జవాబులే జ్ఞాన సూటిగా ఉండవు. అందుకే ఒక ప్రముఖ కవి అంటాడు (కొందరు వ్రాసిన పుస్తకాలను గురించి చెప్తూ). అట్టపై ముద్రణ ఏపుగా పెరిగిన పంట కానీ లోపలవన్నీ నఖిలి విత్తనాలే. కనుక నేను అనుకునేది ఏమంటే, "జవాబులు కూడా కొన్ని జ్ఞాన సూటిగా ఉంటాయి. వాటి గురించి చేసేదే జ్ఞాన అన్వేషణ. ఆ అన్వేషణలో అందరం ఉండాలనేది నా ఆకాంక్ష. ఇక మీరు ఆధ్యాత్మిక కోణంలో సైన్స్ ఉంది అనేందుకు ఉదాహరణలు చెప్పండి అని అన్నారు. తప్పకుండా నాకున్న జ్ఞానంతో వివరిస్తాను. అందుకు శ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారు వ్రాసిన **"దేవాలయ రహస్యాలు"**, **"ఇందూ సాంప్రదాయములు"** అనే రెండు గ్రంథములలో ఉన్న సమాచారాన్ని చెప్పగలను. అయితే నేను వేయబోయిన ప్రశ్నలకు మీరు జవాబులు కొన్నింటికి చెప్పాల్సి ఉంటుంది.

ఈ దేశంలో ఎన్నో వేల కొలది దేవాలయాలున్నాయి. వాటిలో కొన్ని ప్రాచీనమైన దేవాలయాల ముందు గోపురాలు నిర్మించారు. వాటిని ఏడుగదులుగా నిర్మించి క్రింద నుండి పెద్ద ఖాళీ ప్రదేశంగా ఉంచి చివరికి ఒక చిన్న ద్వారములాంటిదానితో ఆపివేస్తారు. ఆ ఏడు రకములుగా ఖాళీగా ఉన్న అమరికలు ఎందుకు ఉంచారో తెలుసా? అదియునూ గాక ఆ గోపురము అంతా అనేక సంఘటనలు శిల్పములుగా చిత్రీకరించారు అవి దేనికి సంకేతమో తెలుసా? గోపురమునకు రెండు వైపులా వికృతాకారంగా రెండు బోమ్మలుంటాయి అవి ఎందునిమిత్తమై పెట్టారో తెలుసా?

**శ్రీ అసుతోష్ గారు (ముఖ్య అతిథి) :-** మీరు అలా ప్రశ్నలు వేసేదానికంటే నేరుగా వాటికి జవాబులే చెప్తే బాగుంటుంది అని అనుకుంటున్నాను.

**శ్రీ పుర్ణ చంద్రమూర్తిగారు :-** తప్పకుండా సార్! నేను వేసిన ప్రశ్నలు, నేను చెప్పబోయే సమాధానాలలో రెండింటిలో సైన్స్, అందునా మానవ శరీర భాగాల సమాచారం ఉంది. ఆధ్యాత్మికతలో సైన్స్ కోణం ఉందా? సైన్స్‌లోనే ఆధ్యాత్మిక కోణం ఉందా? అని విశ్లేషించుకోవాలి. అందుకే "దేవుడు లేనట్లయితే ఆయన ఉనికిని గురించిన భావావేశం ఆవిర్భవించి ఉండేది కాదు" అని అంటారు "సెంట్‌యాన్‌సెల్మ్" అనే తత్త్వవేత్త. దేవాలయములో గోపురంలో ఉన్న ఏడు ఖాళీగా ఉన్న గదులులాంటి అమరికలు ఏడూ మన శరీరంలో ఏడు గ్రంథులకు సంకేతం. ఏడు గ్రంథులలో ఆరు గ్రంథులు పైనున్న చిన్న గ్రంథిపైన ఆధారపడతాయి. అదే పీయుష గ్రంథి. దానినే పిట్యుటరీ గ్రంథి అంటారు. క్రింద ఉన్న మిగతా ఆరు పెద్ద గ్రంథులను సైతం పని చేయించగల సమర్థత పైనున్న ఆ ఏడవ గ్రంథియైన పీయూష గ్రంథికే కలదు కనుక దానినే మాస్టర్ గ్లాండ్ అన్నారు. అయితే పీయూష గ్రంథి మాత్రం దానిలో ఉండే ఆత్మ చైతన్యము ద్వారా మిగతా శరీర భాగాలన్నింటినీ పనిచేయించగలదు. అందుకు గోపురం నిర్మాణంలో పైనున్న చిన్న ఆకారం పీయూష గ్రంథికి నమూనాగా నిర్మించబడింది. మరి ఇందులో సైన్స్ కోణం ఉన్నట్లే కదా! మీరు దీనిని తిరుపతి వేంకటేశ్వరుని దేవాలయ గోపుర చిత్రాన్ని చూడండి. అక్కడ మేము చెప్పినది అర్థమవుతుంది.

**శ్రీ రవీంద్రగారు :-** మరి గోపురం మీద ఉన్న శృంగార చిత్రాలలో ఏ ఆధ్యాత్మిక కోణం ఉన్నదో?

**శ్రీ పూర్ణ చంద్రగారు :-** మీరు శృంగార చిత్రాలతో (శిల్పాలతో) పాటు, యుద్ధకళల శిల్పాలు, నృత్యరూపక శిల్పాలు, వివిధ జీవిత సంఘటనలు కూడా ఉంటాయి. ఇంకొక్క సారి పరికించండి. కొంత కాలం తర్వాత

నిర్మించిన కొన్ని దేవాలయాలలో శృంగార చిత్రాలు రసికత కల్గిన రాజులు నిర్మించి ఉండవచ్చును కానీ, అసలు విషయం మాత్రం నీవు నీ శరీరం ద్వారా అనుభవిస్తున్న ప్రతీకార్యం కర్మానుసారము శక్తినిచ్చి నడిపిస్తున్నది నేనే అని పీయూష గ్రంథిలో అణిగి ఉండి అన్ని కార్యాలు చేయిస్తున్న ఆత్మ ఇస్తున్న సందేశమే వివిధ రకాల భంగిమలతో ఉన్న ఈ శిల్పాలు. దేవాలయానికి వచ్చిన వారు ఒక్కసారి గోపురాన్ని చూసి ఇవన్నీ నా తలలో ఉండి జరిగే వివిధ సన్నివేశాలివి. వీటినన్నింటినుండీ అంటే దు:ఖాలు, సుఖాల నుండి బయటపడాలి అని. నాలో జరిగే భావపరంపరలే ఈ గోపుర శిల్ప ప్రతీకలు అని గుర్తించి తెలుసుకోవాలనే ఉద్దేశ్యముతో వాటిని నిర్మించారు. వికృతాకారంగా ఉన్నది మాయ లేదా illusion అంటారు. ఒక విధంగా కెమిస్ట్రీలో దీనిని ఆంటీమాటర్ Antimatter తో పిలువవచ్చునేమో! matter అంటే ఎలక్ట్రానులు, ప్రోటాన్లు, న్యూట్రిన్లు కలిగి ఉన్నదాన్ని అణువలనీ, ఆ అణువుల సమూహాన్ని matter అంటారు. ఎలక్ట్రాన్లు ఋణ ఆవేశంలో ఉంటే, ఆంటీమాటర్‌లో ఎలక్ట్రాన్లు ధన ఆవేశం కలిగి ఉంటాయి. ప్రోటాన్లు matter లో భిన్నంగా ఉంటాయి. ఈ మాయయే మనిషిని వివిధ సంఘటనలతో బంధీ చేయుచున్నది. జన్మలు పరంపరగా జరుగుటకు ఈ మాయే కారణం అవుతున్నది. అదియునూ నీ తలలోనే ఉన్నది గుణముల రూపములో. దాని శక్తి వికృతమైనది తెలుసుకో అని గోపురంలో వికృతాకారానికి అర్థం.

**శ్రీ సిద్దీశ్వరరావు గారు :-** బాగుంది ఈ విషయం ఇంత వరకూ ఎక్కడా వినలేదు అలాగని వాస్తవం కాదు అనటానికి వీల్లేదు.

**శ్రీ పూర్ణచంద్రమూర్తి గారు :-** అందుకే శ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారు వ్రాసిన 70 గ్రంథములు కలవు. కానీ శ్రీ స్వామి వారు సుమారు

10 గ్రంథములలో అనుకుంటా ఏమి చెప్పారంటే, 'మేము చెప్పినవి కూడా మీరు విశ్వసించవద్దండి. తర్క విచారణతో, బుద్ధితో కలసి పరిశోధించి, అది వాస్తవమే అని అనిపిస్తేనే నమ్మండి. అంతేగానీ గుడ్డిగా దేనినీ నమ్మవద్దండి' అని చెప్పారు. బహుశా ఏ రచయితా ఆ విధంగా చెప్పలేదు అని అనుకుంటాను. ఒకవేళ చెప్పినా చాలా అరుదుగా ఉంటారు.

**శ్రీ తులసీరావుగారు (వృక్షశాస్త్ర లెక్చర్) :-** ధ్వజస్తంభములో కూడా మానవశరీరానికి సంబంధ నిర్మాణం ఉందా?

**శ్రీ పూర్ణచంద్రమూర్తి గారు :-** ఉంది మిత్రమా! ధ్వజస్తంభం అనేది మన శరీరంలో వెన్నుపాము అనగా spinal cord కు ప్రతీకగా నిర్మించారు. గోపురం దగ్గర ఇవన్నీ నీ శరీరంతో చేసే పనులు అని ఒక్క సారి తన పనులను అద్దంలో చూసినట్లుగా గోపురం పైన చూసిన తరువాత వాటినుండి ఎలాగైనా తప్పించుకోవాలని అనుకున్న వ్యక్తి లోపలకు రాగానే ధ్వజస్తంభం వద్ద ఆగగానే అక్కడ ఉన్న ఒక వ్యక్తి దాని గురించి ఈ విధంగా వివరించేవాడు. "ఈ ధ్వజ స్తంభం మన వెన్ను పాముకు సంకేతం (పాము వలె వంపు తిరిగి ఉంటుంది కనుక) దీనిపైన మూడు వరుసలలో ఆరేసి గంటలు, మూడు గుణములైన సాత్విక, రాజస, తామస గుణాలకు సంకేతం. తిరిగి ఆ మూడు గుణములు ఆరు విభాగాలుగా విభజించబడి మనిషి తలలో ఉన్నాయి. అందులో ఏ గుణంలో ఉన్న ఏ విభాగంలో మనిషి (జీవుడు) తగులుకున్నా మిగతా గుణాలన్నీ ప్రేరేపించబడతాయి. అందుకనే గాలికి ధ్వజ స్తంభం పైన ఒక గంట మ్రోగితే అన్ని గంటలూ మ్రోగుతాయి. కనుక వాటినుండి విడివడి గుణాతీతుడవు కావాలంటే జ్ఞానమనే దీపము కావాలి అందుకే భగవద్గీతలో **'జ్ఞానాగ్ని సర్వ కర్మాణాం భస్మసాత్కురుతే తథా'** అని అన్నాడు. అందుకు పూర్వం ప్రతీ రోజు దానిపైకి నిచ్చెన వంటిది

వేసి ఎక్కి దీపము ఆ గంటలపై ఉన్న స్థలంలో వెలిగించేము అని చెప్పేవాడు. ఇప్పుడు మన కాలంలో ఆ దీపము పెట్టడము లేదు గానీ ఏదో ఒక నెల అనగా కార్తీక మాసంలో మాత్రము ఒక్కసారి 365 దీపపు ఒత్తులు వేసి దీపం పెట్టి, దానికి ఆకాశదీపం అని పెడుతున్నారు. మేము చెప్పిన పై విషయము వాస్తవమే అనేందుకు ఆ దీపాలను ధ్వజస్తంభం వద్దనే పెడుచున్నారు. ఇంతకంటే ఆధారం మరేమి చూపించగలం అంటే అణగారిన ధర్మం ఇప్పుడు తెలిసినట్లే కదా!

**ప్రిన్సిపాల్ గారు :-** సరిపోయింది సరిగ్గా. ఈ విషయములు మీ గురువు గారు వ్రాయక ముందు ఏ గ్రంథములో కలవు?

**శ్రీ పూర్ణచంద్రమూర్తి గారు :-** ఏ గ్రంథములోనో ముందే చెప్పియుంటే ఆయన ఆ విషయం చెప్పరు. అదే విధంగా ఆయన చెప్పిన ఏ విషయమైనా ఇంకొక ఏ గ్రంథంలోనూ లేనిదే అయి ఉంటుంది. దానికి మీ ప్రశ్నే సాక్ష్యం. ఎందుకంటే ఆ విషయాలన్నీ ఇంతకు ముందే ఏ గ్రంథములేనైనా ఉంటే ఈ పాటికి తెలిసిపోయి ఉండాలి కదా! అంటే ఆయన చెప్పిన మాట అతిశయోక్తి కాదు అని మనకు అర్థమయిపోతున్నది కదా!

**శ్రీ రఘునందన్ గారు :-** అయితే దేవాలయంలో వున్న గంట ధ్వని దేని కొరకు బహుశా అది అవసరము లేదు అనుకుంటాను...

**శ్రీ పూర్ణచంద్రమూర్తిగారు :-** ఈ గంటధ్వని మన మనస్సును ఒక స్థాయికి తెచ్చి ఆలోచనలను కొద్ది సమయం ఆపివేసే ప్రయత్నమే గంటానాదం ప్రత్యేకత. దేవాలయంలో ధ్వజస్తంభం వద్ద విషయం తెలుసుకున్న వ్యక్తి మనస్సును ప్రతిమయందు నిల్పుటకు గంటను ఒక్కపారి మాత్రమే మ్రోగించి ఆ గంటానాదం శూన్యంలో లయం అయిపోయే ముందు వరకు ఒక

రకమైన శబ్దం వినపిస్తుంది. ఆ శబ్దం మీదనే మన మనస్సును ఉంచితే ఆ సమయములోనే మన మనస్సును నియంత్రించవచ్చు. దాని కొరకు గంటానాదం పెట్టబడింది. కానీ మనస్సు అనేది ఎనాటిమికిల్‌గా చూపించలేమని మనం గుర్తెరగాలి. అదేకాక ఎందుకంటే ఇప్పటి వరకు Consciousness (ఇంగితము లేదా వివేచన) అనే దానికి నిర్వచనము లేదు అది ఎక్కడ ఉన్నదో కొంత చెప్పగలిగిననూ, ఏ రూపంగా ఉంటుంది అనేది మాత్రం ఎప్పటికీ చెప్పలేము అని అనిపిస్తున్నది. ఎందుకంటే, సామాన్యశాస్త్రంలో సమాధానం లేదు గానీ అసామాన్య శాస్త్రంలో మాత్రం ఉంది. దానినే బ్రహ్మవిద్యాశాస్త్రం అంటాము. కానీ దానిని పరిశోధనాత్మ కంగా చదవగలిగే విచక్షణ, దమ్ము మనకు ఉందా అనేదే సంశయం!

**శ్రీ తులసీ రావుగారు :-** దేవాలయాలలో లోపల ప్రతిమ లేదా విగ్రహము వెనుక ఒక సింహంలాంటి ఆకారము గల చిత్రాన్ని దానిని సింహతలాటం అని మకరతోరణం అంటారు కదా! మరి అది దేవునికి దృష్టి దోషం తగలకూడదని పెట్టబడింది కదా! మరి దీనిని కూడా సైన్స్ కోణంలో మీ త్రైత సిద్ధాంతలో చెప్పారా? ఆ విషయాన్ని పూర్తిగా అది అవసరం లేదని కొట్టివేసారా? ఎందుకంటే మీ త్రైత సిద్ధాంత భగవద్గీతలో మొదటి అధ్యాయమైన "అర్జున విషాదయోగమును" తీసి వేశారు కదా! అలాగే కొన్ని శ్లోకాలను తీసేశారు అని మీరే ఎప్పుడో స్టాఫ్ రూమ్‌లో చెప్పారు. అయినా ఉన్న దానిని తీసివేయటం ఎందుకో?

**శ్రీ పూర్ణచంద్రమూర్తి గారు :-** మీరు మీ రెండవ ప్రశ్న కొరకు మొదటి ప్రశ్న వేసినట్లున్నారు. ఎందుకంటే మీరు అనుకున్న సింహతలాటం గురించి శ్రీ ప్రబోధానంద యోగీశ్వరులు వారు చెప్పారు. కానీ మనమందరమూ అనుకుంటున్న దృష్టిదోషనివారణ అనే అర్థంలో కాదు. ఆ 'సింహతలాటము'

అనే మాటయే వాస్తవము, రెండు మాటలు ఒకే సారి చెల్లుబాటు బ్రహ్మవిద్యా శాస్త్రములో ఉండదు. కనుక సింహతలాటము అనేదానినే తీసుకుంటే అది మన తలలో ఉన్న మూడు గుణములను ఒకవేళ రూపంలో చూపించాలంటే అట్లాగే చూపించాలి అని పూర్వపు పెద్దలు చూపించారు. మూడు గుణములు గానీ నీ తలలో చెలరేగినచో అది సింహంవంటి కౄరంగా, బలంగా, వికృతంగా ఉంటాయి. దాని బారిన పడిన నీవు అదే విధంగా తయారవుతావు కనుక అందులో నుండి ముందు బయటపడు ఆ తరువాత నేను తెలియబడతాను. అంటే శరీరము అనే హద్దులో ఏమి జరుగుచున్నదో అనే శరీరయంత్రాంగమును తెలుసుకో అప్పుడు నేను తెలియబడతాను. ఎందుకంటే ఆ గుణములను నేనే సృష్టించాను దానినే మాయ అంటాను. ఆ మాయ నాదే దానిలో నీవు తగులుకుంటివా దానినుండి బయటపడటం చాలా కష్టం. అందుకే కొందరిని మాటల్లో మనమే వీడు మాయలో పడ్డాడు అంటున్నప్పుడు వింటుంటాం. అయితే వేరేగా పడటం కాదు ఎందుకంటే తలలో జీవుడున్నాడు. తలలోనే మాయ ఉంది. అందుకే సాత్విక, రాజస, తామస ఆలోచనలు స్ఫురించేవి మన తలల నుండే అనే విషయాన్ని ఎనాటిమికల్, పిజిలాజికల్‌గా చెప్పవచ్చు. కనుకనే భగవద్గీతలో భగవంతుడు ఏమన్నాడంటే "గుణమయీా మమ మాయా దురత్యయా" అంటే నేను సృష్టించిన మాయను (గుణములతో కూడుకున్న దానిని) నీవు దాటుట దుస్సాధ్యము కానీ "మామేవయే ప్రపద్యంతే మాయా మేతాం తరన్తితే" అంటే దానర్థం నన్ను శరణు వేడుకుంటే మాత్రం నిన్ను ఆ మాయనుండి తప్పించగలను అంటాడు. ఇచట మాయ అనగా ప్రకృతి అని అర్థం. దేవుడు పురుషునిగా లెక్కిస్తే, మాయ ఆయన భార్యగా అనుకుంటే మనకిది అర్థమవుతుంది. కనుకనే యోగి వేమన గారు **"పతి యొప్పిన సతి**

**యొప్పును"** అని అంటాడు. ఆ పతియైన దేవున్ని మెప్పించాలంటే ముందు ఆయన భార్య గురించి అంటే మన తలలోనే గుణాల గురించి తెలియాలి. అది చెప్పే నిమిత్తమే సింబాలిక్‌గా సింహతలాటం దేవాలయాలలో ప్రతిమ వెనుక పెట్టబడింది అనే మాట నాస్తికులు కూడా అంగీకరిస్తారు.

**శ్రీ తులసీరావు గారు :-** మీరు మీ "త్రైత సిద్ధాంత భగవద్గీతలో" 18 అధ్యాయములు కాకుండా 17 అధ్యాయములు మాత్రమే ఉన్నట్లు మాకు తెలిసింది. దానికి సమాధానం చెప్పండి?

**శ్రీ పూర్ణచంద్రమూర్తి గారు :-** శ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారు మొదటి అధ్యాయమైన అర్జున విషాదయోగమును వదలి రెండవ అధ్యాయమైన సాంఖ్యయోగములో 11వ శ్లోకమునుండి వివరము వ్రాశారు. మీరెట్లు అపార్థము చేసుకున్నారో ఆ విధంగా అందరూ ఆయన 18 అధ్యాయములు కాదు 17 అధ్యాయములే అని చెప్పారని అనుకొన్నారు. ఆయన భగవద్గీత 18 అధ్యాయములు లేవని 17 అధ్యాయములేనని ఎక్కడయినా చెప్పారా? అలా ఎక్కడా చెప్పలేదు. "నేను ఇక్కడనుండి వ్రాస్తున్నాను" అని చెప్పారు. అంతేగాని ప్రత్యేకించి భగవద్గీత 17 అధ్యాయములేనని చెప్పలేదు. "అర్జునుడు చెప్పిన అధ్యాయమును చెప్పలేదు" అని వ్రాశారు తప్ప భగవద్గీత 18 అధ్యాయములు కాదని ఎక్కడా చెప్పలేదు. ఇంకా మధ్యలో అక్కడక్కడా దాదాపు (100) శోకములకు భావము వ్రాయలేదు. "మనుషులకు అవసరమైనవి మాత్రము వ్రాయుచున్నాము అవసరములేనివి వ్రాయడము లేదని" కూడా చెప్పారు.

**శ్రీ సిద్ధేశ్వరరావుగారు :-** తాంబూలం, కర్పూర హారతి గురించి కూడా శ్రీ స్వామి వారు వివరించారా కొత్తగా?

**శ్రీ తులసీరావు గారు :-** నిజమే! క్రొత్తగా కల్పన చేసి, ప్రతీ విషయం ఆయన చెప్తుంటారు.

**శ్రీ పూర్ణచంద్రమూర్తి గారు :-** ముఖ్యంగా కల్పన చేసేవాడు కవి అగును. శ్రీ స్వామి వారు కల్పన చేసి చెప్పడానికి ఆయన కవిగాదు అని మీరు ముందు తెలుసుకోవాలి. కల్పనలు చేసి గుర్తింపు పొందాలని ఆయన ఈ భూమి పైకి రాలేదు అని మాకు తెలుసు. ఆయన యోగి కూడా కాదు కానీ యోగీశ్వరుడు. పైగా మనుజులైన మనమంతా మాయ (బహుశా anti-matter) తో ఆవృతమై ఉన్నాము. ఆ మాయ తెర తొలగించుకోవాలంటే, "నివురు గప్పిన నిప్పులా" ఉన్న జ్ఞానాన్ని ఆశ్రయించాలి. ఆ నివురును మన కొరకు ఊది లోపల నిప్పువున్నది చూడండి అని ఒకప్పుడు ఉన్న దానినే ఆయన చెప్తున్నారు. ఆ విధంగా ఆయన మన కొరకు పనిగట్టుకుని ఆ నివురును ఊది పెట్టి జ్ఞానమనే నిప్పును చూపిస్తే, సంతోషించాలి గానీ, ఆ నిప్పును నీటితో ఆర్పేస్తాను, దానిని నేను ఉపయోగించకోను అంటే అది మనందరి మూర్ఖత్వం అవుతుంది.

**శ్రీ అసుతోష్‌గారు :-** సార్! పై ప్రశ్నకు వివరణ చెప్పలేదు.

**శ్రీ పూర్ణచంద్రమూర్తి గారు :-** ముందుగా తాంబూలంలో తమల పాకులు, చెక్క దేవుని ముందుగా పెడతాము. కానీ అది ఎందుకో ఈ ప్రపంచమునకే తెలియదు. దాని వివరము ఎక్కడా వివరించలేదు. ఈ వివరణ శ్రీ స్వామివారు వ్రాసిన **"దేవాలయ రహస్యములు"** అనే గ్రంధములో మాత్రమే ఉంది అని నేను ఖచ్చితంగా చెప్పగలను. మనం తాంబూలం వేసుకుంటే సున్నపు ఉండ కావాలిగానీ దేవుడుకి పెట్టేటప్పుడు మాత్రం ఆకు, చెక్క పెట్టేసి తాంబూలం సమర్పయామి అంటే ఎట్లాగ. అసలు తాంబూలం దేవునితో సంబంధం లేదు. ఆ క్రియ మనకు నమూనా క్రియగా పెట్టబడింది.

తాంబూలంలో మన తలలో ఉన్న త్రిగుణాల సంకేత భావ వ్యక్తీకరణ మరియు దానిని వదిలివేసే విధాన నమునాకు ప్రతిగా పెట్టబడింది. తమలపాకులను మూడింటిని పెట్టాలి ఎందుకంటే తమోగుణం ఒక మనిషిని మూడు రెట్లు కర్మలను సంపాదించేటట్లు చేస్తుంది. తరువాత పోకచెక్కలు రెండింటిని పెట్టాలి. ఆ రెండు చెక్కలు రెండు రెట్లు కర్మలను సంపాదిచేటట్లు చేయునది అనే నమూనాగా పెట్టబడింది. ఇక ఒక్క సున్నపు ఉంట 1 శాతం మాత్రమే కర్మలలో ఇరుక్కొనునట్లు చేయగలదు అని తెలియ జేసేందుకు పెట్టబడింది. త్రిగుణాలు అన్నీ ఒక జీవికి కర్మలలో ఇరుక్కున్నట్లు చేయగలదు. అయితే ఆ త్రిగుణాలనుండి బయటపడాలంటే ఆ మూడింటిని లేకుండా చేసుకోవాలి. దానికి క్రియావిధానంతో చూపించాలంటే, ఆ మూడింటిని కలిపి నమిలివేస్తే ఎర్రని రంగుగా మొత్తం మూడు పదార్థాలు కలిపి మారును. అదేవిధంగా మూడుగుణాలను లేకుండా చేసుకుంటే మోక్షమనే గమ్యం దొరుకును. ఎర్రని రంగుగా మారిన తాంబూలము మూడు గుణములు లేకుండా చేసుకునే విధానాన్ని, ఎర్రని రంగు మోక్షాన్ని పొందడానికి సూచికగా తాంబూలాన్ని ఉంచారు. అది మనకు సంబంధించిన సూచన లేదా సంకేతమే ఈ అర్థంతో ఎవరైనా పెడుతున్నారా అని ప్రశ్నిస్తున్నాం. కనీసం ఈ విధంగా ఇంతకు ముందు ఎవరైనా చెప్పారా?

**శ్రీ తులసీరావుగారు :-** ఇక హారతి గూర్చి చెప్పరా?

**శ్రీ పూర్ణచంద్రమూర్తి గారు :-** మంగళహారతి అంటారు. మంగళము అనగా శుభకరమైనదని అర్థం దానినే మోక్షము లేదా దేవుడు అంటాం. నేను అనే జీవాత్మను కర్పూరంతో పోల్చి, జ్ఞానమనే అగ్ని ద్వారా లేకుండా శూన్యములో కలిసిపోవాలనుకుంటున్నాను. ఎందుకంటే శూన్యమే దైవము కనుక దానికి సంకేతమే కర్పూర హారతి. ఇంకా వివరం కావాలంటే శ్రీ

స్వామివారు వ్రాసిన **"దేవాలయ రహస్యాలు"** అనే గ్రంథమును చదవండి. ఆ గ్రంథంలో చాలా వివరాలు కలవు మచ్చుకు వీటిని చెప్పగలిగాను. మీకు శ్రద్ధ ఉంటే తప్పక ఆ గ్రంథమును చదవగలరు.

**శ్రీ సిద్ధేశ్వరరావు గారు :-** మీరు మరణ వివరణ గూర్చి ఇంకెప్పుడు చెప్తారు? టైమ్ అయిపోతున్నది కదా!

**శ్రీ పూర్ణచంద్రమూర్తి గారు :-** మరణములు నాలుగు విధములని ముందే తెలుసుకున్నాము. కాల మరణములో జీవుడు, ఆత్మ శరీరమును వదిలిపోయి మరు జన్మకు పోవుచున్నారు. అకాల మరణములో జీవుడు, ఆత్మ సగము శరీరమును వదలి సగము శరీరములో నివసిస్తున్నారు. మరణము అనుకొని పొరపాటు పడుచున్నది తాత్కాలిక మరణం. దీని గురించి చెప్పుటకే నేను ఈ అంశాన్ని ఎంచుకున్నాను.

**శ్రీ రఘునందన్ గారు :-** అసలు జీవుడు, ఆత్మ ఇవన్నీ శరీరంలో ఉన్నట్లు నిరూపణ ఏపాటి. మనమంతా కణాలతో, అణువులతో కదా నిండి ఉన్నాము. మరి జీవుడు, ఆత్మ అని అంటారేమిటి?

**శ్రీ పూర్ణచంద్రగారు :-** నిజమే! మనమంతా అణువులతోను, కణాలతోను తయారయ్యాము కానీ వాటికి స్పందనలు, భావనలు, మన శరీరాలలో ఎట్లాకలుగుతున్నాయి వాటంతట అవే జరుపుకుంటున్నాయి అంటే ఆ అణువులు, ఆకణాలే కలిగిన శవము (మృత కలేబరము) ఎందుకు భావాలు వ్యక్తీకరించటం లేదు. ఎందుకంటే ప్రాణం అనే వస్తువు పోయింది అంటున్నాము. మరి ఆ ప్రాణం ఏ అణువులతో, ఎన్ని కణాలతో తయారయిందో చెప్పగలమా? ఉంటే ఏ డిపార్టుమెంట్ స్టోర్స్‌లో దొరుకు తుంది. లేదు అణువులలో విచ్ఛిన్నత, క్రమబద్ధీకరణ లోపమే చావు అంటే

వీటి క్రమబద్ధీకరించేటట్లు ఆ అణువులను, రసాయనాలను శవంలోకి ఇచ్చి ఒక్కరినైనా బ్రతికించగలమా? లేదు అంటే అణురహిత, కణరహితమైన దేదో ఉంది అని పరోక్షంగా కాదు ప్రత్యక్షంగా నమ్మాల్సిందే, దానినే ఆత్మ అని, అది శరీరంలోని 'జీవాత్మ' అనే నీతో పాటు ఉంటూ ఎప్పుడు పోవాలో అప్పుడే జీవాత్మవైన నీవు, నీ వెంట ఆత్మ రెండూ బయటకు పోతే అప్పుడు శరీరం మాత్రం మిగులుతుంది. దానినే మరణం అంటాము. ఆ విధంగా రెండూ శరీరం నుండి వెళ్ళక ఉండి. మిగతా మరణ లక్షణములైన గుండె ఆగటం, శ్వాసఆగటం, కదలికలు లేకపోవటంలాంటివి ఉన్ననూ, అది పూర్తి మరణం కాదు. దానిని తాత్కాలిక మరణం అంటాము. 'టెంపరరీ డెత్' అంటాం.. ఇటువంటి వారు మరలా కొన్ని గంటలు, రోజులకైనా తిరిగి బ్రతకవచ్చు అటువంటి సంఘటనలు చరిత్రలో చాలా జరిగాయి అని చెప్పటమే నా ఉద్దేశ్యం.

**శ్రీ అసుతుతోష్‌గీరు :-** మీ ఉద్దేశ్యం బాగానే ఉంది. చాలా సంఘటనలు జరిగాయి అంటున్నారు. ఎక్కడ జరిగాయి.

**శ్రీ పూర్ణ చంద్రమూర్తిగారు :-** మరణ సిద్ధాంతము ప్రకారము చివరి శ్వాసతో జీవుడు శరీరమును వదలిపోవునని చెప్పియున్నాము. ఒక్క కాల మరణములో మాత్రమే చివరి శ్వాస కలదు. అకాల మరణములో చివరి శ్వాస అనునది లేకుండా యథాప్రకారము శ్వాస సూక్ష్మశరీరములో అడుచున్నది. దీనినే ఆక్సిడెంటల్ డెత్ అనవచ్చు. దీనికి బలవంతపు చావులు ఉదాహరణ. కావున రెండవ దానిలో చివరి శ్వాస లేదని చెప్పవచ్చును. ఇక మూడవ దానిలో శరీరమందు శ్వాస నిలిచిపోయి మనిషి చనిపోయినట్లు కనిపించినా శ్వాస బయటకు పోలేదు. జీవుడుగానీ, ఆత్మగానీ శరీరమును వదలి పోలేదు. తాత్కాలిక మరణములో లోపలికి పోయిన శ్వాస

ఊపిరితిత్తులలోనే నిలిచిపోవును. శ్వాస బయటికి రాకుండా నిలిచిపోయిన దానివలన గుండె నిలిచి పోవుచున్నది. గుండె నిలిచిపోయిన దాని వలన రక్త ప్రసరణము అంతయూ నిలిచిపోవుచున్నది. తద్వారా నాడి కొట్టుకోదు. మెదడు నుండి చైతన్యము నిలిచిపోవును. దాని వలన శరీరము చలనము లేనిదై, శ్వాసలేనిదై పడిపోవును. అప్పుడది బయటివారికి మరణమువలె కనిపించినా, అది మరణము కాదు. అటువంటి స్థితిలో జీవునికి నిద్రావస్థలాగా ఉండును. వైద్యులు సహితము దీనిని మరణమే అంటారు.

**శ్రీ తులసీరావు :-** ఇదంతా నిజమేనా? మరి తాత్కాలిక మరణాన్ని భౌతికముగా ఏమైనా గుర్తించగలమా?

**శ్రీ పూర్ణచంద్రమూర్తిగారు :-** తాత్కాలిక మరణము కొందరికి కర్మానుసారము వచ్చుచుండును. ఈ మరణము పొందినవారు కొద్దిసేపు నిద్రించి లేచినట్లు కొన్ని గంటలకు గానీ, కొన్ని రోజులకు గానీ, కొన్ని నెలలకు గానీ తిరిగి లేవగలడు. అయితే ఆ విషయం ఎవరికీ తెలియదు. కావున తాత్కాలిక మరణాన్ని పొందినవారిని నిజముగా చనిపోయాడని భ్రమించి దానిని పూడ్చివేయడమో, కాల్చి వేయడమో జరుగుచున్నది. అట్లు చేయడం వలన వాడిని బయటకు రాకుండా హత్య చేసినట్లు అగును. తాత్కాలిక మరణము పొందిన వారి శరీరము ఆ జీవుడు శరీరములో ఉన్నంతవరకు చెడిపోదు. శరీరము చల్లబడిపోయినా, వ్రేళ్ళు లాంటివి గట్టిగా బిరుసుగా మారిపోవు. కీళ్ళులాంటివి వంగుతాయి. కాళ్ళు చేతులు వంచవచ్చును. తాత్కాలిక మరణము పొంది తిరిగి బ్రతికిన వారు కలరు. అదియునూ పెద్దపెద్ద డాక్టర్లు చనిపోయారు అని ధృవీకరణ పత్రము ఇచ్చిన కొందరు తిరిగి బ్రతికిన సంఘటనలు కలవు. ఈ తాత్కాలిక మరణము జీవరాసులన్నిటికీ కలదు. ఉదాహరణకు పెద్ద గోతులు త్రవ్వినప్పుడు జీవించుటకు అవకాశమే

లేని ఆ లోతులో కప్పలు బయటపడతాయి. ఆ కప్పలు ఒకప్పుడు తాత్కాలిక మరణము పొంది ఉన్నవని చెప్పవచ్చును. ఎందుకంటే అలా తాత్కాలిక మరణం ద్వారా ఆ గోతులనుండి బయటపడినవి. ఇప్పటికాలంలో లేని జీవులై ఉంటాయి కూడా. దీనిని unexpected files అనే దానిని టైప్ చేసి నెట్‌లో చూడవచ్చును. తాత్కాలిక మరణాలు పొందిన వారిలో ఏసుప్రభువు, శ్రీ కృష్ణుడు లాంటివారు కూడా ఉన్నారంటే ఆశ్చర్యం ఉన్నా వాస్తవమే! వీరి విషయాలు మీరు **"మరణ రహస్యము"** అని శ్రీ స్వామివారు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు వ్రాసిన దానిని చరవండి మీకే తెలుస్తుంది. జమ్మూకాశ్మీర్‌లో అబ్దుల్ అజీజ్ 2009 సంవత్సరములో జరిగిన సంఘటనల వివరణలు అందులో కలవు. ఇప్పుడు నేను ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనలు వార్తా పత్రికలలో వచ్చినవి చూపిస్తాను. చూడండి. తరువాత మీరే కొంతనమ్మి దీనిపైన మీ పరిశోధన చేస్తారు. తద్వారా సత్యాన్ని గ్రహిస్తారు. మీరు ప్రక్క పేజీలలో ఉన్న సాక్ష్యాలు చూడండి. పూర్తిగా చదవండి. అవేవీ స్వామివారు కల్పించి వ్రాయలేదు కదా! పత్రికా విలేఖరులకు కూడా కల్పించి వ్రాయాల్సిన అవసరమూ ఉండదు కదా! మరి శ్రీ స్వామి వారు చెప్పిన తాత్కాలిక మరణం ఒకటుంది అని చెప్తే ఎందుకు గుర్రుగా చూస్తారు? వీక్షించండి తర్వాత పేజీలలో ఉన్న సాక్ష్యాలను చూడండి...

**పూర్ణ చంద్రమూర్తి గారు :-** ఇప్పుడు చెప్పండి పైన ఉన్న పత్రికలలో వార్తలు వాస్తవమే కదా. ఆ సంఘటనలు జరిగినట్లే కదా. వారు మరణించారని వైద్యులే కదా ధృవీకరించింది. వారిని ఈ విషయంలో తప్పుపట్టగలమా? తప్పపట్టకూడదు, ఎందుకంటే వారు చదువుకున్న చదువులో ఉన్నంత, నేర్చినంత అంతటినీ ప్రయోగించి వారు మరణించారని

చెప్పారు. ఆ విధంగా చెప్పటం వారి తప్పుకానేకాదు. బహుశా వారు కూడా దీనిని మెడికల్ మిరాకిల్ అని సరిపెట్టుకున్నారు. ఎందుకంటే సామాన్యశాస్త్రంగా ఉన్న విద్యలలో అణురహితమైన, అభౌతికమైన ఆత్మల గురించి ఉండదు కనుక దానిని మనం చూడలేము కనుక వారు, మనం అందరం దానిని నమ్మలేకపోతున్నాం. ప్రతీ విషయాన్ని నమ్మడానికి చూడటం ప్రధానం కాదు, కొన్ని విషయాలను అనుభవం ద్వారా మాత్రమే

# గుండె ఆగినా బిడ్డకు జన్మ



మిస్సోరిలో మీడియాతో మాట్లాడుతున్న ఎరినా, కూతురు ఎల్యానాతో నాథన్

వాషింగ్టన్: గుండె కొట్టుకోవడం ఆగిపోయి... సాంకేతికంగా చనిపోయిన నిండు గర్భిణీ ఓ బిడ్డకు జన్మనిచ్చింది... ఒక్కముక్కలో చెప్పాలంటే గర్భిణీగా చనిపోయి... అమ్మగా మళ్లీ పుట్టింది. వైద్యప్రపంచంలోనే అరుదైన ఈ సంఘటన అమెరికాలోని మిస్సోరి నగరంలో చోటుచేసుకుంది. ఎరినా నిగ్రెల్లీ మిస్సోరిలోని ఓ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. అదే స్కూల్‌లో ఆమె భర్త కూడా పనిచేస్తున్నారు. గత ఫిబ్రవరిలో తరగతి గదిలో పాఠాలు చెబుతుండగానే ఎరినా ఒక్కసారిగా సొమ్మసిల్లిపడిపోయింది. ఇది గమనించిన సహచరులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె గుండె కొట్టుకోవడం ఆగిపోయింది. నాడి స్పందన కూడా లేదని డాక్టర్లు గుర్తించారు. దీంతో చనిపోయిందని భావించిన ఆమెకు సిజేరియన్ ఆపరేషన్ చేసి పసిబిడ్డను బయటకి తీశారు. సాంకేతికంగా చెప్పాలంటే ఈ ఆపరేషన్‌ను పోస్ట్‌మార్టమ్‌గా చెప్పొచ్చు. ఎందుకంటే తల్లి అప్పటికే మరణించింది కాబట్టి.

కానీ, తర్వాతే ఓ అద్భుతం చోటుచేసుకుంది. చనిపోయిందనుకున్న ఎరినా మళ్లీ బతికింది. ఆమె గుండె తిరిగి కొట్టుకుంటున్నట్లు డాక్టర్లు గుర్తించారు. ప్రస్తుతం మూడు నెలల వయసున్న ఆమె కూతురు ఎల్యానా కూడా పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. ఎల్యానా ఈ ప్రపంచంలో అడుగుపెట్టడమే ఒక అద్భుతమైన సంఘటనని చెప్పారు. 'సాంకేతికంగా చనిపోయిన ఎరినా.. బిడ్డకు జన్మనిచ్చింది. తర్వాత తనూ బతికింది. ప్రతి పదిమందిలో ఒక్కరు మాత్రమే ఇలా బతుకుతారు అని డాక్టర్లు తెలిపారు. '38 వారాల గర్భిణీగా ఉన్నప్పుడు ఆ సంఘటన జరిగింది. నిజంగా ఓ టైం బాంబు పక్కన ఉన్నప్పుడు ఎలా ఉంటుందో అలాగే అనిపించింది' అని జరిగిన సంఘటనను గుర్తుచేసుకుంటూ చెప్పింది ఎరినా.

రౌండప్ / సాక్షి


# మరణం తర్వాతా జీవితం..!

బతికుండగా.. చావు రాదు. చావు వచ్చాక బతికి ఉండలేం. అందుకే చచ్చిపోయాక ఏం జరుగుతోందన్నది మనకు తెలియదు. అయితే... మనిషి చనిపోయాక కూడా స్పృహ ఉంటుందంటున్నారు ఇంగ్లండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ సౌతాంప్టన్ శాస్త్రవేత్తలు! మరణం సంభవించి మెదడు పూర్తిగా పనిచేయడం మానేసిన తర్వాత కూడా ఎరుక అనేది కొనసాగుతుందని వారు చెబుతున్నారు. బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియాలలో కార్డియాక్ అరెస్ట్ (గుండె ఆగిపోవడం)కు గురైన 2 వేల మందిపై అధ్యయనం చేసిన వీరు.. తిరిగి బతికినవారిలో 40 శాతం మందిలో గుండె ఆగిపోయిన తర్వాతా ఒకరకమైన స్పృహ కొనసాగినట్లు గుర్తించారు. కార్డియాక్ అరెస్టుకు గురై గుండె పూర్తిగా ఆగిపోయినవారిని వైద్యపరంగా మరణించినట్లుగానే భావిస్తారు. అయితే.. ఛాతీపై బలంగా నొక్కడం, కృత్రిమ శ్వాస ద్వారా ప్రయత్నిస్తే.. కొన్నిసార్లు ఇలాంటి వారి గుండె తిరిగి కొట్టుకుంటుంది. వీరిలో ఓ మనిషి ఏకంగా.. తన శరీరంలో నుంచి బయటికి వచ్చి ఎదురుగా తన శవానికి వైద్యులు చేస్తున్న చికిత్సను సైతం చూసినట్లు.. తిరిగి బతికిన తర్వాత చెప్పాడట. సాధారణంగా గుండె ఆగిపోయిన 20-30 సెకన్లకే మెదడు పనిచేయడం కూడా ఆగిపోతుందని, అయినా.. వీరిలో రెండు మూడు నిమిషాల తర్వాత కూడా ఎరుక ఉండటాన్ని తాము గుర్తించామని వీరు వెల్లడించారు.



22/7/14

## మిరాకిల్ బేబీ



తీవ్రమైన ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం తప్పితే అదృష్టవంతుడని అనుకుంటాం. అదే చనిపోయిన మనిషి తిరిగి బతికితే మిరాకిల్ అంటాం కదా. అటువంటి సంఘటనే ఫిలిప్పైన్స్‌లో జరిగింది. మూడేళ్ల పాప దహన సంస్కారాల సమయంలో లేచి కూర్చుని అందర్నీ విభ్రాంతికి గురి చేసింది. ఫిలిప్పైన్స్‌కు చెందిన దంపతులకు మూడేళ్ల పాప ఉంది. కొద్దిరోజుల నుంచి తీవ్ర అస్వస్థతతో ఉన్న ఆ పాప మరణించిందని డాక్టర్లు ఇంటికి పంపారు. హాస్పటల్ నుంచి ఇంటికి తీసుకు వచ్చిన తల్లిదండ్రులు సమీపంలోని చర్చి వద్ద దహనక్రియలకు ఏర్పాటు చేశారు. పాపను పోగొట్టుకున్న తల్లిదండ్రులను ఓదార్చడానికి పెద్ద సంఖ్యలో బంధువులు కూడా హాజరయ్యారు. ఆ సమయంలో పాప తలను కొద్దిగా కదిలించినట్లు ఒకరు గుర్తించారు. వెంటనే నాడి పట్టుకొని పరిశీలించగా పాప బతికే ఉంది. దాంతో హుటాహుటిన అక్కడ నుంచి పాపను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం పాప సురక్షితంగానే ఉంది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోను దహనక్రియలకు హాజరైన బంధువులు ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేశారు.

# చితి నుంచి ప్రాణాలతో..!

- చెల్లెలి రోదనతో 'కళ్ళుతెరిచిన' అన్న
- వైద్యుల నిర్లక్ష్యంపై సర్వత్రా చర్చ!

చెన్నై, న్యూస్‌లైన్: అనారోగ్యంతో బాధపడుతున్న తమిళనాడు కరూర్ జిల్లా కృష్ణరాయపురానికి చెందిన 50 ఏళ్ళ ముత్తుస్వామి మంగళవారం మరణించాడని డాక్టర్లు తేల్చేశారు. మృత దేహాన్ని తీసుకెళ్ళి అంతిమ సంస్కారం చేసుకోవాలని సలహా కూడా ఇచ్చారు. వయసు పైబడ్డం, అనారోగ్యం పీడించడంతో ముత్తుస్వామి నిజంగానే చనిపోయి ఉంటాడని భావించిన బంధువులు చితికి ఏర్పాట్లు చేశారు. శ్మశానంలో బంధువులు గుమిగూడారు. ఇక తలకొరివి పెట్టడమే తరువాయి. చితిపై పడుకోబెట్టిన శవాన్ని అంతిమంగా చూసేందుకు వచ్చిన ముత్తుస్వామి చెల్లెలు పాపాత్తి, దుఃఖాన్ని ఆపుకోలేక పార్థివ దేహంపై పడి బిగ్గరగా రోదించింది. 'అన్నా నన్నొదిలి వెళ్ళిపోతావా?' అంటూ శోకాలు పెట్టింది. అంతే! చనిపోయాడనుకున్న ముత్తుస్వామిలో కదలిక!! కాళ్ళూ చేతులూ కదిలాయి. అంతేకాదు, ఇంతలో చిన్నపాటి 'మూలుగు' కూడా ధ్వనించింది. మరికొన్ని సెకన్లలోనే కాళ్ళూ, చేతుల్లో తేలిక పాటి కదలిక. కన్నీటి సంద్రంలో మునిగిపోయిన బంధువులు ఈ పరిణామంతో ఒక్కసారిగా ఆశ్చర్యానందాలకు లోనై బిగ్గరగా 'ముత్తుస్వామి.. ముత్తుస్వామి' అంటూ ఒక్కపెట్టున అరిచారు. వీరి అరుపులకు నిద్ర నుంచి లేచినట్టుగా చితిపై నుంచి లేచాడు ముత్తుస్వామి. 'ఏమిటి? ఏమైంది?' అని బంధువులను ఎదురు ప్రశ్నించాడు. దీంతో అందరూ హర్షాతిరేకాల మధ్య ముత్తుస్వామిని కౌగిలించుకుని, తిరిగి ఆస్పత్రికి చేర్చారు. ముత్తుస్వామి ఏకైక కుమార్తెకు సోమవారమే వివాహం కావడం గమనార్హం.

**వైద్యుల నిర్లక్ష్యం:** అనారోగ్యంతో బాధపడుతూ పది రోజుల కిందట స్థానిక ఆస్పత్రిలో చేరిన ముత్తుస్వామిపై వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని బంధువులు విమర్శించారు. వైద్యులు చేసిన ఘన కార్యంపై దుమ్మెత్తి పోశారు. కాగా, ఈ వార్త కరూర్ జిల్లాలో దావానలంలా వ్యాపించింది. దీంతో సర్వత్రా దీనిపైనే చర్చసాగింది.

# చచ్చి బతికాడు..!

సాక్షి march 1/3/2014 మార్చి 1/3/14

ఫిబ్రవరి 26, సాయంత్రం 6 గంటలు

మిసిసిప్పీ లెగ్జింగ్‌టన్‌లోని హోమ్స్ కౌంటీ ఆస్పత్రి.

తీవ్ర అస్వస్థతకు గురైన 78 ఏళ్ల వాల్టర్ విలియమ్స్ అనే రైతును అతడి కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకొచ్చారు. వైద్యులు వెంటనే అతడికి చికిత్స ప్రారంభించారు. కానీ ఫలితం దక్కలేదు. రాత్రి 9 గంటలకు విలియమ్స్ మరణించినట్లు ధ్రువీకరించారు. అనంతరం శవాలు భద్రపరిచే బ్యాగ్‌లో అతడి దేహాన్ని పెట్టి ప్యాక్ చేశారు. మరుసటిరోజు ఉదయం అంత్యక్రియలు నిర్వహించడానికి కుటుంబ సభ్యులు



ఏర్పాట్లు చేస్తున్నారు. ఈలోగా అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో విలియమ్స్ మృతదేహాన్ని ఉంచిన బ్యాగ్ కదలడం ప్రారంభించింది. అందులో నుంచి బయటకు రావడానికి అతడు గట్టిగా ప్రయత్నిస్తున్నాడు. పక్కనే ఉన్న విలియమ్స్ మేనల్లుడు ఆ దృశ్యాన్ని చూసి తొలుత షాక్ తిన్నాడు. అంతలోనే తేరుకుని బ్యాగ్ ఓపెన్ చేశాడు. ఆశ్చర్యం.. తన మామ బతికే ఉన్నాడు. వెంటనే పరుగెత్తుకుంటూ వెళ్లి ఆ విషయాన్ని కుటుంబ సభ్యులకు చేరవేశాడు. అంతే.. వారి ఆనందానికి అవధుల్లేవు. విషయం తెలుసుకున్న వైద్యులు అక్కడకు చేరుకుని విలియమ్స్‌ను పరీక్షించారు. గుండె సాధారణంగానే కొట్టుకుంటున్నట్టు గుర్తించారు. చనిపోయాడనుకున్న మనిషి మళ్లీ బతకడం నిజంగా అద్భుతమని, ఇలాంటి సంఘటన తాము ఇప్పటివరకు చూడలేదని పేర్కొన్నారు.



తెలుసుకోగలం. ఎందుకంటే చనిపోయినవారు అని చితిని పేర్చిన తరువాత ప్రాణం వచ్చి లేచి కూర్చుంది అంటే పై విషయాలలో తాత్కాలికంగా వారి శరీరములో అభౌతిక, అణురహితమైన "ఆత్మ" ఉన్నట్లు నమ్మాల్సిందే. ఇక్కడ ఆత్మను చూడలేక పోవచ్చు, ఉంది అనేందుకు అనుభవం ప్రధానం. ఆ

అనుభవమును మనం చచ్చిపోయాడు అని అనుకున్న మనిషి బ్రతకటం ఆత్మ ఉండి అతని శరీరంలో అనే దానికి నిదర్శనంగా ఎందుకు మేధావులమైన మనం అనుకోకూడదు. ఆ దిశగా పరిశోధించి చూడవచ్చును కదా!

మనకు పరిశోధించాలని సంకల్పం ఉంటే, ఆ సత్యాన్వేషణకు తోడుగా మన పూర్వపు పెద్దలు ఒక సంప్రదాయాన్ని ఎవరైనా మరణించారని తెలిస్తే పాటించేవారు. అది ఏమంటే "దింపుడు కల్లము" అనే ఆచారాన్ని పాటించేవారు. బహుశా ఈ పదం క్రొత్తగా ఇప్పుడు వినిపించినా ఇది పాతమాటే. అయితే ఈ మాటతో చనిపోయిన వారికి సంబంధం ఏమిటంటే, చనిపోయాడు అని నిర్ధారించిన వ్యక్తిని ఆడైనా, మగైనా ఆ శవాన్ని స్మశానానికి పుడ్చడానికో, కాల్చడానికో తీసుకువెళ్ళే దారిలో ఆ శవాన్ని మూడు ప్రదేశముల వద్ద దించి, ఆ శవం చెవిలో వాడి పేరు పెట్టి పిలవడం, తట్టిలేపినట్లుగా లేపటం, అదే విధంగా శ్వాస మరలా తీసుకుంటున్నాడే మోనని ముక్కు వద్ద పరిశీలించటం చేసేవారు. ఆ పరీక్షలలో కొందరు మరలా బ్రతికేవారు గలరు అందుకనే ఆ ఆచారం ఉండేది. అంటే తాత్కాలిక మరణం ఉంటుంది అనే విషయం మన పూర్వపు పెద్దలకు తెలుసన్నమాట! మరిప్పుడు ఈ మటలో ఒక ఆధారం దొరికినట్లే కదా!

**శ్రీ తులసీరావు గారు :-** మీరు చెప్పిన సంప్రదాయము ఉన్నది. ఎందుకంటే మొన్న మాబంధుము ఒక వ్యక్తి చనిపోయినప్పుడు అలాగే చేసారు కానీ ఈ విధమైన అర్థం ఉన్నట్లు మాత్రం ఖచ్చితంగా వారికి తెలియదు. మరి వారికి తెలియకుండా ఎందుకు చేస్తున్నారు?

**శ్రీ పూర్ణ చంద్రమూర్తి గారు :-** అందుకే శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులవారు ఒక మాట గ్రంథాలలో తరచుగా వ్రాస్తూ ఉంటారు

అదేమంటే "అర్థం తెలియని ఆచారం, భావం తెలియని పూజ వ్యర్థం" అని. అందుకే మనం కొన్ని ఆచారాలను "గ్రుడ్డి ఎద్దు చేలో పడినట్లు" చేసుకుంటూ పోతున్నాము తప్ప ఎందుకు చేస్తున్నాము అనే విషయాన్ని చదువుకున్న వారు కూడా ఆలోచించడంలేదు. పైగా ఆ విధంగా ప్రశ్నించకూడదు అని సరి పెట్టుకునే ధోరణిలో ఇతరుల నోరును మూయించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సమయంలో నాకొక కథ గుర్తు వస్తున్నది. ఒక బోధకుని వద్ద పదిమంది శిష్యులుండేవారట. ఆ బోధకుడు వారికి ఆధ్యాత్మిక, లౌకిక జ్ఞానాన్ని చెప్తు ఉన్న సమయంలో ఒక పిల్లి వచ్చి శిష్యులు పాఠం వింటుంటే అంతరాయం కలిగించటం వలన ఆ బోధకుడు ఆ శిష్యులను పిలిచి, రోజూ ఈ పిల్లి వలన మీకు శ్రద్ధ తప్పి పోతున్నది దానిని ఈ స్తంభమునకు కట్టేయండి అని చెప్పగా అట్లాగే ఆ పిల్లిని పాఠం చెప్తున్న సమయంలో కట్టేవారు తరువాత దానిని విడిచిపెట్టేవారు. కొన్నాళ్ళకు ఆ బోధకుడు చనిపోయారు, పిల్లి కూడా చనిపోయింది. తరువాత ప్రధాన శిష్యుడు మిగతా వారికి బోధకుడవగా, ఇంకొందరు కూడా ఆయన శిష్యులు అయ్యారు. అప్పుడాయన బోధించటం ప్రారంభించిన మొదటి రోజున శిష్యులను పిలిచి ఒక పిల్లిని తెచ్చి ఈ స్తంభమునకు కట్టండి అప్పుడు మనం పాఠం మొదలు పెడదాం అన్నాడట. అందుకు శిష్యులు కనీసం ఆ పిల్లిని ఎందువలన మొదటి రోజుల్లో కట్టాల్సి వచ్చిందో అలోచించకుండా ఇంకొక పిల్లిని తెచ్చి కట్టడం కొరకు బయలుదేరారంటే ఎంత తెలివి తక్కువతనమో చూడండి. మొదట పిల్లి అంతరాయం కలిగిస్తున్నందుకు దానిని కట్టివేశారు. ఆ పిల్లి ఇప్పుడు చనిపోయంది కనుక దాని బాధ రెండవ బోధకునికి ఉండనందుకు ఆయన సంతోషించాలి కానీ ఆ విషయం ఆయన మరచాడో, లేక పిల్లిని కట్టి పాఠం చెప్పాలని మొదట ఆయనకు పాఠం చెప్పిన గురువు భావించాడని ఈయన ఆలోచించాడో తెలియదు.

ఇట్లాగ ఉంటాయి మనం పాటించే ఆచారాలు. కనుక అటువంటి ఆచారాలకు అర్థం, పరమార్థం తెలియాలంటే ఈ భూమి మీదకు ఒక అవకాశం ఇప్పుడు వచ్చింది. అసూయ లేకుండా వినియోగించుకుందాం రండి! శ్రీ స్వామి వారు వ్రాసిన "ఇందూ సాంప్రదాయాలు, దేవాలయ రహస్యాలు" అనే గ్రంథాలను చదవండి. అన్నింటినీ నా మాటల్లో మీరు వినడం కంటే స్వామి వారి మాటల్లోనే వింటేనే మీకు సంతృప్తి కలుగుతుంది.

**శ్రీ సిద్ధేశ్వరరావు గారు :-** తప్పకుండా శ్రీ స్వామివారు వ్రాసిన గ్రంథాలను చదవాలన్న కుతూహలం కలుగుచున్నది. ఎందుకంటే ఒక తెలుగు మాష్టారుగా మీరు చెప్పిన విషయాలు నేను చదివిన వేల గ్రంథాలలో ఈ వివరణ ఎక్కడా తారసపడలేదు అని నేను ఒప్పుకుంటున్నాను. మీరు చెప్పిన కొన్ని విషయాలలోనే ఇంత వివరణ ఉంటే 73 గ్రంథాలలో ఉన్న విషయాలు ఇంకెంత సంచలనాత్మకంగా ఉంటాయో అర్థం అవుతున్నది. అయితే ఇప్పుడు మీరు "దింపుడు కల్లము" అనే విషయానికి పూర్తి వివరణ శ్రీ స్వామివారు చెప్పినది చెప్పకుండా మధ్యలో సందిగ్ధంగా ఉంచేసారు. ఈ విషయానికి శ్రీ స్వామివారు ఇచ్చిన వివరణను కనీసం టూకీగానైనా చెప్తే వినగోరుచున్నాను.

**శ్రీ పూర్ణ చంద్రమూర్తి గారు :-** శ్రీ స్వామివారు వ్రాసిన గ్రంథాలను చదవాలన్న కుతూహలం కలగటం మీకు వాటిపైన శ్రద్ధ ఉన్నది అనేది అర్థమగుచున్నది. ఎందుకంటే "శ్రద్ధావాన్ లభతే జ్ఞానమ్". ఇక దింపుడు కల్లము గురించి శ్రీస్వామి వారు చెప్పిన విషయాన్ని వారు చెప్పినట్లుగా చెప్పలేకపోయినా ప్రయత్నం చేస్తాను వినండి. శవమును స్మశానము వరకు తీసుకుపోవు దారిలో ఒక చోట మృతదేహమును దించి తిరిగి ఎత్తుకొని పోవుట గలదు. ఇందులో రెండు కారణాలను వివరించుకోవచ్చు. ఈ

విధంగా ఒక చోట దించు స్థలమును "దింపుడు కల్లము" అని అంటారు. ఇందులో ఒక కారణము పైన మనం చెప్పుకున్న తాత్కాలిక మరణ నిర్ధారణ నిమిత్తం చేసేవారు. ఒక వేళ ఆ వ్యక్తి తాత్కాలిక మరణమే పొందితే వాడు బ్రతికుతాడు కనుక ఆ కట్లను విప్పి తిరిగి ఇంటికి తీసుకువచ్చేవారు. ఇక ఇంకొక కారణంగా కూడా దానిని వివరించుకోవచ్చు. అసలు కారణం క్రింద చెప్పబోయేది మాత్రమే. అయితే తరువాత తాత్కాలిక మరణం పొందిన యోగులు కొందరు బ్రతికితే మిగతా కొందరు కూడా తాత్కాలిక మరణం పొందిన వారూ ఉండటం వలన అందరినీ తట్టిలేపేవారు. తరువాత ఆ పనీ తెలియకుండా పోయింది. శవమును పూర్తి శివముగా తలచి (అంటే అంతటా పరమాత్మ ఉన్నాడు, ఈ శవములో కూడా ఉన్నాడు, వెళ్ళినవి ఆత్మ, జీవాత్మ బయటకు) మమకారము విడిచి, మనస్సులో పూర్తి దైవముగా తలచినవారు మాత్రమే దింపుడు కల్లము తరువాత శవయాత్రలో పాల్గొనెడివారు. శవమును మధ్యలోదించి తిరిగి ఎత్తుకొను జాగాను "దింపుడు కల్లము" అని పేరు పెట్టడములో పూర్వమొక అర్థముండెడిది. పొలములో పండిన పంట కంకుల రూపములో ఉండును. కంకుల రూపములో నున్న పంట గింజల రూపములోనికి మారునది కల్లములోనే. గింజ కంకికి కరచుకొని ఉన్నంత వరకు కంకి ఆధీనములోనే ఉండును. కంకిలోని పొరలకు అతికించబడిన గింజ పొరనుండి కల్లములోనే వేరు చేయబడుచున్నది. ఒక మారు వేరు చేయబడిన గింజ తిరిగి ఎప్పటికీ కంకి ఆధీనములోనికి పోదు. దాని పొరలలో చిక్కుకొనదు. అలాగే కంకి అనబడు కర్మ పొరలలో జీవుడు చిక్కుకుని ఉన్నాడని తెలుపు నిమిత్తము పూర్వము పెద్దలు గింజల కంకిని చూపారు. కర్మ నుండి విదువడిన జీవుడు తిరిగి కర్మలో చిక్కుకొనక స్వతంత్రుడై పోవునని తెలుపు నిమిత్తము కల్లమును ఉదాహరణగా చూపారు. అలా దించి తర్వాత ఎత్తుకుని పోవుట వలన

చనిపోయిన వ్యక్తి తిరిగి జన్మకురాడని, అతను కర్మ అను కంకినుండి యోగము అను కల్లము చేత విడువడిపోయాడని అందరికీ తెల్పెడి సాంప్రదాయమే దింపుడు కల్లములో ఆంతర్యము. ఆ విదంగా మోక్షానికి అర్హత లేని వారిలో కొందరు తాత్కాలిక మరణం కూడా పొందేవారు. వారు తిరిగి బ్రతకడానికి కూడా ఈ దింపుడు కల్లము సమయము పనికి వచ్చేది.

**ప్రిన్సిపాల్ గారు :-** ఈ రోజు మంచి అంశాన్ని శ్రీ పూర్ణచంద్రమూర్తి గారు అందించారు. ఏదైనా త్రైత సిద్ధాంతము గొప్పది అని అనిపిస్తున్నది.మరి త్రైత సిద్ధాంతకర్త కూడా గొప్పవారిగానే తోచుచున్నది. కనుక మీరు అడ్రస్ ఇచ్చినా, ఆ గ్రంథాలను తెప్పించే ప్రయత్నం చేసినా మన గ్రంథాలయములో ఉంచుదాం. అవి మన విద్యార్థులకు మనకు ఉపయోగపడతాయి అని భావిస్తున్నాను.

**శ్రీ పూర్ణచంద్రమూర్తిగారు :-** తప్పకుండా అడ్రస్‌లు ఇస్తాను సార్! మీరు ఆ గ్రంథాలను మన గ్రంథాలయంలో ఉంచడానికి నిర్ణయం తీసుకున్నందుకు ఒక రకంగా జ్ఞాన సేవ చేసే అవకాశాన్ని అందరికీ కలిగించిన వారు అగుదురు. ఈ విధంగా అసూయ లేకుండా అందరూ ముందుకు వచ్చి ఆ గ్రంథాలను చదివే ప్రయత్నం చేస్తే ఎంత బాగుంటుంది! ఏది ఏమైనా కాలమే అన్నింటికీ సమాధానం చెప్తుంది.

*"శ్రద్ధావాన్ లభతే జ్ఞానమ్"*

ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికీ ధన్యవాదములు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ముగిస్తున్నాను. నమస్కారం.....

**–ః–ః సమాప్తం ః–ః–**